


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







# తెలుగు జాతికి అండ...

# నా పసుపు జెండా!

పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించాం

ఢిల్లీ మెడలు వంచి ఆంధ్రుల ఆత్మగౌరవం చాటాం

తెలుగు జాతిని అభివృద్ధికి చిరునామాగా మార్చాం

అరాచకవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాం

ఐదు కోట్ల ప్రజల హృదయాలను గెలిచాం

ఆంధ్రప్రదేశ్ గడ్డపై ప్రజా ప్రభుత్వాన్ని నిలిపాం

తెలుగోడికి ఏ కష్టమొచ్చినా అండగా నిలబడ్డాం

నేను తెలుగోడిని... నాది తెలుగుదేశమని సగర్వంగా చెబుదాం


**44వ ఆవిర్భావ దినోత్సవం వేళ...**
**తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు,**
**తెలుగు ప్రజలందరికీ శుభాభినందనలు**

## తెలుగుదేశం పార్టీ కుటుంబం




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# ఎవరూ టచ్ చేయలేరు!

## అమరావతి అజేయం... అజరామరం

- ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఆత్మ
- దేశం గర్వించేలా భవిష్యత్ నగరంగా రాజధాని నిర్మాణం
- రాష్ట్రకోసం భూములిచ్చిన రైతులకు పాదాభివందనం
- రోజుకో మాటతో జగన్‌ది ఊసరవెల్లి రాజకీయం
- అమరావతికి చట్టబద్ధత అనివార్యం..
- శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు
- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శాసన సభ

*అమరావతే ఆంధ్రప్రదేశ్ ఆత్మ. అమరావతి అజేయం.. అద్భుతం.. అజరామరం. అమరావతితోనే తెలుగు వైభవం కూడా. అలాంటి అమరావతికి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో తీర్మానం పెట్టడం చారిత్రక ఘట్టం. ఈ తీర్మానానికి మద్దతు పలికిన శాసన సభ్యులందరికీ ధన్యవాదాలు. ఈ తీర్మానంతో –రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు. ఇంచ్ కూడా కదల్చలేరు. ఏపీకి ఒక్కటే రాజధాని. అది అమరావతి మాత్రమే.*






2

*'కృష్ణా– గోదావరి నదుల మధ్య ప్రాంతాన్ని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహన రాజులు పరిపాలించారు. బ్రిటిష్ మ్యూజియంలోనూ అమరావతి గ్యాలరీ ఆనాటి చరిత్రను స్పష్టంగా చెప్తోంది. అంతటి ప్రాచీన, ఘన చరిత్ర మన తెలుగు జాతిది. సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన తెలుగునేల ఇది. బ్రిటిష్‌వారు వచ్చాక పరిస్థితులు మారాయి. 200 ఏళ్ల పాటు మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవం కోల్పోయాం. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకే మద్రాసీల నుంచి ఆంధ్రులుగా మనకు వచ్చింది. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీ అవతరించింది. మొదట కర్నూలుకు, తర్వాత హైదరాబాద్‌కు రాజధాని మారింది. ఇప్పుడు అమరావతికి మార్చుకున్నాం. రాజధానులు కోల్పోవటంతో పాటు విమర్శలు, వివక్ష, అవమానాలు భరిస్తూనే వచ్చాం. మన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళం నెలకొంది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసిన రోజును స్మృతిదినంగా జరుపుకుంటున్నాం.*

# అనుకూలమా? వ్యతిరేకమా!?

## అమరావతిపై జగన్ సమాధానం చెప్పాలి

- కీలకమైన సమావేశాన్ని కాదని, బెంగళూరులో ఏంచేస్తున్నట్టు?
- ఇది వ్యక్తిగతం కాదు, 5 కోట్ల ఆంధ్రుల విషయం..
- పదవి కోసం రాజధాని అమరావతేనని అబద్ధం చెప్పారు..
- ముఖ్యమంత్రి పీంమెక్కి.. మూడుముక్కలాటకు తెరలేపారు
- అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి
- 'చట్టబద్ధత' తీర్మానంపై అసెంబ్లీలో మంత్రి లోకేష్ భావోద్వేగ ప్రసంగం



3

*అమరావతికి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనుకూలమో, వ్యతిరేకమో జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. మనందరం అమరావతి రైతులకు శిరస్సువంచి నమస్కరించాలి. అమరావతి రైతుల త్యాగంవల్లే మనమంతా ఇక్కడ కూర్చున్నాం. ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్‌కు శాశ్వత పునాదివేసి, వారి కలలను సాకారం చేసే సమావేశమిది. ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలకు రెక్కలు తొడిగే ఘట్టమిది. ఇది కేవలం తీర్మానం కాదు... చరిత్రకు సాక్ష్యం.*

2

## తీర్మానం ఆమోదం

*'అమరావతికి చట్టబద్ధత'పై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. విభజన చట్టం సెక్షన్–5(2)ను సవరించాలని కోరుతూ 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చట్టంలో చేర్చేలా అసెంబ్లీ తీర్మానించింది. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది.*



## ఏపీ అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి: సీఎం

5



## విధ్వంసానికి కంకణంగట్టారు!

- వైసీపీ రాజకీయ వైఖరిపై సభాపతి అయ్యన్న
- చారిత్రక ఘట్టంలో భాగస్వాములైన సభ్యులకు అభినందనలు

- 6వ పేజీలో



## వైసీపీ.. మళ్లీ రాదు

- వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలకే రక్షణ లేదు..
- రాజధానిని జఠిల సమస్యగా మార్చారని ఆగ్రహం

- 6వ పేజీలో



## ఆంధ్రకు వైసీపీ హానికరం!

- 'చట్టబద్ధత' తీర్మానంపై చర్చల్లో మంత్రి పయ్యావుల

'చట్టబద్ధత'పై కథనాలు మరిన్ని లోపలి పేజీలలో



చైతన్యరథం

# అమరావతి..

# అజేయం... అజరామరం



- ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఆత్మ
- ఎవరూ టచ్ చేయలేరు... ఇంచ్ కూడా కదల్చలేరు
- దేశం గర్వించేలా భవిష్యత్ నగరంగా రాజధాని నిర్మాణం
- రాష్ట్రకోసం భూములిచ్చిన రైతులకు పాదాభివందనం
- రాజధానిపై రోజుకో మాటతో జగన్‌ది ఊసరవెల్లి రాజకీయం
- అమరావతికి చట్టబద్ధత కోరుతూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు
- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శాసన సభ



## ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదం

*అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. విభజన చట్టం సెక్షన్-5(2)ను సవరించాలని కోరుతూ 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చట్టంలో చేర్చేలా అసెంబ్లీ తీర్మానించింది. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది. శాసన సభ ఆమోదం పొందిన తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడు రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు పంపించారు. అలాగే కేంద్ర హోంమంత్రికి ఆమోదం పొందిన తీర్మాన ప్రతిని స్పీకర్ పంపారు. తీర్మానం కాపీలను అటు కేంద్ర హోం కార్యదర్శి, ఏపీ సీఎస్‌కు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పంపించారు.*

అమరావతి (చైతన్య రథం): అమరావతే ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి అజేయం.. అద్భుతం.. అజరామరమని, అమరావతితోనే తెలుగు వైభవమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. తీర్మానానికి మద్దతు పలికిన శాసన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరని, ఇంచ్ కూడా కదిలించలేరన్నారు. ఏపీకి ఒక్కటే రాజధాని అని, అది అమరావతి మాత్రమేని పునరుద్ఘాటించారు.

### అవే కుట్రలు.. కుతంత్రాలు

రాజధానిపై వైసీపీ బుద్ధి ఇంకా మారలేదని, గతంలో చేసిన కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతూనే ఉందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. దీనిపై సీఎం మాట్లాడుతూ..."రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఏమైనా ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే. విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని విజయవాడ-గుంటూరు మధ్య ఏర్పాటు చేయాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పింది. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయస్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశాం. ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి బేషరతుగా రాజధానిగా అమరావతికి మద్దతు ఇస్తున్నామని గతంలో చెప్పాడు. కానీ ఇప్పుడు రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నాడు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాడు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చు. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించాను. ఈ ప్రాంతాంలోని రైతులను సంప్రదించడంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు త్యాగం చేశారు. రాష్ట్రం కోసం రాజధానికి భూములిచ్చిన రైతులకు శిరస్సువంచి పాదాభివందనం చేస్తున్నా. రాజధానిపట్ల కుట్రలు చేసిన కొందరు వ్యక్తులు తోటలకు నిప్పుపెట్టారు. రుణాలను అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు ఈ-మెయిళ్లు పంపించారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుంది. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని కూడా భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది కేవలం భూములు మాత్రమే కాదు రాష్ట్రానికి భవిష్యత్తునిచ్చారు. సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది" అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### బ్లూ, గ్రీన్ నగరంగా నిర్మితం

"రాజధాని ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివృద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరంగా అమరావతి బ్లూ, గ్రీన్ సిటీగా నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. రాజధాని ఒకటే.. కానీ అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తృతంగా అభివృద్ధి అవుతాయి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాజధానులు కోల్పోతూ వచ్చాం

'కృష్ణా- గోదావరి నదుల మధ్య ప్రాంతాన్ని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహన రాజులు పరిపాలించారు. బ్రిటిష్ మ్యూజియంలోనూ అమరావతి గ్యాలరీ ఆనాటి చరిత్రను స్పష్టంగా చెప్తోంది. అంతటి ప్రాచీన, ఘన చరిత్ర మన తెలుగు జాతిది. సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన తెలుగునేల ఇది. బ్రిటిష్‌వారు వచ్చాక పరిస్థితులు మారాయి. 200 ఏళ్ల పాటు మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవం కోల్పోయాం. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకే మద్రాసీల నుంచి ఆంధ్రులుగా మనకు వచ్చింది. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీ అవతరించింది. మొదట కర్నూలుకు, తర్వాత హైదరాబాద్‌కు రాజధాని మారింది. ఇప్పుడు అమరావతికి మార్చుకున్నాం. రాజధానులు కోల్పోవటంతో పాటు విమర్శలు, వివక్ష, అవమానాలు భరిస్తూనే వచ్చాం. 1953లో ఆంధ్రరాష్ట్రం, 1956లో ఆంధ్రప్రదేశ్, 2014లో మరోమారు మన రాష్ట్ర అవతరణ తేదీలు మారాయి. మన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళం నెలకొంది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసిన రోజును స్మృతిదినంగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతి

"1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నాం. 2020 విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకున్నాం. ఐటీ రివల్యూషన్‌ను ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌గా అందిపుచ్చుకున్నాం. అప్పుడు చేసిన విజన్ కారణంగా రూ.1.05 లక్షల కోట్లు రెవెన్యూ హైదరాబాద్ నుంచి వస్తోంది. సైబరాబాద్‌ను ఇటుకా ఇటుకా పేర్చి నిర్మాణం చేశాం. ఫలితాలు వచ్చాయి. అందుకే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ నిలిచింది. ఇప్పుడు అమరావతిని కూడా మోస్ట్ లివబుల్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. 2014 విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని కోరాను. ఇప్పటి వైసీపీ నాయకుడు నాడు పార్లమెంటులో కెమెరాలు నుంచి తప్పించుకు తిరిగాడు. 10 ఏళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అయినప్పటికీ ఏపీకి సొంత రాజధాని నిర్మాణం చేయాలని ఇక్కడికి వచ్చాం. 9 నెలల్లో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాలను నిర్మించుకున్నాం. సింగపూర్ సహకారంతో ప్రపంచ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరాం. ముందు దేశం బాగుండాలి, అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండు స్థానాల్లో ఉండాలన్నదే నా సంకల్పం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

### ఐదేళ్లు కీచకపర్వం సాగించారు

'రాజధానివల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్‌నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్లమేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో అధికారంలోకి వచ్చి ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు నెట్టారు. రైతులపై ఉక్కు పాదం మోపారు. కేసులు పెట్టి, బూట్లతో తన్నారు, లాఠీలతో కొట్టారు. అడ్డగోలుగా కేసులు పెట్టి కీచకపర్వం సాగించారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు న్యాయస్థానం కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మన ప్రభుత్వం ఏర్పడ్డాక అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణ సాయం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఒక రూపు తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి" అని సీఎం చంద్రబాబు వివరించారు.

# అనుకూలమా? వ్యతిరేకమా!?

## అమరావతిపై జగన్ సమాధానం చెప్పాలి

- కీలకమైన సమావేశాన్ని కాదని, బెంగుళూరులో ఏంచేస్తున్నట్టు?
- ఇది వ్యక్తిగతం కాదు, 5 కోట్ల ఆంధ్రుల విషయం..
- పదవి కోసం రాజధాని అమరావతేనని అబద్ధం చెప్పారు..
- ముఖ్యమంత్రి పీంమెక్కి.. మూడుముక్కలాటకు తెరలేపారు
- అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి
- 'చట్టబద్ధత' తీర్మానంపై అసెంబ్లీలో మంత్రి లోకేష్ భావోద్వేగ ప్రసంగం



అమరావతి (చైతన్య రథం): అమరావతికి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనుకూలమో, వ్యతిరేకమో జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు. అమరావతికి చట్టబద్ధతపై తీర్మానం చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో మంత్రి ఉద్వేగంగా ప్రసంగించారు. "మనందరం అమరావతి రైతులకు శిరస్సువంచి నమస్కరించాలి. అమరావతి రైతుల త్యాగంవల్లే మనమంతా ఇక్కడ కూర్చున్నాం. ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్‌కు శాశ్వత పునాదివేసి, వారి కలలను సాకారం చేసే సమావేశమిది. ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలకు రెక్కలు తొడిగే సమావేశమిది. ఇది కేవలం ఒక తీర్మానం కాదు... చరిత్రకు సాక్ష్యం. ఆనాడు పొట్టి శ్రీరాములు భాషాప్రయుక్త రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగంవల్లే కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. వివిధ కారణాలవల్ల మూడేళ్ల తర్వాత తెలంగాణ, ఆంధ్ర కలిసి హైదరాబాద్ రాజధానిగా ముందుకు నడిచాం. 58 ఏళ్ల తెలుగువారంతా కలసికట్టుగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు.

నేను కూడా పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. హైదరాబాద్‌లో ప్రతి గల్లీ నాకు తెలుసు. మనందరికీ ఆ ప్రాంతంతో ఒక ఎమోషనల్ అటాచ్‌మెంట్ ఉంది. ఐటి, ఫార్మా, ఫైనాన్సియల్ సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున చంద్రబాబు పెట్టుబడులు తెచ్చి, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం మనమంతా కళ్లారా చూశాం. ముఖ్యమంత్రి మొదటిసారి ప్రమాణస్వీకారం చేసినపుడు నేను 8వ తరగతి చదువుతున్నాను. ఆనాడు విజన్-2020 అంటే చాలామంది ఎగతాళి చేశారు. ఈరోజు మనం దానిని సాధించుకున్నాం. ప్రపంచమంతా మనవైపు చూసేవిధంగా సైబరాబాద్‌ను నిర్మించుకోగలిగాం. అప్పుడు ఆంధ్రరాష్ట్రం శరీరమైతే హైదరాబాద్ గుండెగా నిలబడింది. అందరం కలసికట్టుగా చెమటోడ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం. ఆనాడు మెజారిటీ సభ్యులు, ప్రజలు రాష్ట్రాన్ని విభజించవద్దని కోరారు. అయినా పార్లమెంటులో టీవీలు కట్‌చేసి, చర్చలేకుండా రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారు. మన అభిప్రాయం తెలుసుకోకుండా విభజన చేశారన్న బాధ ఇప్పుడు కూడా మనందరిలో ఉంది.

ఒక ప్రాంతానికి రాజధాని, అసెంబ్లీ, సచివాలయం, మంత్రుల క్వార్టర్స్ అన్నీ ఉన్నాయి. మరొక రాష్ట్రానికి రాజధాని ఏదో కూడా చెప్పలేదు. ఆనాటి బిల్లువల్ల ఈరోజు కూడా మనందరం ఇబ్బంది పడుతున్నాం. షెడ్యూలు 9, 10 సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. అత్యంత నాసిరకం భవనాలను ఆనాడు మనకు ఇచ్చారు. అతి దారుణమైన భవనాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రయాణాన్ని ప్రారంభించాం. ఒక్కమాటలో చెప్పాలంటే కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటేశారన్న ఫీలింగ్ ఈరోజుకు కూడా నాలో ఉంది. 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఆనాడు ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. శాసనసభ కూడా హైదరాబాద్‌లో ఉండేది.

వేగంగా రాజధానిని నిర్మించుకోవాలని చంద్రబాబు ఆలోచన చేశారు. కృష్ణా-గుంటూరు మధ్యలో ఐదు కోట్ల ఆంధ్రుల కోసం రాజధాని నిర్మిస్తాం, అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే చిన్నరాష్ట్రంగా మారాం. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడానికి సిద్ధంగా లేను. అమరావతికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని చెప్పారు. ఆనాడు జనసేన, భారతీయ జనతాపార్టీలు ముందుకువచ్చి అమరావతే శాశ్వత రాజధానిగా ఉండాలని వారి మద్దతు తెలిపారు.

అమరావతి అనేది కేవలం భూమికాదు, ఒక ఎమోషన్. రైతుల త్యాగంతో ఏర్పడింది అమరావతి. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 58 రోజుల్లో సుమారు 35వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు. రైతుకు భూమి కేవలం ఆస్తికాదు, అది వాళ్ల జీవితం, గుర్తింపు, వారి భవిష్యత్. అలాంటి భూమిని ఆంధ్రరాష్ట్రం కోసం రైతులు త్యాగం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న పలువురు రాజధానిలో కులప్రస్తావన తెచ్చారు. ఒకే కులానికి దోచిపెడుతున్నామని అనేక ఆరోపణలు చేశారు. పొన్నూరు నాగేశ్వరరావు అనే దళిత రైతు రాజధాని కోసం భూమి ఇచ్చారు. ఆ భూమి ధర పెరగడంతో వారి పాపను ఎంబిబిఎస్, కుమారుడ్ని ఎంబీఏ చదివించారు. అమరావతివల్ల ఎంతోమంది జీవితాలు మారిపోయాయి.

రాజధాని ఒక ఎకనమిక్ క్యాపిటల్‌గా ఉండాలి. ముందుచూపుతో రాజధాని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నిజాం, సికింద్రాబాద్ బ్రిటిష్ వారు ఏర్పాటుచేస్తే... సైబరాబాద్‌ను చంద్రబాబు నిర్మించారు. ముందుచూపు, విజన్‌తో ఆయన ఇందుకు శ్రీకారం చుట్టారు. ఈరోజు ఢిల్లీ కాలుష్యం కష్టాలు, బెంగళూరు పడుతున్న ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదన్న ఉద్దేశంతో కచ్చితమైన ఎకోసిస్టమ్‌తో అమరావతిలో రాజధానిని నిర్మించాలని భావించారు. ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా అత్యుత్తమ ప్రమాణాలతో రాజధాని ప్లాన్ రూపొందించారు. 2014-19 నడుమ సింగపూర్ ప్రభుత్వాన్ని ఒప్పించి మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు. ప్రపంచంలోనే బెస్ట్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్స్‌ను తెచ్చి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లను రూపొందించారు.

కేవలం అమరావతి మాత్రమే కాదు, అభివృద్ధి వికేంద్రీకరణ చేసిచూపింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కియా మోటార్స్ వచ్చేవరకూ అనంతపురం అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉండేది. అలాంటి అనంతపురం ఈరోజు కియా కారణంగా తలసరి ఆదాయంలో టాప్-5కి వచ్చింది. పంటలు పండని జిల్లాల్లో కార్ల పంట పండించారు. కియా మోటార్స్‌తోపాటు అనుబంధ సంస్థలను కూడా తెచ్చి ఎకోసిస్టమ్ క్రియేట్ చేశారు. రాయలసీమవ్యాప్తంగా నేను పాదయాత్ర చేశాను. నాడు చంద్రబాబు నాయుడు ముందుచూపుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి, హార్టికల్చర్ మిషన్ ముందుకు తీసుకెళ్లారు. వాటి ఫలితాలు చూసి నేనే ఆశ్చర్యపోయా. శింగనమల, తాడిపత్రివంటి ప్రాంతాల్లో పచ్చటి అరటితోటలు కన్పించాయి. ఉత్తరాంధ్రకూ అభివృద్ధిలో సమప్రాధాన్యం ఇస్తూ ఐటీ, మెడికల్ డివైస్ పరిశ్రమలను తెచ్చారు.

నేను పాదయాత్రలో కూడా అనేకమార్లు చెప్పాను. నిజం చేదుగా... అబద్ధం తీయగా ఉంటుందని. ఆనాడు జగన్ అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చారు. తాను ఈ ప్రాంతంలోనే ఇల్లు కట్టుకుంటున్నానని, అమరావతి రాజధాని ఎక్కడకూ వెళ్లదని చెప్పారు. అబద్ధం చెప్పి 151 సీట్లు గెలిచారు. గెలిచిన వెంటనే ప్లేట్ ఫిరాయించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ప్రారంభించారు. అమరావతిని నాశనం చేశారు. అలాగని ఉత్తరాంధ్రలో కూడా ఆయన చేసిందేమీ లేదు. ఒక్క వ్యక్తి బతకడానికి రూ.700 కోట్లతో ప్యాలెస్ నిర్మించుకున్నాడు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు, ఒక్క పరిశ్రమా తేలేదు. కర్నూలును న్యాయరాజధాని చేస్తానని కనీసం అక్కడకు ఒక్క బెంచి కూడా తీసుకెళ్లలేదు. మాయమాటలు చెప్పి, మభ్యపెట్టాలని ప్రయత్నించారు. అందుకే ప్రజలు 151 సీట్లను 11కి తీసుకొచ్చారు. ఈ సభాముఖంగా జగన్మోహన్‌రెడ్డిని డిమాండ్ చేస్తున్నా. అబద్ధం చెప్పినందుకు అమరావతి రైతులకు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పండి.

మూడుముక్కలాట అనౌన్స్‌మెంట్ అయిన తర్వాత అమరావతి రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. 5కోట్ల ఆంధ్రుల కోసం వారు 1631 రోజులు పోరాడారు. ఎప్పుడూ గడపదాటని మహిళలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. గతంలో నేనుకూడా ఎమ్మెల్సీగా ఉన్నాను. సభకు రావాలంటే భయపడేవాళ్లం. దారిపొడవునా రోడ్లపై మూడువేలమంది పోలీసులుండేవారు. జగన్ అసెంబ్లీకి రావాలంటే పరదాలు కట్టుకుని వచ్చేవారు. ఆయనకు తప్పు చేశానని తెలుసు కాబట్టే, భయంతో బతికారు. మహిళలు పెద్దఎత్తున పోరాడితే బూటుకాళ్లతో తన్నారు. జుట్టుపట్టుకుని ఈడ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి

తరువాయి 3లో..







అమరావతి రైతులపట్ల, మహిళలపట్ల వైసీపీ ప్రభుత్వం చూపించిన దాష్టీకానికి ఆనవాళ్లు. ఆనాటి పరిస్థితి తన ప్రసంగంలో కళ్లకు కట్టినట్టు చెప్పిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు.

# అనుకూలమా? వ్యతిరేకమా!?

## అమరావతిపై జగన్ సమాధానం చెప్పాలి

3వ పేజీ తరువాయి..

కట్టుబడి ఉండాలని అడిగినందుకు ఈ దాష్టీకానికి పాల్పడ్డారు. మంగళగిరి నియోజకవర్గం కృష్ణాయపాలెంలో భూములు త్యాగంచేసిన దళిత రైతులకు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకెళ్లి జైలులో పెట్టారు.

2023లో రాజధాని ప్రాంతంలో యువగళం పాదయాత్ర చేస్తూ, రైతులను కలిశాను. ఒకేరాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అని చెప్పాను. ఈరోజు ఎన్డీఏ కూటమి కూడా అందుకు కట్టుబడి ఉంది. ఆనాటి ఉద్యమాన్ని చూపినందుకు మీడియాపై కూడా కేసులు పెట్టారు. ఈటీవీ విలేకరిపై అటెంప్ట్ రేప్ కేసు పెట్టారు. ఎవరినీ వదిలిపెట్టలేదు, రైతులపై కేసులు పెట్టారు. ప్రతిపక్షంలో పోరాడుతున్న ప్రజాప్రతినిధులపై కేసులు పెట్టారు. మీడియాపై కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను నొక్కాలని ప్రయత్నించారు. ఎన్నిచేసినా ఉద్యమం ఆగలేదు. ఆనాడు స్పీకర్ స్థానంలో కూర్చున్న తమ్మినేని సీతారాం అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చారు. పోరాటం చేస్తున్న మహిళలను జగన్ పెయిడ్ ఆర్టిస్టులని అవమానించారు. ఆయనకు మహిళలంటే ఎంత చిన్నచూపో ఇదొక ఉదాహరణ.

మూడు రాజధానుల బిల్లు తెచ్చినపుడు తెలుగుదేశం ఎమ్మెల్యేలు ప్రతిపక్షంలో ఉండి పోరాడారు. బలం సరిపోలేదు. బిల్లు కౌన్సిల్‌కు వచ్చింది. అప్పుడు నేను ఎమ్మెల్సీగా ఉన్నా. అందరం కలసికట్టుగా పోరాడాం.

మమ్మల్ని ఎగతాళి చేశారు. మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు నేతృత్వంలో ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని డివిజన్ అడిగాం. మండలిలో హోరాహోరీగా చర్చ జరుగుతుండగా, గ్యాలరీలోకి వైకాపా ఎమ్మెల్యేలు వచ్చారు. ఏం జరుగుతుందో తెలుసుకుందామని చంద్రబాబు వచ్చారు. వైకాపా మంత్రులు, సభ్యులు ఆయనను చుట్టుమట్టారు. అనరాని మాటలతో అవమానించారు. అప్పుడు చంద్రబాబుకి మా ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్, భవాని, డిబివిఎన్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, సాంబశివరావు రక్షణగోడగా నిలబడ్డారు. ఆనాడు చంద్రబాబునాయుడుపై దాడిచేయాలనే ప్రయత్నం జరిగింది.

ఇది వ్యక్తిగతమైంది కాదు. ఐదు కోట్ల ఆంధ్రులకు సంబంధించిన విషయం. వారికోసం బిల్లు సెలక్ట్ కమిటీకి పంపించమని మేం అడిగాం. మండలి ఛైర్మన్ షరీఫ్ బిల్లు సెలక్ట్ కమిటీకి పంపిస్తున్నామని చెప్పినందుకు మంత్రులు టేబుళ్లపై నిలబడ్డారు. ఒకమంత్రి లోపలకు వెళ్లి ఛైర్మన్‌పై చేయికూడా చేసుకున్నారు. షరీఫ్ ఏం తప్పుచేశారని అంతలా అవమానించారు. మెజారిటీ సభ్యుల నిర్ణయంపై ఆయన నిలబడటం తప్పా? ఛైర్మన్ ఎసెంట్ (ఆమోదం) లేకుండా గవర్నర్‌కు బిల్లు పంపించారు. పార్లమెంటు ప్రాక్టీసెస్‌ను ఎలా పక్కదారి పట్టించారనడానికి ఇదొక ఉదాహరణ. అందుకే ఆ బిల్లు వారు వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

అడుగడుగునా మమ్మల్ని అవమానించారు, ఇబ్బందిపెట్టారు. అయినా ఫర్వాలేదు, ఐదు కోట్ల ఆంధ్రుల కోసం నిలబడాలని చంద్రబాబు చెప్పిన మాటమేరకు మేమంతా కలసికట్టుగా పోరాడాం. అంతేకాకుండా మామధ్యే చిచ్చుపెట్టడానికి ప్రయత్నించారు. ఉత్తరాంధ్రనుంచి వచ్చిన శాసనసభ్యులు విశాఖకు వ్యతిరేకంగా మాట్లాడతారా? అంటూ రెచ్చగొట్టారు. మా ఎమ్మెల్యేలు గణబాబు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ అంతా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి అనే మాటకు కట్టుబడి నిలబడ్డారు. చంద్రబాబు నేతృత్వంలో విశాఖ అభివృద్ధి చెందుతుందని టిడిఎల్పీ సమావేశంలో వారంతా విశ్వాసం వెలిబుచ్చారు. ఐదేళ్లు కలసికట్టుగా పోరాడాం. అందుకే 164 స్థానాల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించింది.

మనమంతా వ్యవస్థలకు కాపలాదారులం మాత్రమే. ఎవ్వరం భూమిపై శాశ్వతం కాదు. కానీ వ్యవస్థలు శాశ్వతం. ఒక్కసారి హైదరాబాద్ అభివృద్ధి చూడండి. ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత వచ్చిన రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కెసిఆర్ అంతా హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారు. కానీ ఆంధ్రరాష్ట్రంలో మాత్రమే ఒక్క వ్యక్తివల్ల తీవ్రమైన విధ్వంసం జరిగింది. ఆయన పాలనలో ఐదేళ్లు కాదు, 30ఏళ్లు మనం వెనక్కివెళ్లాం. ఈరోజు పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఐటి మంత్రిగా నేను పారిశ్రామికవేత్తలను కలిస్తే... మళ్లీ జగన్మోహన్‌రెడ్డి రాడని గ్యారంటీ ఇస్తారా? అని అడుగుతున్నారు. ఈరోజు భారతదేశంలో వంద రూపాయల పెట్టుబడులు వస్తే... అందులో 25.3 రూపాయలు ఏపీకి వస్తున్నాయి. జగన్ అనే వ్యక్తి మధ్యలో రాకపోయి ఉంటే అది 50 రూపాయలు అయి ఉండేది.

అందుకే ఈరోజు రాష్ట్ర ప్రజలు, యువకులు, జెన్-జీ ఆలోచించాలి. మన భవిష్యత్ మనం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఒక్క అవకాశం పేరుతో ఓటువేస్తే ఎంత నష్టపోయామో అందరం చూస్తున్నాం. ఆంధ్రరాష్ట్రం ఎంత వెనక్కి వెళ్లిందో చూడండి. ఈరోజు పక్క రాష్ట్రాలను చూసి ఒక ఆంధ్రుడిగా నేను అసూయ పడుతున్నాను. హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు ఎంతో అభివృద్ధి చెందాయి. రాష్ట్రాన్ని మెరుగ్గా తీర్చిదిద్దాలి. అమరావతిని అద్భుతంగా నిర్మించాలి. అన్ని ప్రాంతాలకు పెట్టుబడులు తెచ్చి అభివృద్ధి చేయాలన్న కసి, పట్టుదలతో మేమంతా పనిచేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవనన్న నాయకత్వంలో ఈరోజు రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఈరోజు భారతదేశంలో టీమ్-11 కెప్టెన్, పులివెందుల ఎమ్మెల్యేతో సహా ఎవరూ ఊహించలేదు. ఆర్సెల్లార్ మిట్టల్ రాష్ట్రానికి వస్తుందంటే మమ్మల్ని ఎగతాళి చేశాడు. లోకేష్ అబద్ధం చెబుతున్నాడని చెప్పాడు. ఈరోజు మనందరం గర్వపడాలి. భారతదేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రకు తీసుకువచ్చింది ఈ ప్రభుత్వం.

సోలార్‌తోపాటు అనేక పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. క్యాంపా కోలా రిలయన్స్ పరిశ్రమను కర్నూలుకు తెచ్చాం. ఒక్కో జిల్లాకు ఫోకస్డ్‌గా క్లస్టర్ బేస్డ్ డెవలప్‌మెంట్ ప్లాన్ అమలు చేస్తున్నాం. ప్రజాప్రభుత్వంలో ఏ ఒక్క జిల్లా వెనుకబడ కూడదు. అన్ని జిల్లాలు సమగ్రాభివృద్ధి చెందాలి. కానీ, ఒకే రాజధాని రాష్ట్రానికి ఉండాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అనంతపూర్ ఆటోమోటివ్ హబ్‌గా, నార్త్ అనంతపూర్, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా, కడపలో సిమెంటు ఫ్యాక్టరీలు, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, చిత్తూరు జిల్లాలో ఎలక్ట్రానిక్స్, ఏసిల తయారీ పరిశ్రమలు, నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ మారిటైమ్ సెక్యూరిటీ పరికరాల యూనిట్, ప్రకాశం జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, గుంటూరు జిల్లాలో క్వాంటమ్ హబ్, అమరావతి పనులు పరుగెత్తిస్తున్నారు. ఉభయ గోదావరిలో ఆక్వాని ప్రోత్సహిస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ హైడ్రోజన్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా, ఐటి కంపెనీలు, డేటా సిటీ, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, స్టీల్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం.

ఇదీ అభివృద్ధి వికేంద్రీకరణ అంటే. ఒక వ్యక్తి బతకడానికి రూ.700 కోట్ల రూపాయలతో ఇల్లు కట్టుకోవడం కాదు. ఐదు కోట్ల ఆంధ్రులు ఒక్కసారి ఆలోచించండి. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయాం. ఈరోజు దక్షిణ భారతదేశంలోనే అతితక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అయిదేళ్లలో ఎంత వెనక్కివెళ్లామో రాష్ట్ర ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు, మరో పక్క ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీజీ, హోంమంత్రి అమిత్‌షా త్వరగా పరిశ్రమలు గ్రౌండ్ చేయండి, ఆంధ్రప్రదేశ్ సొంతకాళ్లపై నిలబడాలంటూ ప్రోత్సహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు కలసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

అమరావతి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.16వేల కోట్ల గ్రాంటు ఇచ్చింది. ఆగిపోయిన పోలవరం పనులను పరుగెత్తిస్తున్నాం. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి తీసుకురావడానికి వారు కొన్ని షరతులు పెట్టారు. మూడు సమస్యలు తలెత్తితే ముఖ్యమంత్రి ఆ ఫైల్ తీసుకొని అర్ధరాత్రి 12.30గంటలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వద్దకు వెళ్లారు. పర్మినెంట్ ఎస్టాబ్లిష్ మెంట్‌పై టాక్స్ ఎగ్జంప్షన్ ఇస్తే, పెద్దఎత్తున డేటా కంపెనీలు వస్తాయని చెప్పి ఒప్పించారు. ఆర్సెలర్ మిట్టల్ రావడానికి కేంద్రానికి సంబంధించిన పైప్ లైన్ సమస్య ఉంటే ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లి ప్రధానితో మాట్లాడి అనుమతి తెచ్చారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ పవర్ అది.

దొంగబ్బాయి ఎప్పుడూ దొంగమాటలే చెబుతాడు. ఆయనకు సాక్షి దొంగపేపర్, చానల్ ఉన్నాయి. మళ్లీ ప్రజలకు దొంగమాటలు చెప్పడానికి పాదయాత్ర చేస్తానని అంటున్నాడు. అందుకే ఐదు కోట్ల ఆంధ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా. ఇది నాకొక ఎమోషనల్ మూమెంట్. 2019నుంచి అమరావతి కోసం శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులంతా పోరాడాం, ఉద్యమం చేశాం. ఆనాడు జై అమరావతి అన్నందుకు కౌన్సిల్‌లో నాపై దాడిచేశారు. నా ఫోన్, కాగితాలు లాక్కునే ప్రయత్నం చేశారు. కానీ, నిజం నిప్పులాంటిది, ఈరోజు నిజం గెలిచింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో అమరావతి ఏకైక శాశ్వత రాజధాని అని తీర్మానంచేసి, పార్లమెంటులో ఆమోదం పొందాలని కోరుతున్నా.

ఇక ఏ తుగ్లక్ పొరపాటున వచ్చినా రాజధానిని మార్చలేరు. అందరం కలసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్లాలి. నేను జగన్‌ను ఈ సందర్భంగా ఒక ప్రశ్న అడగాలని అనుకుంటున్నా. కీలకమైన అంశంపై ఈరోజు తీర్మానం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆయన సభకు రాలేదు. 11మందిలో ఒక్కరు కూడా రాలేదు. వైకాపా సీట్లన్నీ ఖాళీగా ఉన్నాయి. మీరు అమరావతికి, ఆంధ్రప్రదేశ్‌కి అనుకూలమా, వ్యతిరేకమా? చెప్పాలి. ఈరోజు జగన్ బెంగళూరులో ఉన్నారు. ఇంత కీలకమైన బిల్లుపై చర్చ జరుగుతుంటే జగన్మోహన్‌రెడ్డి బెంగళూరులో ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలి" అని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అమరావతి తీర్మానాన్ని బలపర్చే అవకాశం లభించినందుకు ధన్యవాదాలు తెలిపారు.









# ఏపీ అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి

- రాజకీయ పార్టీలకు మీడియా సంస్థలు ఉండడం సమాజానికి చేటు
- 2024 తర్వాత ఏపీలో మీడియాకు మాట్లాడే స్వేచ్ఛ వచ్చింది
- జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ (చైతన్య రథం): గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛను కల్పించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గతంతో పోల్చుకుంటే మీడియాలో విలువలు వేగంగా పడిపోతున్నాయని.. విలువల పునరుద్ధరణ జరిగేలా చూడాలని జర్నలిస్టులను సీఎం కోరారు. రాజకీయ పార్టీలకు సొంత మీడియా ఉండటం ప్రమాదానికి దారితీస్తోందన్నారు. తమది జర్నలిస్ట్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తిమేరకు కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రికి ఐజేయూ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీనియర్ జర్నలిస్టులను సీఎం అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "విజయవాడలో ఐజేయూ 11వ ప్లీనరీని జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పుడు ఫలితాలు కనిపిస్తున్నాయని ఐజేయూ ప్రతినిధులు చెప్పడం సంతోషంగా ఉంది. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. మీడియా విపరీత పోకడలు సమాజానికి మంచిది కాదు. అలవోకగా అబద్ధాలను చిత్రీకరిస్తున్నారు. మీడియాలో విలువలు, సిద్ధాంతాలు పడిపోతున్నాయి. దీన్ని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉంది. 2019లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ వివేకానందరెడ్డి చనిపోతే నాపై తప్పుడు వార్తలు రాశారు. మొదట వైఎస్ వివేకా మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించారు. పోస్టు మార్టానికి ఆదేశించడంతో అసలు విషయాలు బయటపడేసరికి హత్య నెపాన్ని నాపై మోపారు. నారాసుర రక్తచరిత్ర అని నా చేతిలో కత్తిపెట్టి సాక్షిలో తప్పుడు వార్త రాశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరగ్గకుండా నియంత్రించేలా జర్నలిస్టులు కృషి చేయాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం

"మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఏమవుతుందో గత ఐదేళ్లలో చూశాం. పాజిటివ్ న్యూస్ ఇవ్వమని కోరడం లేదు. ప్రొగ్రెసివ్ న్యూస్ ఇవ్వాలని మీడియాను కోరుతున్నా. మంచిని, శాంతిని, అభివృద్ధిని ప్రమోట్ చేయాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మీడియానే ప్రపంచానికి తెలియచేయాలి. రాష్ట్రాభివృద్ధిలో మీడియా తగిన పాత్ర పోషించాలి. ఇవాళ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. వచ్చే ఐదేళ్లల్లో అమరావతిలో అద్భుతమైన అభివృద్ధిని చూస్తారు. అలాగే వివిధ రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోందని దాన్ని జర్నలిస్టులు అధ్యయనం చేసి విశ్లేషించాలి. రాష్ట్ర రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే 2019-24 మధ్య కాలంలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగింది. గత ఐదేళ్లల్లో జరిగిన వ్యవహారాన్ని మీడియా అంతా చూసింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులు అన్నారు. ఏది పడితే అది చేశారు. ఏది పడితే అది మాట్లాడారు. వీటిని కొన్ని సందర్భాల్లో మీడియా తప్పు పట్టింది. తాము చేసిన తప్పులను ఎత్తి చూపే మీడియాను కంట్రోల్ చేయడానికి నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 2430 తెచ్చింది. సోషల్ మీడియా ఇప్పుడు అతి పెద్ద సమస్యగా ఉంది. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీన్ని నియంత్రించేలా జర్నలిస్టులు చొరవ తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

## జర్నలిస్టుల సంక్షేమం చూసే బాధ్యత మాది

"ఉమ్మడి ఏపీలో మండల రిపోర్టర్లకు అక్రిడేషన్లు ఇవ్వడం తెలుగుదేశం హయాంలోనే మొదలైంది. జర్నలిస్టులకు నాడు వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు కూడా చేశాం. జర్నలిస్టుల మీద దాడులు జరిగితే విచారణకు జిల్లాలో ఎస్పీస్థాయిలో కమిటీ విచారించేలా నిబంధనలు తెచ్చాం. 2014 తరువాత డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకు అక్రిడేషన్లు, బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాం. 2014-19 మధ్య జర్నలిస్టులకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించగా గత ప్రభుత్వంలో తీసేశారు. మేము 2018లో 20 వేల అక్రిడేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం వాటిని సగానికి తగ్గించింది. అర్హులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం. హైదరాబాద్‌లో మంత్రుల క్వార్టర్ల కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్రెస్ క్లబ్‌కు ఇచ్చాం. అమరావతిలో ఐజేయూ కార్యాలయానికి స్థలమిచ్చే అంశాన్ని సబ్ కమిటీకి అప్పజెబుతాం" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.













తెలుగు కవి పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.







శ్రీరామనవమి వేడుకలు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. మా ప్రభుత్వ పాఠశాల చిన్నారులు శ్రీరామనవమి సందర్భంగా ప్రదర్శించిన నృత్యరూపకం రామాయణాన్ని నా కళ్ల ముందుంచింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ లవకుశ సినిమాని ఈ ప్రదర్శన గుర్తుకు తెచ్చింది. మన సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా రామాయణంలో ముఖ్య ఘట్టాలను 5 నిమిషాల్లో ప్రదర్శించిన హిరమండలం గులుమూరు ఎంపీపీఎస్ స్కూలు విద్యార్థులు వంజరాపు ప్రవశ్య (6వ తరగతి), కీర్తి హరిదీప్ (3వ తరగతి), కీర్తి హైందవి ప్రియ (2వ తరగతి), కొత్తపల్లి రోషన్ (1వ తరగతి), శనపతి శివకుమార్ (1వ తరగతి), ఓలక నవ్యశ్రీ (3వ తరగతి), జర్జాన సుస్మిత (4వ తరగతి), ఇనుముల గీతిక (3వ తరగతి), బెవర లిఖిత (1వ తరగతి), గంధం సింధూజ (1వ తరగతి), టంకాల బేబీరాణి (5వ తరగతి), సిగడాన నవ్యశ్రీ (4వ తరగతి), కొరయ్య జోషిత (4వ తరగతి), పొట్నూరు ఇందుశ్రీ (4వ తరగతి)లకు ప్రేమపూర్వక ఆశీస్సులు. రామచరితం పేరుతో ప్రదర్శన రూపొందించి పర్యవేక్షించిన ఎస్జీటీ జిన్నాడ పార్వతి, ప్రోత్సహిస్తున్న ఎంఈవో సుంకు దాలయ్యలకు అభినందనలు.

– నారా లోకేష్,
విద్య, ఐటీ శాఖల మంత్రి.

చైతన్యరథం

# రాష్ట్ర విధ్వంసానికి కంకణం కట్టుకున్నారు!

- వైసీపీ రాజకీయ వైఖరిపై సభాపతి అయ్యన్న మండిపాటు
- రాజధాని తీర్మానం ప్రవేశపెట్టే ముందు స్పీకర్ ప్రసంగం



అమరావతి (చైతన్య రథం): ఐదున్నర కోట్లమంది ఆంధ్రుల ఆకాంక్షకు ఈ సభ ప్రతిరూపం. చారిత్రాత్మక తీర్మానం చేసే సందర్భంలో ఇక్కడ ఉన్నవాళ్లమంతా భాగస్వాములు అవుతున్నామని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సభకు హాజరుకాని వైసీపీ సభ్యుల తీరును తీవ్రంగా ఎండగట్టిన సభాపతి.. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను శాశ్వతంగా తొలగించే యజ్ఞంగా తీర్మాన కార్యక్రమాన్ని అభివర్ణిస్తూ.. పవిత్ర యజ్ఞంలో భాగస్వాములయ్యే అవకాశం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్రాన్ని తీరంచేర్చే బాధ్యత చంద్రబాబుకు అప్పగించారని, చంద్రబాబు తన అపార అనుభవంతో ప్రగతి బాటలో నడిపేలా ప్రణాళిక రూపొందించారని గుర్తు చేశారు. అందర్నీ సంప్రదించి భౌగోళికంగా కేంద్ర బిందువైన అమరావతిని రాజధానిగా చేశారని, చంద్రబాబు నిర్ణయంపై గౌరవంతో అమరావతి రైతులు సహకరించి భూములిచ్చారని ప్రస్తావించారు. “అమరావతి నిర్మాణ పనులు 2014-19 మధ్య కాలంలో మొదలయ్యాయి. కానీ 2019లో దురదృష్టవశాత్తూ ప్రగతి రథానికి అడ్డంకులు ఎదురయ్యాయి. 2019-24 మధ్యకాలంలో కనివినీ ఎరుగని రీతిలో వైపరీత్యాలతో కూడిన పాలన సాగింది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజం.. కానీ పరిపాలన నిరంతర ప్రక్రియ. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వాల పనులు కొనసాగించాలి... కొత్త పనులు చేపట్టాలి. కానీ దీనికి భిన్నంగా 2019-24 మధ్య కాలంలోని పాలకులు తన చేతికి కొబ్బరి కాయ దొరికినట్టుగా వ్యవహరించారు. రాష్ట్ర విధ్వంసానికి కంకణం కట్టుకున్నారు. 2109-24 మధ్య కాలంలో ప్రగతి నిరోధక పోకడకలవల్ల రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కి వెళ్లింది. రాజధాని కోసం భూములిచ్చిన రైతులు వీధినపడ్డారు... అవమానాలకు పాలయ్యారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా... శాశ్వత రాజధానిగా అమరావతికి శిలాక్షరాల్లో లిఖించాల్సిన అవసరం ఉందని ప్రజా ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. సీఎం చంద్రబాబు ధృఢ సంకల్పంతో చేసిన కృషివల్ల రాజధాని విషయమై రాష్ట్ర విభజన చట్టంలో మార్పులు తెచ్చేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికోసం తీర్మానం చేసుకోవడానికి ఈ సమావేశం నిర్వహించుకుంటున్నాం. రాష్ట్రాభివృద్ధిపట్ల చిత్తశుద్ధిని చాటి చెప్పే అవకాశమిది. కనీసం ఈరోజైనా ఆ 11మంది వస్తారని భావించాను. తీర్మానాన్ని బలపరిచి చేసిన తప్పులపై పశ్చాత్తాపం చెందుతారని ఆశించాను. కానీ చేసిన తప్పులను ధైర్యంగా ఒప్పుకునే నిజాయితీ వాళ్లకు లేదని అర్థమైంది. ఇది వారి విజ్ఞతకే వదిలేద్దాం” అని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

# సాంకేతిక అడ్డంకి తీర్మానంతో తొలగుతుంది

- అమరావతికి చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో తీర్మానం
- కేంద్రానికి పంపే తీర్మానంపై మంత్రి మనోహర వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి శాశ్వత రాజధాని అమరావతి అని.. దానికి చట్టబద్ధత కల్పించే అంశంపై చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపుతున్నట్టు పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానంతో తొలగిపోతుందని భావిస్తున్నట్టు ప్రకటించారు. ‘అమరావతికి చట్టబద్ధత’ కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపే అంశంపై మంత్రి మనోహర్ మాట్లాడారు. రాజధాని కోసం చేసుకుంటున్న ఈ తీర్మానం ఏ ప్రాంతానికో, కొద్దిమంది ప్రజలకో పరిమితం కాదన్నారు. గత పాలకులు రైతులపై దాష్టీకానికి పాల్పడ్డారని, అప్రజాస్వామికంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన అద్భుతమైన మద్దతుతో బాధ్యతగా వ్యవహరించాల్సింది పోయి నిర్లక్ష్యం చేసి దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఎద్దేవా చేశారు. “రాష్ట్ర విభజన బిల్లుపై తీర్మానాన్ని వ్యతిరేకించినప్పుడు ఆనాడు నేను స్పీకర్‌గా ఉన్నాను. ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా నియంతృత్వంగా వ్యవహరించారని ఆనాటి తీర్మానంలో పేర్కొన్నాం. ఎంతోమంది మహానుభావులు త్యాగంచేసి సాధించుకున్న తెలుగు రాష్ట్రాన్ని విభజించటంవల్ల చాలా నష్టం జరిగింది. ఒక్కరివల్లే అభివృద్ధి జరగదు. అంతా కలిసి బలపర్చుకున్న నాయకత్వంతోనే ఆ అభివృద్ధి సాధ్యమవుతుంది. అమరావతిని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. దీనికి చంద్రబాబులాంటి నేతల బాధ్యతాయుతమైన నాయకత్వం అవసరం. అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా నిలిచిపోవాలన్నది మా అభిప్రాయం. జనసేన తరపున అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రానికి పంపుతున్న తీర్మానానికి పూర్తి మద్దదు ఇస్తున్నాం” అని నాదెండ్ల మనోహర్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశలో ప్రకటించారు.

# వైసీపీ మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు

- వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలకే రక్షణ లేదు..
- రైతులకు ఉంటుందని ఎవరు అనుకుంటారు?
- రాజధానిని వైసీపీ జఠిల సమస్యగా మార్చింది..
- ‘చట్టబద్ధత’ తీర్మానంపై చేసిన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా శాసనసభలో పవన్ మాట్లాడారు. “రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన నాకు లేదు.. తెలుగునేల అనే భావన ఉండేది. ఏపీపై ఉన్న గౌరవంవల్లే.. 2014లో చంద్రబాబుకు మద్దతిచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసనసభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు.

వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతులు కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలి. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు.. దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడు” అని పవన్ అన్నారు.

# చట్టబద్ధత.. ఐదుకోట్ల ఆంధ్రుల గౌరవానికి ప్రతీక

### ‘అమరావతి’ తీర్మానంపై మంత్రి కొండపల్లి ప్రకటన



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో చరిత్రాత్మక తీర్మానం చేయడంపట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, అమరావతిని శాశ్వత రాజధానిగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్పష్టం చేశారు. ఇవాల్టి తీర్మానం ద్వారా రాజధాని నిర్మాణానికి ఉన్న అన్ని న్యాయపరమైన, పరిపాలనాపరమైన అడ్డంకులు తొలగిపోతాయని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత ప్రక్రియ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజధాని కోసం భూములిచ్చిన అమరావతి రైతుల పోరాటం, వారి త్యాగం వృథాగా పోదని ఈ తీర్మానం నిరూపించిందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం, అభివృద్ధిని ఇక్కడి నుంచే పరుగులు పెట్టిస్తామని, కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐటీ హబ్ లు, పారిశ్రామికాభివృద్ధి ద్వారా అమరావతిని ప్రపంచపటంలో నిలుపుతామన్నారు. రాజధానిపై స్పష్టత రావడంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ మారబోతోందని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ధైర్యంగా ముందుకొచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజాభిప్రాయం మేరకే రాజధాని అమరావతి

### ‘చట్టబద్ధత’ తీర్మానంపై ప్రసంగంలో ఎమ్మెల్యే కాల్వ



అమరావతి (చైతన్యరథం): ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయించిన రాజధాని అమరావతిపై కుట్రలు పన్నిన వైసీపీ.. చివరకు విధ్వంసానికి సాహసించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని తీర్మానంపై శాసన సభలో మాట్లాడుతూ....“ఏపీ విభజన సమైక్యవాదులు, తెలుగు ప్రజలు కోరుకున్నది కాదు. ఆ సమయంలో ఏపీకి చంద్రబాబు న్యాయం చేయడానికి ఢిల్లీ పెద్దలతో పోరాడారు. అయినా పార్లమెంట్ తలుపులు మూసి చట్టం చేశారు. విభజన ఏపీ అనేకన్నా... పరాజిత రాష్ట్రమైంది. 11 బిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత, రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రం విభజితమైంది. విజయవాడ గుంటూరు మధ్య రాజధాని రావాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి సీఎం చంద్రబాబు అమరావతిని ప్రకటించారు. ఆమోదయోగ్యమైన ప్రాంతంగా అమరావతి ఉంది. గౌతమి పుత్ర శాతకర్ణి అమరావతి రాజధానిగా పాలించారు. అలాంటి రాజధానిపై గత ప్రభుత్వం కుట్రలకు పాల్పడింది. మళ్లీ నేడు కొత్త ఊపిరి పోసుకుంటోంది ప్రజా రాజధాని అమరావతి. అసత్యం నుంచి సత్యం దిశగా, చీకటినుంచి వెలుగువైపుగా ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా అమరావతి ప్రస్థానం తిరిగి ప్రారంభమవుతోంది. ఇదొక చారిత్రాత్మక తీర్మానం. అమరావతి రైతులు పడినన్ని కష్టాలు ఎవరూ పడి ఉండరు. అవమానాలు ఎదుర్కొన్నారు. తెలుగువారికి రాజధాని కోసం రైతులు చేసిన భూత్యాగం విఫలం కాలేదు” అని కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు.



## రాజధానిగా అమరావతి సాధన

# తెలుగు జాతి ఆత్మగౌరవం

- నమ్మకం గెలిచింది... అపోహలు కుప్పకూలాయి
- తెలుగుజాతి గర్వం నిలబెట్టిన సీఎం చంద్రబాబు
- చట్టబద్ధత తీర్మానంపై మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్య రథం): అమరావతిని రాజధానిగా స్థాపించడం తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధ తీర్మానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్పులు జరిగినప్పటికీ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. విభజన అనంతరం ఏర్పడిన సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాల్లో అమరావతి కీలకమని, ఇది అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించే కేంద్రంగా మారుతుందని తెలిపారు.

గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని తట్టుకుని, ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే దిశగా ముందుకు సాగుతున్నామని, అమరావతి ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాయకత్వం వహించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా మంత్రి అభివర్ణించారు.

### ఏపీ చరిత్రలో సువర్ణాక్షలతో నిలిచే రోజు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం ఒక కీలక మలుపు అని, ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే నిర్ణయం అని మంత్రి పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి ప్రారంభమైన ప్రయాణంలో కర్నూలు, అనంతరం హైదరాబాద్ రాజధానులుగా మారిన చరిత్రను ఆయన గుర్తుచేశారు. 2014లో జరిగిన విభజనతో రాష్ట్రం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఆశాకిరణంగా మారిందని అన్నారు. ప్రజలు వివేకంతో తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం కలిగిందని, రాజధాని ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని జిల్లాలకు వనరుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు.

### హైదరాబాద్ వదిలిన సాహసం... ప్రజల కోసం తీసుకున్న నిర్ణయం

హైదరాబాద్‌ను వదిలి సొంత రాష్ట్రంలోనే పరిపాలన కొనసాగించడం ఒక ధైర్య నిర్ణయమని, అది భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడానికేనని పేర్కొన్నారు. ఈ క్రమంలో 2014లో పవన్ కళ్యాణ్ మద్దతును ప్రస్తావిస్తూ, రాష్ట్ర అభ్యున్నతికి కలిసికట్టుగా పనిచేసిన విషయాన్ని చెప్పారు. అయితే 2019 తర్వాత ఏర్పడిన పరిస్థితుల్లో ప్రజల ఆశయాలు దెబ్బతిన్నాయని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని గందరగోళానికి గురిచేశాయని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రాంతాలు, కులాలు , మతాల మధ్య చిచ్చు పెట్టటం, శాసనసభకు రాకుండా, బయట బ్రోకర్లతో మాట్లాడిస్తాడు, ప్రజలు కూడా వైసీపీ లాంటి రాజకీయ పార్టీ అవసరమా అనేది ఆలోచించాలని అన్నారు. రాజధాని అంశాన్ని వివాదాస్పదంగా మార్చడం, ప్రజల మధ్య విభేదాలు పెంచడం వంటి చర్యలు రాష్ట్ర పురోగతిని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆటంకాలను ఎదుర్కొంటూ అమరావతిపై నమ్మకాన్ని నిలబెట్టిన నాయకత్వం ఇప్పుడు చట్టబద్ధత తీసుకువచ్చిందని, ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటే చారిత్రాత్మక అడుగు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# సీఎం ఉన్నచోటే రాజధానా?

- 'అమరావతి'పై వైసీపీ కుట్రలకు అంతులేదు..
- రైతులు, మహిళలపై దారుణ దాష్టీకాలు..
- 'రాజధాని'ని పూర్తిగా రాజకీయం చేసేశారు
- 'చట్టబద్ధత' తీర్మానంపై చర్చలో మంత్రి నారాయణ



అమరావతి (చైతన్య రథం): ప్రజాభిప్రాయాన్ని ప్రామాణికంగా తీసుకోకుండా -ముఖ్యమంత్రి ఎక్కడుంటే అదే రాజధాని అంటూ వైసీపీ ప్రదర్శించిన అధికార దర్పానికి రాష్ట్ర ప్రజలు తగిన గణపాఠం చెప్పారని మున్సిపల్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై మంత్రి నారాయణ ప్రసంగిచారు. "వివిధ రాజకీయ కారణాల వల్ల విభజన చోటు చేసుకుంది. పునర్విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా పోయింది. పదేళ్లపాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించేందుకు అవకాశమున్నా, పాలన ప్రజల దగ్గర ఉండాలన్న లక్ష్యంతో సీఎం కొత్త రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాజధాని ఎక్కడ పెట్టాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ కమిటీ ఏర్పాటు చేసింది. వేర్వేరు ప్రాంతాల్లో 5,380మంది ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తే 1156 మంది విజయవాడ- గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు.

శివరామకృష్ణ కమిటీ ఎక్కడ రాజధాని ఉండాలనేది తేల్చకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఆ నిర్ణయం వదిలేసింది. దీనిపై అధ్యయనం చేసిన అనంతరం రైలు, రోడ్డు, విమాన మార్గాలకు దగ్గరగా ఉండేలా, అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండేలా అమరావతి ప్రాంతాన్ని ఎంపిక చేశారు. దానికి అనుగుణంగా 2014 సెప్టెంబరు 3న గుంటూరు-విజయవాడ మధ్య రాజధాని ఏర్పాటుకు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ప్రపంచంలోనే వినూత్నమైన ప్రక్రియ ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమిని సేకరించాం. 2015 జనవరి 1న ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజులలో 34,400 ఎకరాలను, 29,966 మది రైతులు ఇచ్చారు. భూమి పనికిరాదని, ఇది అనుకూలం కాదని వైసీపీ దుష్ప్రచారం చేసింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌లో భూములిచ్చిన రైతులకు మాగాణి భూమి అయితే 1000 గజాల నివాస స్థలం, 450 గజాల వాణిజ్య స్థలం రిటర్నబుల్ ప్లాట్లుగా ఇస్తున్నాం. మెట్ట భూములు ఇచ్చిన రైతులకు 1000 గజాల నివాస స్థలము, 250 గజాల వాణిజ్య స్థలం ఇస్తున్నాం. పదేళ్లపాటు వార్షిక కౌలు ఇవ్వాలని నిర్ణయించాం. జరీబు రైతులకు 50,000 నాన్ జరీబుకు 30,000 కౌలు ప్రకటించాం. అమరావతిని ప్రపంచంలోనే టాప్ 5 సిటీస్‌లో ఒకటిగా కట్టాలనే సీఎం కోరిక మేరకు సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చింది.

2014-19 మధ్య అమరావతి నిర్మాణ పనులకు 41వేల 170 కోట్లతో టెండర్లు పిలిచి పనులు చేపట్టాం. కానీ గత పాలకులు దానిని నిలిపేసి ప్రాజెక్టును ధ్వంసం చేశారు. గత పాలకులు రాజధానికి 30 వేల ఎకరాలు అవసరమని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానుల విధానం తెచ్చి మూడు ముక్కలాట ఆడారు. రాజకీయ కుట్రతో అత్యంత దుర్మార్గంగా ఏపీ సీఆర్డీఏ చట్టాన్ని కూడా రద్దు చేశారు. ప్రజావేదికను కూల్చేశారు. రైతులను పెట్టరాని ఇబ్బందులను పెట్టారు. మహిళలు అని కూడా చూడకుండా లాఠీచార్జి చేయించి తీవ్రమైన చిత్రహింసలకు గురి చేశారు. రైతులు పాదయాత్ర చేస్తే వారిని అనేకమైన ఇబ్బందులకు గురి చేశారు. నిర్మాణ పనులన్నీ ఆపివేసి కాంట్రాక్టులను బెదిరించారు. సీఎం ఎక్కడ ఉంటే అక్కడే రాజధాని అంటూ కుట్రలు పన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పునర్నిర్మాణం చేపట్టాం. మధ్యలో నిలిచిపోయిన భవనాల నాణ్యతను అధ్యయనం చేయించి మళ్లీ ముందుకు వెళ్లాం. నిపుణుల నివేదిక ఆధారంగా టెండర్లు పిలిచి పనులు వేగవంతం చేశాం. రూ.59 వేల కోట్లతో 91 ప్రాజెక్టుల పనులు రాజధానిలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్నాయి. అధికారం కోల్పోయి ఇంట్లో కూర్చొన్నా వైసీపీ రాజధానిపై ఇంకా విషం కక్కుతూనే ఉంది. రివర్ బెడ్‌కు, రివర్ బేసిన్‌కు కూడా తేడా తెలియకుండా రివర్ బేసిన్‌లో రాజధాని కడుతున్నామని చెప్పి దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలన్నదే వైసీపీల ప్రయత్నం. సెల్ఫ్ సస్టైయిన్డ్ ప్రాజెక్టుగా రాజధాని అమరావతి శాశ్వతం, అజరామరం" అని నారాయణ పేర్కొన్నారు.

# చిలకపలుకుల జగన్ సిగ్గుపడాలి



### 'చట్టబద్ధత' తీర్మానంపై ప్రసంగంలో ఎమ్మెల్యే శిరీష

అమరావతి (చైతన్య రథం): ప్రజా రాజధాని అమరావతిపై కపట నాటకాలాడిన గత పాలకుడు జగన్.. ఇప్పుడు అసెంబ్లీలో సాగుతున్న చారిత్రక ఘట్టాన్ని చూసి సిగ్గుపడాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష్ వ్యాఖ్యానించారు. 'చట్టబద్ధత' తీర్మానంపై అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ.. "గత పాలకుడు రాజధానికి దగ్గర్లోనే ఇల్లు కట్టుకున్నానని చిలకపలుకులు పలికాడు. అధికారంలోకి రాగానే.. మళ్లీ మూడు రాజధానుల కుట్రకు పాల్పడ్డాడు. అనుభవ రాహిత్యంతో పాలన చేసి.. మూడు ముక్కలాటలాడి.. స్మశానమని ఒకసారి, ఎడారని మరోసారి రాజధానిని హేళన చేశాడు. తెలుగువాడి చరిత్ర జగన్‌కు తెలిసినట్టు లేదు. అందుకే అమరావతిని ధ్వంసం చేశారు. అమరావతి రాజధానిని ఇక ఎవరూ టచ్ కూడా చేయలేకుండా.. శాశ్వత చట్టబద్ధ తీర్మానం చేసుకోవటం చూసి జగన్ సిగ్గుపడాలి" అని శిరీష ఘాటుగా వ్యాఖ్యానించారు.

# చరిత్రలో నిలిచిపోయే ఘట్టమిది

### 'చట్టబద్ధత' తీర్మానంపై ప్రసంగంలో ఎమ్మెల్యే కొణతాల



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలంటూ తీర్మానం చేసేందుకు కొలువైన ప్రత్యేక అసెంబ్లీ సమావేశ ఘట్టం చరిత్రలో నిలిచిపోతుందని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని తీర్మానంపై శాసన సభలో మాట్లాడుతూ... "వైకుంఠ పాళిలా మద్రాసునుంచి రావడం, తర్వాత రాజధాని లేకుండా హైదరాబాద్‌ను కోల్పోయాం. అయినా మళ్లీ మళ్లీ పైకి రాగలిగే నాయకత్వం మనకుంది. సీఎం చంద్రబాబుకు సుదీర్ఘ అనుభవముంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, కేంద్రం సాయంతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రజాస్వామ్యం తలదించుకునేలా గతంలో రాష్ట్రంలో పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలకు అర్థం తెలియని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉంది. ప్రతిపక్షంలో ఒక మాట చెప్పి అధికారంలోకి వచ్చాక రాజధాని శ్మశానమని మాట్లాడారు. ల్యాండ్ పూలింగ్‌లో రైతులు ఎక్కడా ఇన్ని వేల ఎకరాలు ఇవ్వలేదు. రైతులు సర్వస్వం కోల్పోయారు... కానీ ఐదేళ్లు నిలబడి జీవితాలను ఫణంగాపెట్టి రాష్ట్రం కోసం నిలబడ్డారు. 2014లో విభజన చట్టాన్ని శాసన సభ వ్యతిరేకించినా నాటి కేంద్రం విభజన చేసింది. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ప్రజలు తెలుసుకుని అనుభవమున్న చంద్రబాబుకు అవకాశం ఇచ్చారు. 20 నెలల్లో దశ దిశ నిర్ణయించి అన్ని ప్రాంతాలను అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారు చంద్రబాబు. ఎవరూ ఊహించని విధంగా పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటూ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తీసుకొచ్చారు. అయినా ఆ ప్లాంట్ తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదు. ఈ సమావేశాలకు వస్తే అనుభవమున్న చంద్రబాబును చూసి నేర్చుకునేవారు. రాక్షస ప్రవృత్తి ఉన్న పార్టీ వైసీపీ. వాళ్లకు నీతి నియమాలు లేవు. నీతిగా ఉన్నవాళ్లు ఏదైనా సాధిస్తారని చంద్రబాబు నిరూపించారు ప్రతిపక్షం ఎంత రెచ్చగొట్టినా సమాధానం చెప్తున్నారు. అందుకే వాళ్ల ఆటలు సాగడం లేదు. జనసేన పార్టీ తరపున రాజధాని బిల్లుకు మద్దతు తెలుపుతున్నాం" అని రామకృష్ణ పేర్కొన్నారు.

# ఆంధ్రకు వైసీపీ హానికరం

- రాష్ట్రం.. అంటే జగన్‌కు రాజకీయం మాత్రమే
- సంక్షేమం.. అభివృద్ధి ఏనాడూ పట్టలేదు..
- ఈ చర్చను చూస్తేనైనా జగన్ మారతాడేమో..
- 'చట్టబద్ధత' తీర్మానంపై చర్చలో ఆర్థిక మంత్రి పయ్యావుల

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర భవిష్యత్‌ను నాశనం చేసేలా గత వైకాపా ప్రభుత్వం 3 రాజధానుల నాటకమాడిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని జగన్ రాజకీయంగానే చూశారని మండిపడ్డారు. వైకాపా హయాంలో రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి అయినా సాధించారా? అని ప్రశ్నించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై చర్చ సందర్భంగా పయ్యావుల మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు. "అమరావతి రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. ఈ సమాజానికి వైకాపా హానికరమని ప్రజలంతా గుర్తు పెట్టుకోవాలి. రాజధానికి శాశ్వతంగా రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితికి జగన్ తెచ్చారు. ఈ సభలో జరిగిన చర్చ మొత్తాన్ని జగన్ చూడాలని కోరుతున్నా. అప్పుడైనా జగన్ మారుతారేమో చూడాలి" అని పయ్యావుల వ్యాఖ్యానించారు. మూడు రాజధానుల అంశంపై వేర్వేరు సందర్భాల్లో జగన్ మాట్లాడిన వీడియోను అసెంబ్లీలో ప్రదర్శించిన మంత్రి పయ్యావుల.. తన మాటలతో ప్రజలను గందరగోళ పరిచేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్క సీఎం రాష్ట్రాభివృద్ధికి తపన పడితే.. కేవలం జగన్ రాజకీయమే చేశారని ఎద్దేవా చేశారు. "రాష్ట్రం అంటే జగన్‌కు రాజకీయం మాత్రమే కనపడుతోంది. కుట్రలు, కుతంత్రాలు చేస్తారు. ప్రజలు, వారి కుటుంబాలు, వారి సంక్షేమం కనపడదు. ఆయనలా విధ్వంసం చేస్తే రాష్ట్రానికి ఎవరు వస్తారు? ఎవరు పెట్టుబడులు పెడతారు?. రాజధానులు మారినా ఆంధ్రప్రదేశ్ నిలబడింది, కలబడింది. సీఎం చంద్రబాబులాంటి నేతల దన్నుతో నిబ్బరంగా నిల్చుంది. రాజకీయ కోణంలో రాష్ట్ర విభజన జరిగింది. కానీ సీఎం బస్సులో పడుకుని పాలన సాగించారు. ముఖ్యమంత్రి బస్సులో పడుకుని పాలన సాగించటం చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా? 53 ఏళ్లపాటు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న సీఎం చంద్రబాబు తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని నిలబెడుతున్నారు. ఎంతసేపూ రాజకీయ లబ్ది కోసమే జగన్ మాట్లాడటం చూశాం. ప్రాంతాల మధ్య విద్వేషం, ఏదో వర్గాన్ని టార్గెట్ చేసేలా పాలన చేస్తూ,



కుట్రలు చేస్తూ జగన్ చరిత్రహీనుడిగా నిలిచిపోయారు. రాష్ట్ర సంక్షేమం ఏ కోణానా జగన్‌లో కనిపించలేదు. మూడు రాజధానుల బిల్లును పెట్టి గందరగోళం సృష్టించారు. శాసనసభలో, మండలిలో శాడిజం, సైకోయిజంతో దౌర్జన్యం చేశారు. అమరావతి అనే పురిటిబిడ్డను చంపేసే ప్రయత్నం చేసింది వైసీపీ. ఇప్పుడు మళ్లీ దానిని పునర్నిర్మిస్తున్నాం. చంద్రబాబు ఓ యోగిలా అమరావతి అభివృద్ధికి తపిస్తూ ముందుకు సాగిపోతున్నారు. రాష్ట్రంలోని యువతకు, మహిళలకు, పారిశ్రామిక వేత్తలకు అవకాశాలు, వనరులను కల్పించే ప్రయత్నం సీఎం చేస్తున్నారు. చంద్రబాబు విజన్‌తో రూపొందిన హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణ మొత్తానికి ఆదాయవనరుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజన్‌గా అమరావతిని మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు. ప్రజలు బుద్ధిచెప్పినా చేసిన తప్పు తెలుసుకోకుండా మళ్లీ విషప్రచారం చేసేలా వైసీపీ వ్యవహరిస్తోంది. అందుకే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ శాశ్వత రాజధానిగా ఉండేలా కేంద్రానికి ఈ తీర్మానం పంపిస్తున్నాం. రాజధాని రైతులపట్ల దాష్టీకాలను ఎవరూ మర్చిపోలేం. వైసీపీ ఈ సమాజానికి హానికరం. వైసీపీ నెవర్ అగైన్ అనే విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలి. రాజకీయ వైకల్యం కలిగిన నేత జగన్. జగన్ ఫేస్ వాల్యూ చూసి రాష్ట్రానికి ఎవరూ రాలేదు.? కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే పెట్టుబడులు వచ్చాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ శాసనసభ నడుస్తోంది. ప్రతిపక్షాన్ని తుడిచిపెట్టే ఆలోచన మాకు లేదు. ప్రజలే గత ఎన్నికల్లో వారిని తుడిచిపెట్టేశారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో జోలె పట్టాం. అమరావతికి అండగా నిలిచిన న్యాయమూర్తికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజధాని లేకుండా చేసిన జగన్‌ను తిరస్కరించిందీ అదే ప్రజలు. రాష్ట్రంలోని యువతకు, మహిళలకు, ప్రజలకు ప్రతీ ఒక్కరికీ అవకాశం కల్పించేది అమరావతి రాజధాని" అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పునరుద్ఘాటించారు.

# చట్టబద్ధత.. భావితరాలకు భరోసా

### రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతిని స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లుకట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్‌పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా మంత్రి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చరిత్రలో ఎక్కడా ఇలా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించిన దాఖలాల్లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఆయన దేశంలో ముఖ్యమైన నదుల్లో జలాలు, పుణ్యక్షేత్రాలకు చెందిన మట్టిని అందజేసి అమరావతి నిర్మాణానికి అందజేసి దీవెనలు అందజేశారన్నారు.

### తీర్మానంతో భావితరాలకు భరోసా

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని మంత్రి సవిత తెలిపారు. నవ్యాంధ్ర ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని, ముఖ్యంగా పెట్టుబడిదారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు.



అమరావతి నిర్మాణంపై మాట చెప్పడమే చేసి చూపుతున్నారు సీఎం చంద్రబాబును కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించుకున్నామని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవైపు అమరావతి రాజధానిని నిర్మిస్తూనే, మరో వైపు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను కూడా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రాంతాల వారీగా హార్టీకల్చర్ హబ్, సిరికల్చర్ హబ్, పారిశ్రామిక హబ్, టెక్స్ టైల్స్ హబ్, లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతం సంపద సృష్టించడమే కాకుండా ఉద్యోగాల కల్పనకు కీలకం కానుందన్నారు.

### జగన్ మూడు ముక్కలాటతో సర్వనాశనం

30 వేల ఎకరాల్లో అమరావతి రాజధాని ఉండాలని ఇదే అసెంబ్లీలో ప్రతిపక్షంలో కూర్చొన్న జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని మంత్ర సవిత గుర్తు చేశారు. 'అమరావతిని నేను స్వాగతిస్తున్నాను... నేను ఒప్పుకుంటున్నాను... ఇల్లు కూడా కట్టుకున్నాను' అని ప్రజలను నమ్మించారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎక్కడ సభ జరిగినా ఇదే మాట చెపుకుంటూ వచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన అమరావతిపై మాటతప్పి, మూడు ముక్కలాట ఆట ఆడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్ తీరును ఎండగడుతూ ఆనాడు టీడీపీ, బీజేపీ, జనసేన, ప్రజా సంఘాలతో రాజధాని ప్రాంత రైతుల పెద్ద ఎత్తున నిరసన తెలిపారన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాకతో మరోసారి సుందర అమరావతి నిర్మాణ పనులు ఊపందకున్నాయన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేయడం ద్వారా భవిష్యత్తుల్లో మరెవరూ రాజధాని కదపడానికి అవకాశం ఉండదన్నారు. తీర్మానం ప్రవేశపెట్టినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

# శాతవాహనుల కాలంలోనూ రాజధానిగా అమరావతి

### 'చట్టబద్ధత' తీర్మానంపై ప్రసంగంలో ఎమ్మెల్యే శిరీష

అమరావతి (చైతన్య రథం): "శాతవాహనుల కాలం నుంచీ అమరావతి కీలకమైన రాజధాని ప్రాంతంగా విలసిల్లింది. సంస్కృతీ సంప్రదాయాలు, విజ్ఞానంతో పరిఢవిల్లిన ప్రాంతమిది" అని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. "13 ఏళ్ల తర్వాత రాష్ట్ర రాజధానిగా మళ్లీ అమరావతిని పేర్కొంటూ తీర్మానం చేసుకోవాల్సి వస్తోంది. ఈ చారిత్రాత్మక తీర్మానంలో భాగస్వామ్యం వహిస్తున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు, అభినందనలు. అమరావతికి చట్టబద్ధత కోసం విభజన చట్టంలో సెక్షన్ 5 (2)ను సవరించుకునేలా కేంద్రం అవకాశం కల్పించింది. ఆచార్య నాగార్జునుడు, హ్యూయాన్‌త్సాంగ్ లాంటి చైనా యాత్రీకులు ఇక్కడి చరిత్రను ప్రపంచానికి చాటారు. ఇలాంటి ప్రాంతాన్ని రాష్ట్రం విడిపోయాక రాజధానిగా అభివృద్ధి చేసే అవకాశం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వచ్చింది. విభజన కష్టాలు, నష్టాలతో ఆర్థికంగా ఇబ్బందులున్నా రాష్ట్రంలో నూతన రాజధాని నిర్మాణమంటే మాటలు కాదు. అందుకే భూసేకరణ చట్టం బదులు, భూసమీకరణ అనే వినూత్న ప్రయోగం చేశారు. రైతులు భూములు త్యాగం చేశారు. 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం రైతులిచ్చారు. తద్వారా రైతులు కూడా లబ్ది పొందేలా చేశారు. 58 రోజుల్లోనే మొత్తం భూసేకరణ పూర్తిచేసి నిర్మాణాలు మొదలు అయ్యాయి. దేశానికే ఓ మోడల్‌గా ఈ సమీకరణ నిలిచింది. ఈ భూసమీకరణ ప్రక్రియ ప్రపంచ రికార్డును సాధించింది కూడా. గత పాలకుడు రాజధానికి 30 వేల ఎకరాలు కావాలన్నారు. కానీ ఆ తర్వాత అనేక అడ్డంకులు కల్పించి ఇబ్బందులు పెట్టారు. రైతుల్లో అభద్రతా భావాన్ని కల్పించారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి పనికిరాదని, ప్రపంచ బ్యాంకు కూడా రుణాలు ఇవ్వొద్దని ఈమెయిళ్లతో అడ్డంకులు సృష్టించారు. రైతుల్ని వేధించారు. దీనిని



ధీటుగా ఎదుర్కొన్న రైతులు.. అమరావతిని సమరావతిగా మార్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ రాజధాని పునర్నిర్మాణం జరుగుతోంది. శాశ్వత రాజధానిగా ఈ తీర్మానం చేసుకోవటం అభినందనీయం" అన్నారు.

## తెలుగు జాతి ఆశ, శ్వాస

# మన పసుపు జెండా

తెలుగు వారి ధైర్య సాహసాలకు, అసమాన ప్రతిభా, పాటవాలకు ప్రతీక తెలుగుదేశం పార్టీ. పార్టీ ఆవిర్భవించి 44వసంతాలు గడిచాయి. తెలుగు జాతి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను వ్యాపింపచేసిన పార్టీ తెలుగుదేశం. ఆవిర్భవించిన అచిర కాలంలోనే విశేష ఖ్యాతినార్జించింది. ప్రజా క్షేమమే పరమావధిగా ఉద్భవించిన పార్టీ మార్చి 29న 44వ పడిలోకి అడుగిడనుంది. అందులో మొదటి తరానికి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు బాధ్యతలు చేపడితే, రెండో తరానికి నవ్యాంధ్ర నాయకుడు, దార్శనికుడు శ్రీనారా చంద్రబాబునాయుడు నాయకత్వం వహించారు. ఇప్పుడు యువ నేత నారా లోకేష్ సారధ్యంలో మూడో తరం ఉడుకు రక్తంతో ఉప్పొంగుతోంది. రాజకీయం రూపాంతరం చెందిన వేళ... ప్రత్యర్థుల ఎత్తులను చిత్తుచేస్తూ కోటి మంది పసుపు సైన్యాన్ని సరికొత్త పంథాలో నడుపుతున్నారు యువ కెరటం నారా లోకేష్.

### విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్

ఒకసారి నిర్ణయం తీసుకుంటే వెనక్కిపోని ధీరత్వం, బలహీనవర్గాల బాగుకు పాటుపడే తత్వం, పేదలకు సాయం చేయాలనే మనస్తత్వం, అట్టడుగువర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే తపనతో ఎన్టీఆర్ తన మదిలో మెదిలిన ఆలోచనకు రూపాన్నిచ్చారు. కర్షకుల కష్టానికి ప్రతీకగా నిలిచిన నాగలి, కార్మికుల శ్రమశక్తిని సూచించే చక్రం, ఆవాస చిహ్నమైన గుడిసెను, పవిత్రతకు, శుభానికి సంకేతమైన పసుపురంగు చేర్చి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు మహా నాయకుడు ఎన్టీఆర్. పార్టీ ఏర్పాటుతో తెలుగు గడ్డపై సంచలనానికి నాంది పలికిన ఆయన అదే ఊపులో పాలన సాగించి నూతన శకాన్ని సృష్టించారు. తెగువ, ధైర్య సాహసాలతో నభూతో అన్న రీతిలో పాలన జరిపి గ్రామసీమల నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీని విస్తరింప జేశారు. పసుపు పార్టీని నెలకొల్పిన 9 నెలల్లోనే అఖిలాంధ్ర ప్రజల మద్దతుతో సీఎం పీఠాన్ని అధిరోహించారు. పాలనలో కొత్త శకానికి నాంది పలికి, పరాధీనతకు చరమగీతం పాడారు.

### దేశానికే ఆదర్శంగా వినూత్న పథకాలు

నాడు తెలుగుదేశం పార్టీ అమలు చేసిన విధానాలు, పథకాలు జాతీయ స్థాయిలో అనుసరణీయాలుగా నిలిచాయి. రూ.2కే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, మధ్యాహ్న భోజనం, వృద్ధాప్య పెన్షన్లు, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, నీరు-మీరు, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఉద్యోగాల కల్పన వంటివి నేటికీ నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, తెలంగాణలో బడుగు, బలహీనవర్గాల స్వేచ్ఛకు పాటుపడింది టీడీపీనే. రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలకు తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు కల్పించడంతో పాటు వారి చదువు కోసం విశ్వవిద్యాలయాలు నెలకొల్పి దేశ చరిత్రలోనే మహిళా సాధికారితకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు.

### నియంతల మెడలు వంచిన తెలుగుదేశం

అధికారంలో ఉన్న ఎన్టీఆర్ ప్రభుత్వంపై అప్రజా స్వామికంగా వ్యవహరించిన నాటి కాంగ్రెస్ మెడలు వంచి, తిరిగి నెలరోజుల్లోనే (16 సెప్టెంబరు 1984లో) ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడంలో నాడు చంద్రబాబునాయుడు నేతృత్వంలో కేడర్ చూపిన తెగువ నేటికీ మరువలేనిది. 1994 తర్వాత పదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పాలనకు కాంగ్రెస్‌ను దూరం చేయడంలో చంద్రబాబునాయుడు గారు పోషించిన పాత్ర దేశ చరిత్రలో చిరస్మరణీయం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడి పాలన సాగిన 9ఏళ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారింది. జాతీయంగా, అంతర్జాతీయంగా తెలుగు జాతి ఖ్యాతి దశాదిశలా ఇనుమడించింది. ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త అబ్దుల్ కలాంను దేశ ప్రథమ పౌరుడిగా (రాష్ట్రపతి) మార్చిన, దళిత నేత జీఎంసీ బాలయోగిని దేశ అత్యున్నత చట్టసభకు (లోక్‌సభ) అధిపతిని చేసిన ఖ్యాతి పసుపు పార్టీకే దక్కింది. వెనుకబడిన వర్గాలకు చెందిన కె.ఎర్రన్నాయుడును కేంద్ర మంత్రిని చేసి ఆ వర్గాల వాణిని దేశం మొత్తం వినేలా చేయడంలో టీడీపీ సఫలీకృతమైంది. వెనుక బడిన తరగతుల సంక్షేమానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను లెక్కకు మిక్కిలిగా సాధించడం ద్వారా ఆయా వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ నాటికీ, నేటికీ తెలుగుదేశం మాత్రమే.

### ఆపన్నులకు అండగా పసుపు జెండా

తెలుగుదేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగు వారికి ఎక్కడ, ఎటువంటి ఆపద వాటిల్లినా అండగా నిలిచింది, నిలుస్తోంది ఒక్క తెలుగుదేశం పార్టీనే. దివిసీమ ఉప్పెన సమయంలో, 2009 కృష్ణా నది వరద బీభత్సంలో, బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో, గల్ఫ్ బాధితులను ఆదుకోవడంలో, ఆస్ట్రేలియాలో తెలుగు విద్యార్థులకు అండగా ఉండడంలో, ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను కాపాడడంలో తెలుగుదేశం పార్టీ చూపిన చొరవ, తెగువ దేశ విదేశాల్లో ప్రశంసలు పొందింది. ఇటీవల నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారిని స్వస్థలాలకు చేర్చడంలో యువ నేత లోకేష్ చూపిన చొరవ అసామాన్యం. తాజాగా గల్ఫ్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు.

### జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏకచత్రాధిపత్యానికి గండి పడింది. ప్రాంతీయ పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు ఆయా రాష్ట్రాలకే పరిమితమై జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపేవారు కాదు. తెలుగుదేశం పార్టీ ఒక విధాన ప్రాతిపదికతో జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలనేది ఎన్టీఆర్ సిద్ధాంతం. సర్కారియా కమిషన్ సిఫారసుల అమలుకోసం తెలుగుదేశం పార్టీ పట్టుబట్టింది. తెలుగుదేశం పార్టీ చరిత్ర చూస్తే కేంద్రంలో ముఖ్య భూమిక పోషించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దేశంలో ఏర్పడిన ఆరు కాంగ్రెసేతర ప్రభుత్వాల్లో జనతా మినహా ఐదు ప్రభుత్వాల్లో తెలుగుదేశం పార్టీ కీలక భూమిక పోషించింది. 1984 పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభలో 35 మంది ఎంపీలతో అతిపెద్ద అపోజిషన్ పార్టీగా తెలుగుదేశం చరిత్ర సృష్టించింది. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా కీలక శక్తిగా అవతరించింది. కాంగ్రెస్ వ్యతిరేక భావజాలాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విస్తరింపచేసింది. బోఫోర్స్ కుంభకోణంలో సంవత్సరం ముందే ప్రతిపక్ష ఎంపీలతో రాజీనామా చేయించి కాంగ్రెస్ నిర్వాకాన్ని దేశవ్యాప్తంగా ఎండగట్టడంలో తెలుగుదేశం పోషించిన పాత్ర నేటికీ అనన్య సామాన్యం. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా జాతీయ పార్టీలతో కాన్‌క్లేవ్‌లు నిర్వహించి కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చింది టీడీపీనే. ఎన్టీఆర్ చైర్మన్‌గా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుచేసి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయించి.. దేశవ్యాప్తంగా రైతులకు అప్పట్లోనే రూ.10వేల లోపు రుణాలను మాఫీ చేయించిన ఘనకీర్తి టీడీపీకే దక్కుతుంది. కాంగ్రెసేతర బీజేపీ కూటమి ఏర్పాటులో చంద్రబాబునాయుడు ఎన్డీఏ కన్వీనర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. నాటి భాగస్వామ్య పక్షాలన్నీ ఆయన్ని ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టమని ఒత్తిడి చేసినా, తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఆ ప్రతిపాదనను చంద్రబాబు సున్నితంగా తిరస్కరించారు.




**తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...**

### స్థిరత్వమే తారక మంత్రం

ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీకైనా ప్రధానంగా ఉండాల్సిన లక్షణాలు నాలుగు. అందులో మొదటిది రాజకీయ స్థిరత్వం, రెండవది ప్రజాసేవ, మూడవది నిరంతర శిక్షణతో సుశిక్షితులైన నాయకులను తయారుచేయటం, నాలుగో అంశం కాలానుగుణంగా మార్పుని అంది పుచ్చుకోవడం. ఈ నాలుగు ధర్మాలను తు.చ. తప్పకుండా ఆచరణలో చూపిన ఏకైక పార్టీ టీడీపీ. పార్టీ ఆవిర్భావం నుంచి నిన్నమొన్నటి వరకు తెలుగు దేశం పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నా ప్రజాసేవే పరమావధిగా అలుపెరగని కృషి చేస్తూనే ఉంది. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమం కోసమే పాకులాడింది. రాష్ట్ర పార్టీ కార్యవర్గ సమావేశాలు, శిక్షణా శిబిరాలు, వర్క్ షాపులకు తోడు, క్రమం తప్పకుండా పార్టీ పెద్దపండుగ మహానాడు నిర్వహిస్తూ వేలాదిమంది కార్యకర్తలను నాయకులుగా మార్చింది.

### నాయకులను తయారుచేసే విశ్వవిద్యాలయం టీడీపీ

నేడు టీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి వంటివారంతా టీడీపీ యూనివర్సిటీ నుంచి వచ్చిన వారే. కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా వ్యవహరించడంలో, కేడర్‌ను అప్డేట్ చేయడంలో తెలుగుదేశం పార్టీ ముందుంది. ప్రాంతీయ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి దేశంలో, రాష్ట్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో జాతీయ పార్టీగా రూపాంతరం చెందింది. అందుకు కారణం ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించడం... వారి కోసం ఎంతకైనా తెగించడమే. చైతన్యయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజానీకంలో ఎన్టీఆర్ నూతనోత్సాహం తీసుకొస్తే, చంద్రబాబునాయుడు 'వస్తున్నా మీ కోసం' అంటూ 208 రోజుల పాటు... 2,817 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, జనం గుండెల్లో నిలిచారు. యువగళం ద్వారా 3,132 కి.మీ పాదయాత్ర చేసి, జగన్ అరాచక పాలనను కూకటి వేళ్లతో పెకలించారు యువ నేత లోకేష్. పేపర్‌లెస్ సభ్యత్వం, కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు, కార్యకర్తలకు ఇన్సూరెన్స్ వంటి కొత్త ఆవిష్కరణకు నాంది పలికారు.

### తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తోందంటే... అందుకు కారణం కార్యకర్తల కృషి, పట్టుదల, నిబద్ధత, అంకితభావాలే. రాజకీయ కార్యక్రమాలైనా, సామాజిక కార్యక్రమాలైనా సరే.. పార్టీ చిన్న పిలుపునిస్తే చాలు.. కార్యకర్తలు కదనోత్సాహంతో రంగంలోకి దూకుతారు. అంతి కార్యదక్షత వారికుంది. మరోపక్క పార్టీకి పెట్టని కోటలా ఉన్న కార్యకర్తల రక్షణ కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ చురుకుగా పనిచేస్తున్నారు. 36 ఏళ్ల తెలుగుదేశం సుదీర్ఘ ప్రస్థానంలో అనేక మంది కార్యకర్తలు పార్టీ కోసం ప్రాణత్యాగాలు చేశారు. ఆర్థికంగా చితికిపోయారు. సొంత కుటుంబాల కన్నా పార్టీ మనుగడే ధ్యేయంగా పనిచేశారు. వారి త్యాగాల్ని, సేవల్ని గుర్తించిన నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి యోగక్షేమాల బాధ్యతను లోకేష్‌కు అప్పగించారు. పార్టీలో కొత్త రక్తాన్ని నింపాలన్న లక్ష్యంతో తన కర్తవ్యాన్ని సమర్థంగా నిర్వర్తించారు యువ నాయకుడు లోకేష్. కోటి పైచిలుకు పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించి స్వల్ప కాలంలోనే తన సమర్థతను నిరూపించుకున్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడమే గాక ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా కార్యకర్తల కోసం, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఆయన శ్రమిస్తున్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తూ సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించడం ద్వారా సమాజంలో సాధికారత సాధించడమే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలందిస్తోంది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి, వికలాంగులకు, అనాథలకు, అండగా నిలిచి వారిని అన్ని విధాలా ఆదుకుంటోంది. పార్టీ కోసం ప్రాణ త్యాగం చేసిన వారేగాక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే కుటుంబాలకు చేదోడుగా నిలుస్తోంది. ఆరోగ్యం, విద్య, వైద్యం, రక్షిత తాగునీరు, బ్లడ్ బ్యాంక్, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రకృతి విపత్తులలో సహాయ చర్యలను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు నిర్వహిస్తోంది. గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన అంశాలపై ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన సంపన్న సమాజ నిర్మాణానికి టీడీపీ ఆధ్వర్యంలోని ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోంది. ఇలా పార్టీపరంగానే కాక ఒక సేవా విభాగం (ఎన్టీఆర్ ట్రస్ట్) ద్వారా ఆసక్తి ఉన్న ఇతర సేవా సంస్థల సహాయ, సహకారాలతో తెలుగుదేశం పార్టీ తన సేవాతత్పరతను కొనసాగిస్తోంది.

### నవ్యాంధ్రప్రదేశ్‌కు బాసటగా...

విభజన అనంతరం రెక్కలు విరిగిన నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు తమ భవిష్యత్తుకు బంగారుబాట వేసే బాధ్యతలను అపార అనుభవశాలి, సమర్థతకు మారుపేరు అయిన నారా చంద్రబాబునాయుడుగారికి అప్పగించారంటేనే ఆయన నాయకత్వంపై ఆంధ్రులకు ఎంత నమ్మకం ఉందో స్పష్టమవుతోంది. మూడు సంవత్సరాల చంద్రబాబునాయుడు పాలనలో ప్రభుత్వ విజయాలను పొరుగు రాష్ట్రాలు సైతం ప్రశంసించేలా అమలు చేస్తున్నారంటేనే నవ్యాంధ్ర ప్రగతి ఎలా సాగుతోందో తెలుస్తోంది. మన నేల నుంచే పరిపాలన, అందులో భాగంగానే స్వల్పకాలంలోనే పాలనా భవనాల నిర్మాణం, రాజధాని అమరావతి నిర్మాణం, జాతీయ రహదారుల విస్తరణ, నదుల అనుసంధానం, పోలవరం నిర్మాణం నవ్యాంధ్ర చంద్రుడి పాలనలో పక్కాగా అమలవుతున్నాయి. చంద్రబాబు నేతృత్వంలో 2024లో కూటమి ప్రభుత్వం 164 సీట్లతో చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. చంద్రబాబునాయుడు బ్రాండ్, యువనేత లోకేష్ చొరవ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వరద పారిస్తోంది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 20.5 లక్షల కోట్ల పెట్టుబడులు గత 20 నెలల్లో రాష్ట్రానికి వచ్చాయి. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్, రిలయన్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీకి క్యూ కట్టాయి. ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు నాయుడి దార్శనికత, యువ నేత నారా లోకేష్ జెట్ స్పీడుతో తెలుగుదేశం తన ఒరవడి కొనసాగిస్తోంది. తరగని ఆత్మవిశ్వాసం, చెరగని కార్యకర్తల సహకారం తెలుగుదేశం పార్టీ వెన్నంటి నిలిచాయి. ఒక్కో సమస్యా గట్టెక్కుతూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జాతీయంగా ఒక గుర్తింపు పొందుతూ తెలుగుదేశం పార్టీ పయనం కొనసాగిస్తోంది.



కింజరాపు రామ్మోహన్ నాయుడు
కేంద్ర విమానయాన శాఖ మంత్రి

# నిడదవోలు సమగ్రాభివృద్ధే లక్ష్యం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఉండ్రాజవరం మండలం కాల్దరిలో పర్యటించిన ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాల్దరిలో స్వర్ణ గ్రామ సచివాలయ భవనాన్ని, చిల్డ్రన్స్ పార్క్‌ను, అంతర్గత సీసీ రోడ్లను, డ్రైన్లను, మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామంలో పర్యటించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం అచ్చిపాలెంలో పర్యటించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు.

కాల్దరిలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ .... ఇందిరమ్మ కాలనీలో రూ.13 లక్షలతో డ్రైన్లు, రూ.29.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు.రూ.53.70 లక్షలతో స్వర్ణ గ్రామ సచివాలయ భవనం, జీపీ గ్రాంట్ల ద్వారా అసంపూర్ణంగా ఉన్న అదనపు పనులు, మరుగుదొడ్డిని పూర్తి చేసి ప్రారంభించామని వెల్లడించారు. జీపీ గ్రాంట్ ద్వారా రూ.4 లక్షల తో గ్రామంలో వినియోగంలో ఉన్న 90 వేలు, లక్షా 50వేల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్‌లను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. జేజేఎం గ్రాంట్ ద్వారా రూ.90 లక్షలతో 40వేల లీటర్ల సామర్థ్యంతో కూడిన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశామ న్నారు. దాదాపు 3 కిలోమీటర్ల పైప్‌లైన్ వేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయిలు వేసే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. రూ.5 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాలు నిర్మిస్తున్నామని, పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. 6 మినీ గోకులం షెడ్డుల నిర్మాణానికి రూ.12.90 లక్షలు ఖర్చు చేశామన్నారు.

**రూ.400 కోట్లతో ఎర్రకాలువ ఆధునికీకరణకు సీఎం సానుకూలత**

ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు కోరినట్లుగా రైతు సేవా కేంద్రానికి అవసరమైన నిధులను సమీకరిస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడల్లా ఎర్రకాలువ ముంపునకు గురవుతోందని, ఈ క్రమంలో ఎంపీ పురందేశ్వరి, తాను, వ్యవసాయ శాఖ



మంత్రి అచ్చెనాయుడు కలిసి సీఎం చంద్రబాబును కలిసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరామన్నారు. అందుకు రూ.300–రూ.400 కోట్లు ఖర్చువుతుందని చెప్పగా సీఎం సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ వివరించారు. త్వరలోనే ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే దెబ్బతిన్న రెండు గేట్ల మరమ్మతులకు జలవనరుల శాఖ ద్వారా నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. తాను, టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు కలిసి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించేందుకు కృషి చేశామన్నారు.

**గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి**

నిడదవోలు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. కాల్దరి గ్రామంలో రెవెన్యూ, దివ్యాంగులు, రోడ్లు తదితర సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటానన్నారు. కల్యాణ మండపానికి సుప్రసిద్ధ దర్శకుడు రాజమౌళి తండ్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ రూ.50లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. శివాలయం జీర్ణోద్ధరణలో ఉందని, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో మాట్లాడి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానన్నారు.

తాను ఎమ్మెల్యే అయిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లగా రూ.11 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో అనేక సమస్యలు పరిష్కరించానన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

మంత్రిగా లభించిన అవకాశంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేశానన్నారు. మంత్రిగా ఉంటూనే అన్ని సమయాల్లో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా నిడదవోలు కార్యాలయంలో అందించాలని, తానే స్వయంగా మండల కేంద్రాలకు వచ్చి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తానని తెలిపారు.

**అధికారులకు వార్నింగ్**

సీఎం చంద్రబాబునాయుడు చెప్పినట్లుగా ఇది ప్రజల ప్రభుత్వమని, అధికారులందరూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే బదిలీలు తప్పవని హెచ్చరించారు. పనిచేసే అధికారులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారులు బాగా పనిచేస్తే భుజం తట్టి ప్రోత్సహిస్తామని, పొగరుగా ఉంటే సరైన దారిలో పెడతామన్నారు.

రాష్ట్రం మొత్తానికి అమరావతి మధ్యలో ఉండటం వల్ల, దానిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా దీనిపై కీలక తీర్మానం చేశామని వెల్లడించారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

సూపర్ సిక్స్ హామీలను వివరిస్తూ తద్వారా కలిగిన లబ్ధిని మంత్రి దుర్గేష్ ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం ఏనాడూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు భరోసా కల్పించలేదని విమర్శించారు. గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీపుళ్ల కుమారి, ఉప సర్పంచ్ ఈర్పిన సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కాల్దరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



తాడేపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపడుతున్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తనిఖీల వివరాలను వెల్లడించారు.

సమిష్టిగా ప్రత్యేక తనిఖీలు: సరైన పత్రాలు లేకుండా నడుస్తున్న మోటార్ వాహనాలపై గురువారం నుంచి ప్రత్యేక తనిఖీలు ప్రారంభమయ్యాయన్నారు. రోడ్డు, హైవేలు, అగ్నిమాపక శాఖల సమన్వయంతో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 16 పాయింట్ల వద్ద నిఘా: రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన 16 ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

ముఖ్య కేంద్రాలు: చింతూరు పోలీస్ స్టేషన్, పలమనేరు, నరహరిపేట, జీలుగుమిల్లి, కత్తిపూడి, పుల్లూరు టోల్ ప్లాజా, సున్నిపెంట, చిలకలూరు టోల్ ప్లాజా, బుడమ టోల్‌ప్లాజా, సాగర్ టోల్‌ప్లాజా, దాచేపల్లి టోల్ ప్లాజా, శ్రీకాళహస్తి టోల్ గేట్, సూళ్లూరుపేట టోల్ గేట్, కోడికొండ, పురుషోత్తపురమ్, సాలూరు బైపాస్.

గురువారం సాయంత్రం ప్రారంభమైన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఇప్పటివరకు 1,036 బస్సులను అధికారులు నిశితంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన 236 బస్సులపై కేసులు నమోదు చేశారు. పలమనేరులో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెండు బస్సులను సీజ్ చేశారు. నిబంధనలు పాటించని వాహనచోదకుల నుంచి నగదు జరిమానా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రయాణికుల క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## ఎన్టీఆర్ మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకం

- **సామాన్య రైతు కుటుంబం నుంచి ప్రపంచం గర్వించే వ్యక్తిగా ఎదిగారు**
- **రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు లాంటి సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించారు: మంత్రి కొల్లు రవీంద్ర**

పామర్రు (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం గోపువానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావులతో కలిసి శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ... 'ఎన్టీఆర్ నిమ్మకూరులో పుట్టి పెరిగి ప్రపంచానికి తెలుగువారి గొప్పతనాన్ని చాటి చెప్పారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారు. తాను పోషించిన పౌరాణిక పాత్రలతో ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండిపోయారు. ప్రజలే దేవుళ్లు...సమాజమే దేవాల యం' నినాదంతో టీడీపీని స్థాపించి కేవలం 8 నెలల్లోనే అధికారంలోకి వచ్చారు. రూ.2కే



కిలో బియ్యం, జనతా వస్త్రాలు లాంటి అనేక విప్లవాత్మక పథకాలను తీసుకొచ్చారు. మహిళా రిజర్వేషన్లు లాంటి నిర్ణయాలతో చరిత్ర సృష్టించారు. సంక్షేమం అనే పదానికి పర్యాయపదం ఎన్టీఆర్. ఊపిరి ఉన్నంత వరకు ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తాం. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగక కృషి చేస్తామ'న్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ గారు, వీరంకి వెంకటగురుమూర్తి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, యార్లగడ్డ వెంకట్రావు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'జ్ఞానభూమి'కి ప్రతిష్టాత్మక స్కోచ్ ప్లాటినం అవార్డు

**- ఏపీ సామాజిక సంక్షేమ శాఖకు గర్వకారణం**

**- అధికారులను అభినందించిన మంత్రి వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. విద్యార్థులకు విద్యా సేవలను డిజిటల్ రూపంలో అత్యంత పారదర్శకంగా అందిస్తున్న 'జ్ఞానభూమి' పోర్టల్‌కు ప్రతిష్టాత్మక స్కోచ్ ప్లాటినం అవార్డు లభించింది. శనివారం ఢిల్లీలో జరిగిన 106వ స్కోచ్ అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.

**అవార్డు అందుకున్న డైరెక్టర్ లావణ్యవేణి**

ఢిల్లీ వేదికగా జరిగిన కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి ఈ అవార్డును స్వీకరించారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా విద్యార్థులకు 'రియల్ టైమ్'లో వేగవంతమైన సేవలు అందించడమే కాకుండా స్కాలర్‌షిప్‌ల పంపిణీలో చూపిస్తున్న అంకితభా వానికి గుర్తింపుగా ఈ ప్లాటినం అవార్డు దక్కింది.

జ్ఞానభూమి ద్వారా అందుతున్న సేవలు: ఈ పోర్టల్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అనేక రకాల సేవలు అందుతున్నాయి:

స్కాలర్‌షిప్‌లు: ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల నిర్వహణ.

ఉన్నత విద్య: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, విద్యోన్నతి పథకాలు.

వసతి: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, హాస్టల్ అడ్మిషన్ల ప్రక్రియ.

శిక్షణ: సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సదుపాయం.

"జ్ఞానభూమికి ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. ఇదే స్ఫూర్తితో అధికారులంతా కలిసికట్టుగా పనిచేసి, పేద విద్యార్థులకు మరిన్ని మెరుగైన సేవలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి.' అని సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# ఏపీ ఫైబర్‌నెట్‌కు పూర్వవైభవం



- భారీగా తగ్గనున్న సీపీఈ బాక్సుల అద్దెలు
- నెట్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి జనార్దన్‌రెడ్డి హామీ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మధ్య తరగతి, పేద ప్రజలకు అతి తక్కువ ధరకే ఇంటర్నెట్, ఫోన్, కేబుల్ టీవీ సేవలను అందించే ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌ను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శనివారం సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో ఏపీ ఫైబర్ నెట్ పురోగతిపై పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

వినియోగదారులకు ఊరట: ఏప్రిల్ 1 నుండి కొత్త ధరలు

ప్రమాణిక జీవన కాలం ముగిసిన సీపీఈ బాక్సుల నెలవారీ అద్దెలను భారీగా తగ్గిస్తూ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి కింది ధరలు అమలులోకి రానున్నాయి: నెలవారీ అద్దె: 78 నెలలు పైబడిన బాక్సులకు రూ.9 మాత్రమే, 60 నుంచి 78 నెలల మధ్య బాక్సులకు రూ.29, 60 నెలల లోపు బాక్సులకు రూ.59.

**సమీక్షలోని ముఖ్యాంశాలు:**

ఎల్‌సీవోల సమస్యల పరిష్కారం: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు లోకల్ కేబుల్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాల అద్దె విషయమై విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.

వ్యవస్థ పునరుద్ధరణ: ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక అయిన ఫైబర్ నెట్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. దీనికి మళ్లీ ఊపిరి పోసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్త సిబ్బంది నియామకం, కాల్ సెంటర్ల బలోపేతం చేయాలని ఆదేశించారు.

ఏపీ ఫైబర్ నెట్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కొత్త సీపీఈ బాక్సులను బ్యాచ్‌ల వారీగా కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

నిర్వహణ పనులు: వేసవి కాలం ముగిసేలోపు క్షేత్రస్థాయిలో ఫైబర్ నెట్ లైన్ల మరమ్మతులు పూర్తి చేయాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: ఎమ్మెల్సీ పల్లా శ్రీనివాస్, పెట్టుబడుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు, ఏపీ ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మ, లోకల్ కేబుల్ ఆపరేటర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో నిలిచే పార్టీ టీడీపీ

**- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం**

**- సీనియర్ నేత అట్లూరి నారాయణరావుకు సత్కారం**

గుంటూరు (చైతన్యరథం): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. టీఎన్ఎస్ఎఫ్, టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు పార్టీ సీనియర్ కార్యకర్తలను గౌరవించుకునే కార్యక్రమంలో భాగంగా.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ, లిటరేచర్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావును ఎన్టీఆర్ మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ మరణం లేని మహనీయుడని, ఆయన కారణజన్ముడని కొనియాడారు. ఇకపై ఎక్కడా 'జోహార్ ఎన్టీఆర్' అనవద్దని, ఆయన ఎప్పుడూ మన మధ్యే ఉంటారు కాబట్టి 'జై ఎన్టీఆర్' అనే నినాదాన్ని మాత్రమే వాడాలని సూచించారు. బీద, బిక్కి, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని.. విద్య, వైద్యం, కూడు, గూడు వంటి కనీస అవసరాలను ప్రజలకు చేరువ చేస్తూ మరో వెయ్యేళ్ల పాటు తెలుగువారి గుండెల్లో నిలిచిపోతుందని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, యువ నాయకుడు నారా లోకేష్ సారధ్యంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్, టీఎన్టీయూసీ సమన్వయకర్త డాక్టర్ మందూరు వెంకటరమణ, నాయకులు నంబూరు కోటేశ్వరరావు, వై.రాధాకృష్ణ, నూతక్కి వెంకటేశ్వర్లు, వికాస్ కార్యదర్శి జె. శ్రీనివాస రావు, డైలీవేజ్ సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకర్, టీఎన్ఎస్ఎఫ్ (వర్సిటీ) అధ్యక్షుడు బత్తుల హేమంత్ కుమార్, యశ్వంత్, దుర్గాప్రసాద్, గిరీష్, అనిల్‌రెడ్డి, సాయిపూర్ణ, ఎన్.ప్రణయ్, జార్జ్ బాబు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శం చిలకలూరిపేట హాస్టల్

## 'నెట్ జీరో'గా గుర్తింపుపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హర్షం

చిలకలూరిపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని 'నెట్ జీరో' గా ప్రకటించడంపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హర్షం వ్యక్తం చేశారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఈ వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటుచేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉత్పత్తయ్యే చెత్తను బయటకు పంపకుండా, అక్కడే శాస్త్రీయ పద్ధతిలో పునర్వినియోగించడం లేదా ఇంధనంగా మార్చడం ద్వారా ఈ 'నెట్ జీరో' గుర్తింపు లభించిందని వివరించారు. వ్యర్థాల నిర్వహణలో చిలకలూరిపేట హాస్టల్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. పునరుత్పాదక ఇంధన వినియోగం, శూన్య వ్యర్థాల లక్ష్యంతో ఈ హాస్టల్ నడుస్తోందని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గమైన కుప్పంను రాష్ట్రంలోనే మొట్టమొదటి 'నెట్ జీరో' నియోజకవర్గం గా తీర్చిదిద్దుతున్నారని, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి వినూత్న మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 జనవరిలో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనే నాయకత్వం వహిస్తూ ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకువచ్చారని చెప్పారు. వెట్ వేస్ట్ ప్రాసెసింగ్‌కి కాంపోస్ట్ కిట్ గానీ, డ్రైవేస్ట్ కి స్వచ్ఛ రథంని అనుసంధానించడం, వర్షపు నీరు హార్వెస్టింగ్, సోలార్ పవర్ జనరేషన్ వంటివి సమకూర్చి, దీనిని నెట్ జీరో వసతి గృహంగా ప్రకటించుకున్నట్టు తెలిపారు. జిల్లాలో మరిన్ని భవన సముదాయాలను ఈ విధంగా తీర్చిదిద్దేందుకు ఈ రోజు నాంది పలుకుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమాలన్నిటినీ ముందుకు తీసుకువెళుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, జిల్లా అధికారులను, చిలకలూ రిపేట మున్సిపల్ కమిషనర్ చుక్కల గోవిందరావు, ఇతర సిబ్బందిని, శానిటరీ వర్కర్స్‌ని పట్టాభిరామ్ అభినందించారు.స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈ మున్సిపాల్టీకి ఏడు వేల మార్కులతో 15వ ర్యాంక్ వచ్చిందని, ఈసారి ఇంకా మంచి ర్యాంక్ రావాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇందుకోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి మున్సిపాల్టీకి కార్పొరేషన్ సహకరిస్తున్నట్టు తెలిపారు. వేస్ట్ మేనేజ్ మెంట్‌కు సంబంధించి ఇంకా ఏంచేయాలన్న విషయాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తనతో తరచూ చర్చిస్తుంటారని చెప్పారు.

పేరుకుపోయిన చెత్తని తొలగించడానికి ప్రత్యేకంగా బయో మైనింగ్ కార్యక్రమాలకు ఈ నియోజకవర్గానికి రూ.24,24,84, 337 ఖర్చు చేస్తున్నట్టు పట్టాభిరామ్ వివరించారు. 13 ఎకరాల డంపింగ్ యార్డ్‌ని క్లియర్ చేయడానికి ఇంత మొత్తాన్ని ఖర్చు చేస్తోందంటే... ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు గ్రహించవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.870 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మనం బాధ్యతగా వ్యవహరిస్తే ఈ డబ్బుని ఆదా చేసుకోవచ్చన్నారు. పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ట్రైసైకిల్స్, పుష్ కార్ట్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి వాటికి రూ.43కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 12వేల ట్రైసైకిల్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలన్నిటికీ దాదాపు 64శాతం కేంద్రం నిధులు అందిస్తున్నట్లు చెప్పారు.ఇందుకు ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి నారా లోకేష్ సహకారంతో ఐటీసీ ఆధ్వర్యంలో వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) కార్యక్రమం చేపట్టినట్టు రాష్ట్రంలో 5వేల



పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుంచి పాత పుస్తకాలు, వేస్ట్ పేపర్స్... వంటివాటిని సేకరించి ప్రాసెసింగ్ చేస్తారని వివరించారు. పిల్లల్లో మార్పు వస్తే, పెద్దవారిలో కూడా మార్పు వస్తుందని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

అంతకు ముందు పట్టాభిరామ్ హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భుజంపై చేయి వేసి ప్రేమగా మాట్లాడారు. తడి, పొడి చెత్త గురించి వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన చెత్త డ్రమ్ములను చూపుతూ... ఇందులో నుంచి బంగారం, సిల్వర్ కూడా వస్తుందని చెప్పారు. స్వచ్ఛ రథం గురించి కూడా వివరించారు. స్వచ్ఛ రథం వారానికి ఒకసారి వస్తుందని, అది వచ్చినప్పుడు చెత్త వారికి ఇస్తే, అది తీసుకుని నిత్యావసర వస్తువులు ఇస్తారని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పట్టాభిరామ్ చెప్పారు.

# మోహన్ మృతి టీడీపీకి తీరని లోటు



- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- ఏపీఐడబ్ల్యుడీసీ చైర్మన్ రాజశేఖర్ భరోసా
- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ మేనేజర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన మోహన్ అకాల మరణం పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో శనివారం మోహన్ కుటుం బాన్ని టీడీపీ ఆఫీస్ రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్మెంట్ హెడ్, ఏపీఐడబ్ల్యుడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్ పరామర్శించారు. మోహన్ తల్లి గొర్రె లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అభివృద్ధికి మోహన్ అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని కొనియాడారు. ఈ కష్టకాలంలో పార్టీ మోహన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుంద´ని ఆయన భరోసా ఇచ్చారు. స్టేట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ టీమ్ తరపున లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని మోహన్ కుటుంబసభ్యులకు రాజశేఖర్ అందజేశారు. భవిష్యత్తులో నూ ఆ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యుడీసీ డైరెక్టర్ పీఎంజే బాబు, స్టేట్ ఎలక్షన్ టీమ్ సభ్యులు ప్రసన్న, ధనశేఖర్, మల్లేష్, డివిజన్ ఇన్‌చార్జి విజయ్, నందు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి రాజధానికి చట్టబద్ధత

**చారిత్రక నిర్ణయంపై 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ హర్షం**



వెలగపూడి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంపై 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితికి తెరదించే ఒక కీలకమైన, సాహసోపేతమైన నిర్ణయమని ఆయన కొనియాడారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతిని చట్టబద్ధమైన రాజధానిగా తీర్చిదిద్దడం ద్వారా రాష్ట్ర ప్రజల ఆశయాలకు బలమైన భరోసా లభించిందని, ఇది అభివృద్ధి పథంలో కీలక అడుగు అని ఆయన పేర్కొన్నారు. అమరావతి విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న వైఎస్ జగన్ ఈ చారిత్రక తీర్మానానికి మద్దతు తెలపకుండా శాసనసభకు హాజరుకాకపోవడం విచారకరమని విమర్శించారు. ఆయన తీరు ప్రజల ముందు మరోసారి బహిర్గతమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5కు సవరణలు చేసి అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం శుభపరిణామమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాజధాని అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పుడు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం అమరావతి మాత్రమే కాకుండా, ఉత్తరాంధ్రలో విశాఖపట్నం, రాయలసీమలో తిరుపతి కేంద్రాలుగా రాష్ట్రమంతటా పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దినకర్ స్పష్టం చేశారు.

# 'ఆర్డీటీ'పై మాట నిలబెట్టుకున్నాం

- కూటమి ప్రభుత్వం చొరవతో విదేశీ నిధుల పునరుద్ధరణ
- సేవా కార్యక్రమాలతో పేదలకు ఎంతో మేలు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు ధన్యవాదాలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): అనంతపురంలోని రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యువల్ (ఎఫ్‌సీఆర్‌ఏ)ను పునరుద్ధరిస్తూ మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకు సహకరించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఆమె అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, బంగారు శ్రావణిలతో కలిసి మాట్లాడారు. '60 ఏళ్ల ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తోంది. సామాజిక సేవలు అందిస్తోంది. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారు. ఆర్డీటీ స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారు. మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారు. ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారు' అని కొనియాడారు.

ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు.



మాటనిలబెట్టుకున్నాం

ఆర్డీటీ నిధుల సమీకరణలో సాంకేతిక అంశాల కారణంగా విదేశీ నిధుల రెన్యువల్ నిలిచిపోయిందని మంత్రి సవిత తెలిపారు. ఇదే విషయాన్ని తనతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. లోకేష్ వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఒప్పించి ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తరచూ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్‌కు అనుమతులు వచ్చేలా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడు కూడా కృషి చేశారన్నారు. ఎనిమిది నెలల కిందట ఇదే వేదిక మీద ఆర్టీడీ విదేశీ నిధుల రెన్యువల్‌ను పునరుద్ధరించి తీరుతామని తెలిపామని గుర్తు చేశారు.

### వైసీపీదే క్రెడిట్ చోరీ

క్రెడిట్ చోరీకి పాల్పడడం వైసీపీకి అలవాటుగా మారిందని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. ఆర్డీటీ సేవలను నిలిపేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తరచూ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ ఆర్టీడీ సేవలు పునరుద్ధించేలా చర్యలు తీసుకున్నామన్నారు. తమ వల్లే ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యువల్ సాధ్యమైందని వైసీపీ చెప్పుకోవడం సిగ్గుచేటని మంత్రి సవిత విమర్శించారు.

# దాడులు, అక్రమాలు, వేధింపులు

## - గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ





- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి అల్లరిమూకల అండతో ఇంటిపై రాళ్ల దాడి చేసిన కానిస్టేబుల్
- పుంగనూరులో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన రెవెన్యూ అధికారులు.. అసైన్డ్ భూములపై అక్రమ వివాదాల సృష్టి
- లోకాయుక్త, హైకోర్టు క్లియరెన్స్ ఇచ్చినా ఆగని వేధింపులు.. న్యాయం చేయాలంటూ వినతి
- అర్జీలు స్వీకరించిన శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీ నాగవంశం వెల్ఫేర్, డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణరావు
- సమస్యల పరిష్కారానికి కృషి

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీ నాగవంశం వెల్ఫేర్, డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణరావు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మంగలమడక గ్రామానికి చెందిన బాలునాయక్ వినతి... సీకే పల్లి మండలం గంగినేపల్లి తండాకు చెందిన సుగాలి లక్ష్మీనాయక్‌తో నాకు 15.11.2017న వివాహం జరిగింది. మనస్పర్ధలతో పరస్పర అంగీకారంతో ధర్మవరం కోర్టును ఆశ్రయించగా 8.12.2023న కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఆ సమయంలో ఆమె నగలు, వస్తువులతో పుట్టింటికి వెళ్లిపోయింది. విడాకులు వచ్చి మూడేళ్లు అయ్యింది. అయితే ఆరు నెలలుగా నుండి అమ్మాయి తరపు బంధువులు నాపై కక్షగట్టారు. గత ఏడాది జూన్‌లో ఆమె బంధువులు నా ఇంటిపై దాడి చేయగా అప్పటి ఎస్ఐ రాజశేఖర్ కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. మళ్లీ ఇప్పుడు కట్న కానుకల పేరుతో వేధింపులు మొదలుపెట్టారు. అమ్మాయి చిన్నాన్న, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మద్దతుదారుడు, హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుగాలి భీమ్లానాయక్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని నా కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. వైసీపీ అల్లరిమూకలతో కలిసి రాత్రివేళల్లో ఇంటిపై రాళ్లు వేయించడమే కాక చంపేస్తామని బెదిరిస్తున్నారు. సీఐ సునీత, హెడ్ కానిస్టేబుల్ భీమ్లానాయక్ ఒక పథకం ప్రకారం నన్ను ఇబ్బంది పెడుతున్నారు. అతడిపై చర్యలు తీసుకోండి.

అన్నమయ్య జిల్లా పుంగనూరు మండలం కుమ్మరనత్తం గ్రామానికి చెందిన కాకాణి శుభప్రద అర్జీ... మా గ్రామంలోని సర్వే నెం.328/1లో ఉన్న 3 ఎకరాల భూమి నాకు 1997లో అప్పగించబడింది (పట్టా నం: 41918). అప్పటి నుంచీ 1-బి, అడంగల్ రికార్డులు నా పేరిటే ఉన్నాయి. 2023లో ఈ అసైన్డ్ భూమి 'ఫ్రీ హోల్డ్'గా మార్చబడింది. సదరు భూమిలో నేను ఇల్లు నిర్మించుకుని పంచాయతీ, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాను. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆన్‌లైన్ అడంగల్ రికార్డుల్లో నా భూమిపై వివాదం ఉన్నట్లు నమోదు చేశారు. అప్పటి తహసీల్దారు సీతారాం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా ఈ చర్యకు పాల్పడ్డారు. దీనిపై 2024 నవంబరులో ప్రస్తుత తహసీల్దారు రాముకు ఆధారాలతో సహా వివరణ ఇచ్చినా ఇంతవరకూ ఎటువంటి స్పందనాలేదు.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామానికి చెందిన దాట్ల లక్ష్మి అభ్యర్ధన... మా గ్రామంలో సర్వే నెం. 215/1లో 1.30 ఎకరాలు, 222/1లో 2.70 ఎకరాలు.. వెరసి మొత్తం 4 ఎకరాల భూమిని నేను, చిన్నం సాయి హరీష్, చిన్నం రాజగోపాల్ కార్తీక్ వద్ద కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. రిజిస్ట్రేషన్ తర్వాత పాస్ పుస్తకాల కోసం తహసీల్దార్‌ను సంప్రదించగా... మొదట లోకాయుక్తలో కేసు ఉందని సాకు చెప్పారు. తీరా లోకాయుక్త నుంచి క్లియరెన్స్ తెచ్చుకుంటే మళ్ళీ 'హైకోర్టు'లో కేసు ఉందని కాలయాపన చేశారు. హైకోర్టును ఆశ్రయించగా కోర్టు నాకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చింది. అయినప్పటికీ తహసీల్దారు ఆ భూమిని ఆన్‌లైన్ చేయట్లేదు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

విజయనగరం జిల్లా గుర్ల మండలం కిల్లా గ్రామానికి చెందిన అప్పాలనాయుడు అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.205లో గల 0.47 ఎకరాల పొలాన్ని 40 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. 1989లో అప్పటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొత్తం 9 మందికి సంబంధించిన జాబితాలో నా పేరు కూడా ఉంది. మిగిలిన ఎనిమిది మందికి పట్టాలు అందగా, 9వ వ్యక్తి నాకు ఇంతవరకూ పట్టా అందలేదు. ఆ భూమికి సంబంధించి రికార్డులను పరిశీలించి నాకు పట్టా మంజూరు చేయాలి.

అన్నమయ్య జిల్లా సోమల మండలం పెద్ద ఉప్పరపల్లికి చెందిన రెడ్డప్పనాయుడు వినతి... మా గ్రామంలో సర్వే నెం. 376/2: 8, సెంట్లు, 376/21లో 94 సెంట్లు, 399/2లో 20 సెంట్లు, 396/5: 25 సెంట్లు భూమి ఉంది. దానిని 1963 నుంచీ సాగు చేసుకుంటున్నాను. ఆధారాలు నా వద్ద ఉన్నాయి. ఇప్పటివరకు రెవెన్యూ రికార్డుల్లో నా పేర్లు నమోదు కాలేదు. దీనివల్ల ప్రభుత్వ లబ్ధి పొందలేకపోతున్నాం.

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం అమ్మగుంట్ల గ్రామానికి చెందిన పడిగె క్రిష్ణుడు అర్జీ... నాకు సర్వే నెం. 175లో మొత్తం 9.96 ఎకరాల విస్తీర్ణం ఉంది. ఇందులో 175/ 1 (6.43 ఎకరాలు), 175/3 (2.77 ఎకరాలు) సాగు భూములు కాగా 175/2 (0.76 ఎకరాలు) టీబీపీ కాల్వ భూమిగా సబ్ డివిజన్ అయి ఉంది. ప్రస్తుతం ఈ భూమి తన, పడిగె సుంకమ్మ, పడిగె శ్రీధర్, కావాపురం శ్రీరెడ్డి అనే నలుగురు రైతుల అనుభవంలో ఉంది. రికార్డుల ప్రకారం భూమిని కొలవాలని కోరుతూ 'ఎఫ్-లైన్' చలానా చెల్లించి ఏడాది కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నా వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకం నెంబరు ఆన్‌లైన్‌లో కనిపించట్లేదు. దీంతో ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నాను. రికార్డుల ప్రకారం మా భూములను సమగ్రంగా సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలి. ఆన్‌లైన్ రికార్డుల్లో ఉన్న తప్పులను వెంటనే సరిచేసి న్యాయం చేయాలి.

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బి.కురప్పల్లి గ్రామానికి చెందిన వి.మంజునాథ అభ్యర్ధన... మా గ్రామంలో నాకు చెందిన 0.02 సెంట్ల స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. దీనిని నిలదీసినందుకు సదరు వ్యక్తులు మారణాయుధాలతో నాపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా నా స్థలంలో ఉన్న గదికి నిప్పు పెట్టి, పశువులను బయటకు తోలేసి దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీనిపై పలుమార్లు సంబంధింత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

పై వాటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

చైతన్యరథం

# ఏప్రిల్ 2 నుంచి నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

**- డాక్యుమెంటరీ, పోస్టర్‌లను ఆవిష్కరించిన మంత్రులు రామనారాయణరెడ్డి, రవికుమార్**



తాడేపల్లి (చైతన్యరథం): ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం పుల్లల చెరువు గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది. ఈ సందర్భంగా ఆలయ చరిత్ర, విశిష్టతలను చాటిచెప్పే డాక్యుమెంటరీ, పోస్టర్‌లను దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం తాడేపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. నల్లమల అడవుల్లో స్వయంభూవుగా వెలసిన రంగనాయక స్వామి ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత కలిగినవారని కొనియాడారు. స్వామివారు కేవలం శనివారం మాత్రమే భక్తులకు దర్శనమివ్వడం ఇక్కడి ప్రధాన ప్రత్యేకత. ఈ డాక్యుమెంటరీ ద్వారా ఆలయ వైభవం, సంప్రదాయాలు, ఇక్కడి విశేషాలు ప్రజలందరికీ మరింత చేరువవుతాయని ఆయన ఆకాంక్షించారు.

**బ్రహ్మోత్సవాల షెడ్యూలు:**

ఏప్రిల్ 2: అంకురార్పణ, ధ్వజారోహణ, రాత్రి శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు.
ఏప్రిల్ 3: స్వామివారి కల్యాణోత్సవం
ఏప్రిల్ 4: సాయంత్రం తెప్పోత్సవం, రథోత్సవం
ఏప్రిల్ 5: చక్రస్నానం.

కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య, ఒంగోలు జిల్లా దేవదాయ శాఖ అధికారి పానకాలరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలపై మంత్రుల బృందం సమీక్ష**

నెమలిగుండ్ల (చైతన్యరతం): ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. ఈ ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రుల బృందం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించింది.

ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులందరికీ స్వామివారి దర్శనం సులభంగా జరిగేలా చూడాలని, చిరస్మరణీయ వేడుకగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

సమీక్షా సమావేశంలోని ప్రధానాంశాలివే...

ప్రభుత్వం తరపున స్వామివారికి సమర్పించే పట్టువస్త్రాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఈ క్రతువు నిర్వహించాలని నిర్ణయించారు.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం, వైద్య సదుపాయాలు నిరంతరాయంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

దర్శనం, పార్కింగ్: భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్ల నిర్వహణ, వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ప్రదేశాలను కేటాయించాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రుల బృందం



స్పష్టం చేసింది. భద్రతాపరంగా ఎటువంటి రాజీ పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు.

ఆలయ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, విద్యుద్దీపాల అలంకరణతో ఒంటిమిట్ట క్షేత్రాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో రాష్ట్ర మంత్రులు, టీటీడీ ఉన్నతాధికారులు, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎటువంటి చిన్న పొరపాట్లకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులందరికీ దిశానిర్దేశం చేశారు.

# మూడు తరాల తెలుగుదేశం వెలుగు ప్రస్థానం

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

1982 మార్చి 29న నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకుని 44వ ఏట అడుగుపెడుతోంది. ఈ నాలుగు దశాబ్దాల కాలంలో తెలుగుదేశం కేవలం ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా మూడు తరాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన 'వెలుగు దేశం'గా నిలిచింది. తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన రాజకీయ శక్తిగా అవతరించిన పార్టీ గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలుగు వాడి గొంతు వినిపించిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం. ఎందరో కార్యకర్తల త్యాగాలు, కోట్లాది మంది అభిమానుల అండదండలతో 44వ ఏట అడుగుపెడుతోంది.

ఎన్టీఆర్ సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో అభివృద్ధి దిశగా విస్తరించింది. ఇప్పుడు యువ నేత నారా లోకేష్ కొత్త తరం నాయకత్వంతో మరింత ఆధునిక దిశగా అడుగులు వేస్తూ, సమకాలీన సవాళ్లకు సమాధానాలు అందించే బలమైన శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఈ మూడు తరాల ప్రయాణం, స్థాపన, స్థిరీకరణ, సరికొత్త దిశగా మార్పు అన్నీ కలిసిన ప్రకాశవంతమైన చరిత్రతో ఇలా తాత, తండ్రి, మనవడు మూడు తరాల కాలక్రమంలోనూ ఒకే ఆశయం, ఒకే లక్ష్యంతో వెలుగు దేశంగా విరాజిల్లుతోంది తెలుగుదేశం.

తెలుగు రాజకీయాల్లో ఒక ప్రభంజనంలా మొదలైన టీడీపీ పాలన ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసింది. కాంగ్రెస్ వ్యతిరేక అజెండాతో సామాన్య జన సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పుట్టిన టీడీపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను, ప్రజల స్థితిగతులను మార్చివేసింది. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ 8 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉండగా చంద్రబాబు 16 సంవత్సరాలు సీఎంగా వున్నారు. ఇంకా కొనసాగుతున్నారు. టీడీపీ ఆవిర్భవించి చరిత్రను తిరగరాసి 44ఏళ్లే కావచ్చు. కానీ ఆ పార్టీ చరిత్ర అసాధారణమైనది. ఓ కథా నాయకుడిని మహా నాయకునిగా మార్చిన చరిత్ర తెలుగుదేశానిదే. ఆ పార్టీ 44 ఏళ్లను నామ మాత్రంగా పూర్తి చేసుకోలేదు. సాధారణంగా గడపలేదు. 24 ఏళ్లు తెలుగు ప్రజలను పాలించింది. కేంద్రంలో కనీసం ఆరు ప్రభుత్వాలు ఏర్పడటానికి, మనగలగడానికి కారణమైంది. జాతీయ స్థాయిలో కూటమి కట్టి వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని ఢీకొని దేశ రాజకీయాలను, ఢిల్లీ పీఠాన్ని కుదిపేసింది. ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా నిలిపిన ఘనత కూడా తెలుగుదేశానిదే. జాతీయ పార్టీల్లో లేని సైద్ధాంతిక నిబద్ధత, బలమైన వర్తమానం, ఆశావాహమైన ధృక్పథం, రాజకీయ పరిణితి తెలుగుదేశంలో ఉన్నాయి. అందుకే దేశంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం విధానాలను, పథకాలను అనుకరిస్తున్నాయి.

తెలుగుదేశం తన వినూత్న విధానాలతో, కార్యక్రమాలతో, విలువలతో కూడిన రాజకీయాలతో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమించింది. తెలుగు రాష్ట్రాల్లో నేటికీ ప్రజా జీవితంలో రాణిస్తున్న ఎందరో నాయకులకు రాజకీయాల్లో ఓనమాలు నేర్పింది తెలుగుదేశం పార్టీయే. 'దేశమంటే మట్టి కాదోయ్. దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ మాటలకు అద్దం పట్టేలా ఆచరణలో చూపిన మహోన్నత మానవతావాది ఎన్టీఆర్. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు గడ్డపై కులమతాలకు అతీతంగా పేదవాడి సంక్షేమం నుంచి ఆధునిక సాంకేతిక శిఖరాల వరకు తెలుగుదేశం వెలుగు ప్రస్థానం అద్భుతం. సామాన్యుడిని శాసనకర్తగా మార్చి సామాజిక విప్లవానికి, సంక్షేమాన్ని హక్కుగా మార్చిన తెలుగుదేశం జనరంజక పాలనకు ఈ 44ఏళ్ల పాలనే ప్రత్యక్ష సాక్ష్యం. 'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు' అనే మూల సిద్ధాంతంతో ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం ప్రయాణం నాలుగు దశాబ్దాల తర్వాత కూడా తెలుగు రాజకీయాల్లో ఒక ధ్రువతారగా వెలుగుతూనే ఉంది. టీడీపీ వెలుగు ప్రస్థానం తెలుగు జాతి గౌరవానికి ప్రతీక. గతాన్ని గర్వంగా చూసుకుంటూ వర్తమానాన్ని సమర్ధవంతంగా నడిపిస్తూ, భవిష్యత్తును ధైర్యంగా ఆహ్వానించే శక్తి తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు స్వీకరిస్తూ ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిస్తే తెలుగుదేశం ప్రస్థానం మరో నాలుగు దశాబ్దాలు వెలుగులు విరజిమ్ముతుంది. టీడీపీ కేవలం రాజకీయ పార్టీ కాదు ఒక ప్రజా విశ్వాసం. రైతుల నుంచి విద్యార్థి వరకు, మహిళల నుంచి వృద్ధుల వరకు ప్రతి వర్గానికీ దగ్గరగా నిలిచిన పార్టీగా తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ఇది పార్టీ 44వ వార్షికోత్సవం కాదు ... తెలుగు జాతి రాజకీయ పునర్నిర్మాణ ప్రస్థానంలో ఒక మైలురాయి.

### సంక్షేమ రాజ్యానికి పునాది

సామాజిక సంక్షేమంలో కొత్త యుగానికి శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్ నిర్ణయం తర్వాత భారతదేశంలో సంక్షేమ పథకాల ఆలోచనే మారిపోయింది. పేదలు, బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు ఎన్టీఆర్. ఆయన పథకాలు నేడు యావద్భారతావనికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. అన్ని రాజకీయ పక్షాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు, సంస్కరణలను అమలు చేయాల్సిన అనివార్యతను కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమ రాజ్యానికి బలమైన పునాదులు వేసి పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దేవుడు ఎన్టీఆర్. పాలనా సంస్కరణల్లో కొత్త ఒరవడి తెచ్చి అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు. పార్టీ పెట్టిన సందర్భంలో కొందరు మీ సిద్ధాంతం ఏమిటని అడిగితే పేదవాడికి పట్టెడన్నం పెట్టడం, నిలువనీడ కల్పించడం, ఒంటి నిండా బట్టకప్పుకొని ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించడం అన్నారు. ఎన్టీఆర్. ఆయన చేపట్టిన పథకాలను పరిశీలిస్తే ప్రతిదాంట్లోనూ మానవతా దృక్పథం కనిపిస్తుంది. దేశ రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయానికి పునాదులు వేసిన తొలి నాయకుడు ఎన్టీఆర్.

తెలుగుదేశం ఆవిర్భావానికి ముందు రాజకీయాలు కొన్ని వర్గాలకో, కుటుంబాలకో పరిమితమై ఉండేవి. కానీ ఎన్టీఆర్ ఆ సంకెళ్లను తెంచారు. బీసీ, వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలను రాజకీయాల్లో భాగస్వాములను చేసి వారిని చట్టసభలకు పంపడం ద్వారా రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక విప్లవం మొదలై రాజకీయాల్లో విలువలకు అంకురార్పణ జరిగింది. తెలుగుదేశం కోట్లాది తెలుగు ప్రజల ఆశల ప్రతిరూపం. మూడు తరాల ఈ వెలుగు ప్రస్థానం.

మొదటి తరం ఆత్మగౌరవ రథసారథి ఎన్టీఆర్... తెలుగు జాతికి ఒక గుర్తింపు తెచ్చారు. తెలుగు వారి ఆత్మగౌరవం నినాదం తో మద్రాసీలుగా పిలవబడుతున్న కాలంలో ప్రతి తెలుగువాడు నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకునేలా చేశారు. రాజకీయా ల్లో సరికొత్త ప్రజాస్వామ్యానికి పునాది వేశారు.

రెండో తరం అభివృద్ధి దార్శనికుడు చంద్రబాబు. ఎన్టీఆర్ వేసిన పునాదిపై అభివృద్ధి అనే మహాసౌధాన్ని నిర్మించారు. తన దార్శనికతతో 2020లో ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టారు. హైదరాబాద్ బ్రాండ్, హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ, ఐటి అభివృద్ధితో లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించారు.

ఇప్పుడు మూడో తరం నాయకత్వం తెరపైకి వచ్చింది. ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెట్టగలడన్న నమ్మకాన్ని కలిగించడమే కాకుండా ఆధునిక ప్రపంచంలో సాంకేతికతను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు తండ్రి పంథాలోనే తండ్రికి తగ్గ తనయుడిగా, రాష్ట్రానికి నూతన తరహా నాయకుడిగా నారా లోకేష్ ఉద్భవించారు. మూడో తరం భవిష్యత్ ఆశాకిరణం-యువ నాయకత్వం లోకేష్ నాయకత్వంలో యువతరం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు. డిజిటల్ విప్లవం కార్యకర్తల సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ వంటి వినూత్న కార్యక్రమాలు, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ఆయన ప్రత్యేకత.

### నవ్యాంధ్ర నిర్మాణం:

అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే సంకల్పంతో, రాబోయే తరాలకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోంది. టీడీపీ ప్రయాణం ఒక తరానికే కాదు మూడు తరాలకు వెలుగునిచ్చిన విశ్వాసయాత్ర. గ్రామీణుల గుండెల్లో నాటుకున్న ఆశలు, పేదల జీవితాల్లో నింపిన భరోసా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దిశానిర్దేశం. ఇవన్నీ కలిపి తెలుగుదేశాన్ని ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాయి. 44 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో విజయాలు, వైఫల్యాల మధ్య కూడా తన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగి తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంది. కాలానుగుణంగా మారుతూ అభివృద్ధి లక్ష్యాన్ని మరువకుండా ముందుకు సాగుతున్న టీడీపీ ఇప్పుడు 44వ ఏట అడుగుపెడుతున్న శుభ సందర్భంగా శుభాకాంక్షలు.

నీరుకొండ ప్రసాద్
హైదరాబాద్(9849625610)

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కదిలిన యంత్రాంగం

అనకాపల్లి (చైతన్యరథం): భావితరాలను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడం ద్వారా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం బహుముఖ వ్యూహంతో ముందుకు వెళుతున్నది. ఇందులో భాగంగా జిల్లాలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు. పోలీసు, ఇతర శాఖలు సమన్వయంతో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు, యువత డ్రగ్స్‌బారిన పడకుండా అవగాహన సదస్సులు జరుపుతున్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాలో భాగస్వాములవుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ నేతృత్వంలో జిల్లా స్థాయిలో నార్కో కో-ఆర్డినేషన్ (ఎన్‌సీఓఆర్‌డీ) కమిటీని ఏర్పాటు చేశారు. అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డీ-అడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటుపడిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, ఎస్పీ తుహిన్‌సిన్హా ఆధ్వర్యంలో 'సంకల్పం' పేరుతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పాయకరావుపేట, నర్సీపట్నం, అనకాపల్లిలో సైకిల్ యాత్రలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఇతర విద్యాలయాల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే అనర్థాలపై ఇప్పటికే 350 ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, 20కిపైగా కళాశాలల్లో 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేశారు. వీరి ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి పొగాకు, మాదకద్రవ్యాలకు బానిసలైతే ఎటువంటి అనర్థాలు ఎదురవుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# రాష్ట్రంలో మొదలైన భానుడి భగభగలు...

## నేడు 16 మండలాలకు తీవ్ర వడగాల్పుల హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చినెలలోనే సూర్యుడు సుర్రుమనిపిస్తున్నాడు. నడినెత్తిన ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. భానుడు భగభగమంటున్న తరుణంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రాష్ట్ర ప్రజలకు అలర్ట్ ఇచ్చింది. శనివారం (మార్చి 28) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలోని 16 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 68 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.

**శనివారం 16 మండలాల్లో తీవ్ర వడగాల్పులు**

ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం శనివారం 16 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఆ మండలాలను పరిశీలిస్తే శ్రీకాకుళం జిల్లా బూర్జ, విజయనగరంజిల్లా బాడంగి, బొబ్బిలి, దత్తిరాజేరు, గుర్ల, మెరకముడియం, రాజాం, రేగడి ఆముదాలవలస, సంతకవిటి, తెర్లాం, వంగర మండలాలు, పార్వతీపురంమన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి, పాలకొండ, సాలూరు, సీతానగరం మండలాల్లో తీవ్ర వడగాల్పులు (16) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో 40-42డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

**68 మండలాల్లో వడగాల్పులు**

ఇకపోతే రేపు ఏకంగా 68 మండలాల్లో సాధారణ వడగాలులు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. విజయనగరం 4, పార్వతీపురం మన్యం7, పోలవరం 2, ఏలూరు 1, కృష్ణా 5, ఎన్టీఆర్ 9, గుంటూరు 16, బాపట్ల 1, పల్నాడు 21, ప్రకాశం జిల్లాల్లోని 2 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

**గర్భిణీలు, వృద్ధులు బయటకు రావద్దు**

ఈ ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి వాడాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

**మార్చి 29న 18 మండలాల్లో తీవ్ర వడగాల్పులు**

ఇకపోతే మార్చి 29న ఆదివారం 18 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 29 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# విశాఖ ఇనార్బిట్ మాల్ వద్ద బారులు తీరిన జనం




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖవాసులకు సరికొత్త షాపింగ్ అనుభవం అందుబాటులోకి వచ్చింది. విశాఖలో కొత్తగా నిర్మించిన ఇనార్బిట్ మాల్ అందుబాటులోకి వచ్చింది. మార్చి 23న దీనిని ప్రారంభించగా.. శుక్రవారం నుంచి వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇనార్బిట్ మాల్ ముందు ప్రజలు బారులు తీరారు. రోడ్డు పక్కన పెద్దఎత్తున క్యూ కట్టారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 31 నెలల వ్యవధిలోనే దీనిని పూర్తి చేయటం విశేషం.

విశాఖపట్నం వాసుల ఎదురుచూపులు ఫలించాయి. దేశంలోనే పెద్ద మాల్స్‌లలో ఒకటైన ఇనార్బిట్ మాల్ వైజాగ్‌వాసులకు అందుబాటులోకి వచ్చింది. విశాఖ ఇనార్బిట్ మాల్ నాలుగు రోజుల కిందటే ప్రారంభమైంది. మార్చి 23వ తేదీన అధికారికంగా ఇనార్బిట్ మాల్ ప్రారంభించారు. శుక్రవారం నుంచి ( మార్చి 27) ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. దీంతో విశాఖ వాసులు ఇనార్బిల్ మాల్ ముందు క్యూ కట్టారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. షాపింగ్ చేయటానికి వచ్చినవారితో పాటుగా.. సెల్ఫీలు, వీడియోలు తీసుకోవటం కోసం వచ్చినవారంతా ఇనార్బిట్ మాల్ ముందు ఉన్న రోడ్డుపై క్యూ కట్టారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. విశాఖ ఇనార్బిట్ మాల్‌ను 14 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. 300లకు పైగా జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఇనార్బిట్ మాల్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచనున్నారు. ఇనార్బిట్ మాల్‌ను పర్యావరణహితంగా ప్రాజెక్టుగా నిర్మించారు. మొదటి విడత కింద రూ.500 కోట్లతో ఇనార్బిట్ మాల్ నిర్మాణం పూర్తి చేశారు. రెండో దశలో రూ.300 కోట్లతో ఇనార్బిట్ మాల్‌ను విస్తరించనున్నారు. ఏడాదిలోపు ఈ పనులు పూర్తి చేస్తామని ఇనార్బిట్ మాల్స్ సీఈవో రజనీష్ మహజన్ తెలిపారు. ఇంతే కాకుండా విశాఖ ఇనార్బిట్ మాల్ చుట్టూ 1.1 కి.మీ మేరకు జాగింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. ఇనార్బిట్ మాల్ టెర్రస్ మీద నుంచి విశాఖ అందాలు వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే పెంపుడు జంతువుల పార్కు ఏర్పాటు చేశారు.

# అమరావతికి చట్టబద్ధతో పూర్తి భరోసా

- ●ప్రత్యేక బిల్లు అసెంబ్లీ నుండి పార్లమెంట్‌కు చేరడం అభినందనీయం
- ●విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో రేపు ఒక అపూర్వమైన మరియు అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, అమరావతిని ఏకైక రాజధానిగా స్థిరీకరిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బిల్లు ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి నిదర్శనమని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందిన అనంతరం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పార్లమెంట్‌లో కూడా దీనికి చట్టబద్ధత కల్పించే దిశగా అడుగులు పడటం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఒక గట్టి హామీ అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అంటే కేవలం ఒక ప్రాంతం కాదని, అది ఆంధ్రుల భవిష్యత్తుకు గుండెకాయ అని, ఈ మహా యజ్ఞానికి నలుగురు అగ్రనేతలు నాలుగు బలమైన పిల్లర్లుగా నిలిచి రాష్ట్ర రథాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఆయన విశ్లేషించారు. నారా చంద్రబాబునాయుడు దార్శనికత అమరావతికి మొదటి పునాది అని, శూన్యం నుండి ఒక ప్రపంచ స్థాయి నగరాన్ని ఊహించి, వేలాది మంది రైతుల త్యాగాలతో భూసేకరణ చేసిన ఆయన అకుంఠిత దీక్ష నేడు మళ్లీ రాష్ట్రానికి ఒక స్పష్టమైన దిశను చూపిస్తోందని కొనియాడారు. రాజధాని నగరం అనేది కేవలం భవనాల సముదాయం కాదు, అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్ వంటిదని, అటువంటి శక్తివంతమైన కేంద్రాన్ని నిర్మించడంలో చంద్రబాబు అనుభవం రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**అమరావతికి ప్రధాని మోదీ అండదండ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న అండదండలు అమరావతికి జాతీయ స్థాయి రక్షణ కవచంలా నిలుస్తాయని, పార్లమెంట్‌లో బిల్లు ద్వారా రాబోయే చట్టబద్ధత రాజధాని మనుగడకు అత్యున్నత భరోసా ఇస్తుందని తెలిపారు. కేంద్ర-రాష్ట్రాల డబుల్ ఇంజిన్ సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని, మోడీ సహకారం వల్ల అమరావతి అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్ర బిందువుగా మారుతుందని పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ చూపిన నిబద్ధత, రాజకీయ స్థిరత్వం ఈ గమ్యానికి ఒక ఊపునిచ్చాయని, రాష్ట్ర క్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేడు అమరావతి ఆశయాలు మళ్ళీ చిగురించడానికి కారణమయ్యాయని తెలిపారు. జనసేనాని చూపిన ప్రజా పక్షపాత పోరాటం, ముఖ్యంగా రాజధాని రైతుల పట్ల ఆయన చూపిన ఆత్మీయత ఈ ఉద్యమానికి జీవం పోసిందని కొనియాడారు. అలాగే నారా లోకేష్ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఐటీ మరియు పారిశ్రామిక రంగాన్ని అమరావతితో ముడిపెట్టి క్షేత్రస్థాయిలో చేసిన కృషి రాష్ట్రానికి కొత్త ఊపిరి పోసిందని వివరించారు. లోకేష్ గారి యువ నాయకత్వం వల్ల అమరావతి రాబోయే కాలంలో యువతకు ఉద్యోగాల గనిగా మారుతుందని, ఇది కేవలం నేటి కోసం మాత్రమే కాదు, రాబోయే తరాల బంగారు భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న నగరం అని అప్పలనాయుడు స్పష్టం చేశారు.

# శెభాష్... మరిన్ని పతకాలు సాధించాలి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం బాక్సింగ్ అసోసియేషన్ తరపున వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులు మరియు అసోసియేషన్ సభ్యులు శనివారం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను ఆమె అభినందించారు. రాబోయే రోజుల్లో దేశానికి మరిన్ని పతకాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి



బుట్టాయగూడెం (చైతన్యరథం): పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని ట్రైకార్ రాష్ట్ర చైర్మన్, టీడీపీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. శనివారం బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురికి రూ.4.32 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, ఏఎంసీ చైర్మన్ పొట్టా రామారావు, డైరెక్టర్ జారం చాందిని, జీసీసీ రాష్ట్ర డైరెక్టర్ కన్నపరాజు, తెలుగురైతు జిల్లా కార్యదర్శి గద్దె అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు మెరుగైన వసతి కల్పన లక్ష్యం

**●రూ.78 లక్షలతో సదనం చిల్డ్రన్ హోమ్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అనాథ పిల్లలకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో తాము చర్యలు చేపట్టామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్‌కెఆర్ మహిళ కళాశాల ఎదురుగా రూ.78 లక్షలతో చేపట్టనున్న సదనం చిల్డ్రన్ హోమ్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సదనం చిల్డ్రన్ హోమ్‌లో అనాథ పిల్లలు నివసిస్తున్నారని, వారికి ఇది ఒక ముఖ్యమైన ఆశ్రయం అని అన్నారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థలో ఉండటంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, చాలా కాలంగా కొత్త భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ ద్వారా రూ.78 లక్షల నిధులు మంజూరు చేయించి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జీ ప్లస్ వన్ విధానంలో నిర్మించనున్నట్లు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తయితే చిల్డ్రన్ హోమ్ సామర్థ్యం పెరిగి మరింత మంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే భవనంలో పిల్లల వసతి, చదువు మరియు ఇతర అవసరాలకు అవసరమైన గదులు ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా చేయాలని అనుకున్న ఈ పనిని ఇప్పుడు ప్రారంభించగలగడం ఆనందంగా ఉందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు.

## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**● శ్రేణులకు పిలుపునిచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, మహానేత ఎన్టీఆర్ విగ్రహం లేదా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అనంతరం వినుకొండ పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో జరిగే వేడుకల్లో కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రూ.1.3 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన

**●గుంటూరు పశ్చిమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 25వ డివిజన్‌లో నాలుగు ప్రాంతాల్లో మొత్తం రూ.1.3 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. దీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, వెట్‌మిక్స్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడం స్థానికుల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీ సాయి సంతోష్ ఉన్నత పాఠశాల సమీపంలో రూ.40.79 లక్షలతో ఆర్‌సిసి డ్రెయిన్ మరియు మహర్షి దయానందనగర్ ప్రధాన రహదారి 1వ లైన్ నిర్మాణం, ఆదర్శ నగర్ 8వ లైన్‌లో రూ.15.93 లక్షలతో ఇరువైపులా సీసీ డ్రెయిన్ నిర్మాణం, కావేరి నగర్ 3వ లైన్‌లో రూ.37.35 లక్షలతో సీసీ డ్రెయిన్ మరియు కల్వర్టుల ఏర్పాటు, అలాగే లాలూపురం డొంకరోడ్డు సమీపంలోని కావేరి కాలనీ 8వ లైన్‌లో రూ.35.46 లక్షలతో సీసీ డ్రెయిన్ మరియు వెట్‌మిక్స్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గము కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 21,25వ డివిజన్లలోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహర్షి దయానంద నగర్, కావేరి నగర్, ఆదర్శ నగర్ ప్రాంతాల్లో చాలా కాలంగా ఉన్న రోడ్లు, డ్రైన్ల సమస్యలను పరిష్కరించేందుకు ఈరోజు శంకుస్థాపన చేసిన పనులు కీలకమని,నిధులు పరిమితంగా ఉన్నప్పటికీ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## వినుకొండలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం



వినుకొండ (చైతన్యరథం): కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు పాటించాలని శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సూచించారు. శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న వారికి స్థానిక జాషువా కళా ప్రాంగణంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి మరియు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న తర్వాత కంటి చూపు ఎలా ఉంది, కళ్ళజోళ్ళు వినియోగం, కంటికి విశ్రాంతి వంటి విషయాలను తెలియజేసేందుకు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న వారందరినీ వైద్యులు పరిశీలించి కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ ఫణి కుమార్, ప్రతినిధులు, శంకర కంటి ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్య సిబ్బంది మరియు పలువురు స్థానిక నేతలు పాల్గొని రోగులకు సేవలు అందించారు.

## గోపవానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో యార్లగడ్డ

**● ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని**



పామర్రు (చైతన్యరథం): కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని గోపవానిపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నందమూరి కుటుంబ సభ్యులు నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఇతర ప్రముఖులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 303 సినిమాల్లో కథానాయకుడిగా రాణించిన ఎన్టీఆర్, రాజకీయాల్లో రాణించి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. నక్సలైట్లను సైతం దేశభక్తులుగా అభివర్ణించే సాహసం చేసిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. గతంలో ప్రభుత్వం ఆయన పేరు మీద ఉన్న అవార్డులను నిలిపివేసినప్పుడు వాటిని కొనసాగించేందుకు తాను 10,000 డాలర్ల విరాళం అందించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా త్వరలోనే నంది మరియు ఎన్టీఆర్ అవార్డులను పునరుద్ధరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపవానిపాలెం గ్రామం గ్రామానికి యార్లగడ్డ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.

## రాజమండ్రి - కాకినాడ పోర్టు మేము ఎక్స్‌ప్రెస్ రైలు... ఇకపై ప్రతిరోజు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): తూర్పుగోదావరి, కాకినాడ జిల్లావాసులకు రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. రాజమహేంద్రవరం నుంచి కాకినాడ పోర్టు మధ్య నడిచే రైలును ఇకపై డైలీ సర్వీస్‌గా మార్చేశారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రిక్వెస్ట్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి పురందేశ్వరికి లేఖ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు. రాజమండ్రి - కాకినాడ పోర్ట్ రైలు ఇక నుంచి రోజువారీ రైలు సర్వీస్‌గా నడుస్తుందని ఎంపీ పురందేశ్వరి సోషల్ మీడియా ద్వారా తెలిపారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని, తాత్కాలికంగా నడుస్తున్న 07523/07524 రాజమండ్రి - కాకినాడ పోర్ట్ స్పెషల్ రైలును.. ఇప్పటి నుంచి శాశ్వత సర్వీస్‌గా 67301/67302 రాజమండ్రి - కాకినాడ పోర్ట్ MEMU ఎక్స్‌ప్రెస్‌గా మార్చారన్నారు. రైల్వే మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్‌కు పురందేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో రాజమండ్రి - కాకినాడ రోజువారీ ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ రైలులో తక్కువ చార్జీలతో ప్రయాణం అందుబాటులో ఉంటుందన్నారు. పర్మినెంట్, డైలీ ట్రైన్ సర్వీస్ అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం అన్నారు పురందేశ్వరి. ప్రస్తుత ఈ రైలు కాకినాడలో బయల్దేరి కాకినాడ టౌన్, సామర్లకోట, మేడిపాడు, బిక్కవోలు, అనపర్తి, ద్వారపూడి మీదుగా రాజమండ్రికి చేరుకుంటుంది. ఈ నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ

**● టీడీపీ శ్రేణులకు పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికింది. నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. మదరాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయింది. నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారు. దేశంలోనే తెలుగుదేశం పార్టీ కి ఒక ప్రత్యేకత వున్నది. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుంది. వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్ఠం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం. నాలుగు దశాబ్దాలకు పైగా తన ప్రస్థానాన్ని విజయవంతంగా ముగించుకొని 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామం.ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, శ్రేణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

చైతన్యరథం

# దొంగలే దొంగ దొంగ అన్నట్లు వైసీపీ నేతల వ్యవహారశైలి

**◆ మాజీమంత్రి పేర్నినాని, వైసీపీ నేత కైలే అనిల్‌కుమార్‌పై మండిపడ్డ కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు**

పామర్రు (చైతన్యరథం): దళితుల్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైసీపీ నాయకులదని, ఈరోజు వైసీపీ నాయకులు దళితులపై ఎక్కడలేని ప్రేమను ఒలకబోయడం విడ్డూరంగా ఉందని, దొంగలే దొంగ దొంగ అన్నట్లుగా వారి వ్యవహారశైలి ఉందని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పామర్రు నియోజకవర్గం పసుమర్రులో ఏం జరిగిందో వాస్తవం తెలుసుకోకుండా వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. మహిళపై పోలీసులు దాడి చేశారని, రక్షణ లేదని గగ్గోలు పెడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని, కైలే అనిల్ కళ్ళు మూసుకుని మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా దళితులు, పేదల పక్షాన్నే తెలుగుదేశం పార్టీ నాయకులు ఉంటారని, వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా పాలన సాగించారని, కృష్ణా జిల్లాలో దారుణంగా ఇసుకను అక్రమంగా దోచేశారని, జేపీ వెంచర్ పేరుతో క్వారీల్లో ఎవరినీ అడుగుపెట్టకుండా చేశారని అన్నారు. అలాంటి వారు ఇప్పుడు అభివృద్ధి, అన్యాయం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. అక్రమ సంపాదనలతో కోట్లకు పడగలెత్తిన వైసీపీ నాయకులు కూటమి నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కుమార్ రాజా... అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై ఇష్టానుసారంగా, అర్థం లేని ఆరోపణలు చేయడం దారుణమన్నారు. వైసీపీ నాయకుడు కైలా అనిల్ కుమార్ మాదిరిగా దోచుకున్న డబ్బుతో పామర్రులో పెద్దపెద్ద బవంతులు తాము నిర్మించలేదని, నేను రొయ్యూరు ఇసుక క్వారీని స్వాధీనం చేసుకున్నానని ఆరోపిస్తున్న వారు విచారణ సిద్ధంగా ఉన్నానని నిరూపించాలని గురుమూర్తి సవాల్ చేశారు. పీడీఎస్ బియ్యాన్ని కొల్లగొట్టిన పేర్నినాని చేసిన తప్పుకు చెంపలేసుకుని కోటి 68 లక్షల రూపాయల అపరాధ రుసుము చెల్లించడం నిజం కాదా? అని వీరంకి గురుమూర్తి నిలదీశారు.

# అమరావతికి చట్టబద్ధతపై అసెంబ్లీ తీర్మానం చారిత్రాత్మకం

**◆ వైసీపీ గైర్హాజరు ద్వారా కుట్రకోణం బహిర్గతం... మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




విజయవాడ (చైతన్యరథం): అమరావతికి చట్టబద్ధత కోసం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీసుకున్న తీర్మానం చారిత్రాత్మక నిర్ణయమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి ఇది గొప్ప విజయమని ఆయన అన్నారు. అసెంబ్లీకి గైర్హాజరు ద్వారా అమరావతి అంశంపై వైసీపీ కుట్రకోణం బయటపడిందని విమర్శించారు. అధికారం వ్యామోహం తప్ప వైసీపీకి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. గత ఐదేళ్లుగా కుట్రలు, కుతంత్రాలతో ప్రజారాజధాని అమరావతిపై విషం చిమ్మారని ఆరోపించారు. 11 సీట్లు ఇచ్చినా ఇంకా జ్ఞానోదయం కాని వైసీపీకి రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదని దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తున్నారని అన్నారు. నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవం, పేదల సంక్షేమం కోసం పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని గుర్తుచేశారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుంటూ 44 ఏళ్లుగా నిలబడ్డ చరిత్ర టీడీపీదేనని ఆయన స్పష్టం చేశారు.

# అమరావతి ఉన్నంతవరకు చంద్రబాబు పేరు శాశ్వతం

**●ఆంధ్రుల రాజధాని కల అమరావతితో సాకారం... ఎమ్మెల్యే నసీర్ వెల్లడి**



గుంటూరు (చైతన్యరథం): అమరావతి ఉన్నంత వరకు సీఎం చంద్రబాబునాయుడు పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని అంధ్రుల రాజధాని కలను సాకారం చేసిన మహా గొప్ప నాయకులని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం అసెంబ్లీలో రాజధాని అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. అమరావతి సాంస్కృతికంగా, వాస్తు పరంగా, చారిత్రాత్మకంగా ఆంధ్రుల రాజధానిగా సరైన ప్రదేశమని నిర్ణయించారని చెప్పారు. రాష్ట్రంలోని నలువైపులా ప్రజలకు అమరావతి సమాన దూరంలో ఉంటుందని అన్నారు. దేవతల రాజధానిగా ఉన్న అమరావతిని సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజా రాజధానిగా మార్చారని పేర్కొన్నారు. 80 పుణ్య క్షేత్రాలతోపాటు యమునా నది నుంచి నీరు తీసుకొచ్చి రాజధానికి పునాదులు వేశారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాజధాని ప్రాంతంలో రోడ్లు తవ్వేశారని, పైపులైన్లు ఎత్తుకెళ్లారని విమర్శించారు. అమరావతిని ఒక నగరంగా కాకుండా ప్రపంచ పటంలో గొప్ప రాజధానిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు తీవ్ర కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**●రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్‌మీరా**



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం దోహదపడుతుందని రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ప్రతివారం పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంను 51వ డివిజన్ తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద అప్పలస్వామి వీధిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్‌మీరా, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బొప్పన భవకుమార్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఆశ, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్‌కుమార్ తదితరులు ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతిపత్రాలు స్వీకరించి అక్కడే ఉన్న అధికారులకు అందజేశారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా మాట్లాడుతూ.... గడచిన ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీలు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# నెట్ జీరో వసతి గృహంగా చిలకలూరిపేట హాస్టల్‌కు గుర్తింపు

**◆ సంతోషం వ్యక్తం చేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి**



చిలకలూరిపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని హాస్టల్‌ని నెట్ జీరో -జీరో వేస్ట్ హాస్టల్(పునరుత్పాదక ఇంధనంతో నడిచే వసతి గృహం లేదా సున్నా ఇంధన వినియోగ వసతి గృహం)గా ప్రకటించడం పట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట మున్సిపాల్టీ పరిధిలోని బాలుర వసతి గృహాన్ని పట్టాభిరామ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... హాస్టల్ ప్రాంగణంలోని చెత్తను బయటకు తీసుకువెళ్లకుండా, ఇక్కడే ఉపయోగించడం ద్వారా నెట్ జీరో హాస్టల్ ఘనత సాధించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంని రాష్ట్రంలో మొట్టమొదటి నెట్ జీరో నియోజకవర్గంగా మారుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 జనవరిలో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనే నాయకత్వం వహిస్తూ, ప్రజలలో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకువచ్చారని చెప్పారు. చంద్రబాబునాయుడుది ఓ గొప్ప విజన్ అని, రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాలపై ఆయన ప్రత్యేక దృష్టిపెట్టారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ కార్యక్రమాలన్నిటినీ స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ సమన్వయపరుస్తుందన్నారు. వెట్ వేస్ట్ ప్రాసెసింగ్‌కి కాంపోస్ట్ కిట్ గానీ, డ్రైవేస్ట్‌కి స్వచ్ఛరథంని అనుసంధానించడం, వర్షపు నీరు హార్వెస్టింగ్, సోలార్ పవర్ జనరేషన్.... వంటివి సమకూర్చి, దీనిని నెట్ జీరో వసతి గృహంగా ప్రకటించుకున్నట్లు తెలిపారు. ఇలాగే, జిల్లాలో మరిన్ని భవన సముదాయాలను ఈ విధంగా తీర్చిదిద్దేందుకు ఈ రోజు నాంది పలుకుతున్నట్లు చెప్పారు.

**విద్యార్థులతో పట్టాభిరామ్ ముఖాముఖీ**

అంతకు ముందు కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పిల్లలతో ముఖాముఖీ మాట్లాడారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విధానం గుచించి వివరించారు.

# ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలి

**◆గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు వినతి**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఓటర్ల జాబితాలో మృతుల ఓట్లను తొలగించి, తప్పులను సరిదిద్దాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎ.ఇ.ఆర్.ఓ. కె.శివయ్య దృష్టికి తీసుకువచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి, గన్నవరం తహశీల్దారు కె.వి.శివయ్య అధ్యక్షతన నియోజకవర్గంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా తాజా పరిస్థితిని వివరించారు.

ఈ సందర్భంగా కె.వి.శివయ్య మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో 2,81,985 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 90,403 మంది, గన్నవరం మండలంలో 75,148, బాపులపాడు మండలంలో 72,310, ఉంగుటూరు మండలంలో 44,124 మంది ఓటర్లుగా నమోదయ్యారని మొత్తం నియోజకవర్గంలో ప్రస్తుతం 307 బూత్‌లు ఉన్నాయని, 1200 ఓటర్లు దాటిన బూత్‌లకు కొత్తగా 20 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపామని, ఏప్రిల్ 1కి 18సం.లు నిండిన యువ ఓటర్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫారం-6 ద్వారా బి.ఎల్.ఓ.లకు సమర్పిస్తే కొత్తగా ఓటర్లు ఓటు నమోదు చేయటానికి అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, సర్ మ్యాపింగ్ నియోజకవర్గంలో 60 శాతం పూర్తయిందని తెలిపారు.

గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలోని 4 మండలాల్లో 4 వేలకు పైగా మృతుల ఓట్లు ఓటర్ల జాబితాలో నమోదై వున్న విషయం మా దృష్టికి వచ్చిందని వీటిని నియోజకవర్గంలోని 307 బూత్ లలో బి.ఎల్.ఓ.ల ద్వారా సుమోటోగా స్వీకరించి తొలగించాలని, అక్కడక్కడ పోలింగ్ బూత్‌ల ఏరియాల వారీగా వున్న తప్పులను సరిదిద్దాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

# మత్స్యకారులను ముంచేసిన జగన్

## నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు, మత్స్యకారుల వసతులు సుదీర్ఘకాలం సమస్యలుగా మారిపోవడానికి కారణమైన వైసీపీ నేతలు తమ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 750 కోట్ల రూపాయలలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టని అసమర్ధ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఒక్క కిలోమీటరు తీర ప్రాంతం కూడా లేని తెలంగాణ రాష్ట్రం 978 కోట్లు ఖర్చు చేస్తే, అసమర్థ జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి వినియోగించుకోలేకపోయారుని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు ఒక్క ప్రయోజనం (వల, తెప్ప, ఇంజన్, ఫైబర్ బోట్ , మోపెడ్, ఐస్ బాక్స్, ఇన్సులేటెడ్ వ్యాన్ , సైకిల్) చేకూరలేదరూ. 69.50లు కడితే పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తించే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నీరుగార్చారన్నారు. "ఫిష్ ఆంధ్ర" అంటూ ప్రచారం తప్పితే మత్సకార ప్రయోజనాల కోసం చేసింది ఏమీ లేదన్నారు. జీవో నెంబర్ 217 రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం జరిగితే, జీవో 217 అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారే తప్ప రద్దు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి జీవో 217 రద్దు చేసి చెరువులను సొసైటీలకు అప్పగించామన్నారు. మత్స్యకార వేట నిషేధ సమయాన, అప్పట్లో కేవలం 30 కేజీల బియ్యంతో సరిపెట్టేవారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక టీడీపీ ప్రభుత్వం 4000 ఇవ్వగా, 2019 మేనిఫెస్టో లో 10 వేలు ప్రకటించి, 2024 లో అధికారంలోకి వచ్చాక 250 కోట్లు నిధులు కేటాయించి 20 వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. 1983 నుండి నేటి వరకు ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేశామన్నారు. ఫిషింగ్ హార్బర్ ను తెలుగుదేశం పార్టీ, మంత్రి నారా లోకేష్‌లు ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సొంత ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏనాడు తపన పడలేదన్నారు. జగన్ ప్రయోజనాల కోసం కృష్ణపట్నం నుండి ఓడరేవు( వాన్ పిక్) దాకా ఎవరూ రాకుండా, ఏ నిర్మాణం జరగకుండా, ఏ పోర్టుకు అనుమతులు రాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన జీవోను ఇచ్చిన చరిత్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డిదన్నారు.

రామాయపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను తామే తెచ్చామని వైసీపీ నేతలు ప్రచారం చేసు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఆగస్టులోనే ముఖ్యమంత్రిగా చంద్రబాబు జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పడడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చొరవేనన్నారు. ఇందులో వైసీపీ నేతలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వారు కేవలం టెండర్లు పిలుచుకునేందుకే పరిమితమయ్యారన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు 2019 మార్చి 7 న కేంద్రం అనుమతి ఇస్తే, 9న చంద్రబాబు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో జనవరి 11, 2019లో చంద్రబాబు ఇక్కడ పర్యటించారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ నీతి ఆయోగ్‌తో, కేంద్ర పెద్దలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సమన్వయపరిచి నెల్లూరు జిల్లాకు ఫిషింగ్ హార్బర్ తెచ్చేందుకు కృషి చేశారన్నారు. మత్స్యకారుల క్రీకులు, కాలువల గెడ్జింగ్ పనుల కోసం 18.46 కోట్ల రూపాయలను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం కనీసం 18 రూపాయలను కూడా ఖర్చు చేయలేదన్నారు. కొత్త పోర్టు రాకుండా నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడ్డుకుంటే, 2012లో ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దుగ్గరాజు, రామాయపట్నం పోర్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపారన్నారు. 2014-18 దాకా వైఎస్సార్ ఇచ్చిన జీవోలను రద్దు చేసి, కృష్ణపట్నం నుండి ఓడరేవు (వాన్ పిక్) వరకు రాసి ఇచ్చిన అనుమతులను స్వాధీనం చేసుకుని రామాయ పట్నం మంజూరు అయ్యేలా చంద్రబాబు కృషి చేశారన్నారు. ఐతే ఆయన ఇచ్చిన మత్స్యకారుల పథకాలను (వల, తెప్ప, బోటు, ఇళ్ళు...) రద్దు చేసి, కేంద్రం మంజూరు చేసిన మత్స్యకార నిధులను దుర్వినియోగం చేసిన జగన్మోహన్ రెడ్డి కి జువ్వల దిన్నెకు వచ్చే అర్హత లేదన్నారు. సాగర్ డిఫెన్స్ సంస్థ కేంద్ర ప్రభుత్వంలోని కొన్ని శాఖలతో కలిసి నిర్వహించే సంస్థ అన్నారు. భారతదేశ ప్రయోజనాలు, రక్షణ రంగ, నావికాదళం ప్రయోజనాలే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే సాగర్ డిఫెన్స్ సంస్థను ప్రైవేట్ పరం చేస్తున్నారని నారా లోకేష్ పై కుట్ర పూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.




# చలివేంద్రం ప్రారంభించిన చేజెర్ల

కోవూరు (చైతన్యరథం): తాలూకా ఆఫీసు సెంటర్‌లోని దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బాటసారులు సేద తీరడం కోసం స్వర్గీయ దుగ్గిశెట్టి కోటయ్య పేరు మీద ఈ సత్రాన్ని నెలకొల్పారన్నారు. వంశపారంపర్య ట్రస్టీ దుగ్గిశెట్టి రామమూర్తి కోటయ్య ఆశయాలకు, అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్ర ఏర్పాటు చేయటంతో పాటు, పేద వైశ్య విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారన్నారు. సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామమూరికి అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వారు అంచనా వేస్తున్న మేరకు దాతలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గిశెట్టి కోటయ్య వైశ్య సత్రం ట్రస్టీ దుగ్గిశెట్టి రామమూర్తి, సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షుడు టి విజయ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కలికి సత్యనారాయణ రెడ్డి, బీ శివకుమార్, ఇంటూరి విజయ్, మహ్మద్, గొర్రెపాటి నరసింహరావు, అగ్గి మురళి, తాళ్ళపాక లక్ష్మయ్య, వహీద్, ఖలీల్, పుల్లూరు మధన్, దువ్వూరు రంగారెడ్డి, కాకి భగవాన్, అజ్జిగంటి రావణయ్య తదితరులు పాల్గొన్నారు.




# మరపగుంట్లలో సందడిగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

వెలిగండ్ల (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మరపగుంట్ల గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పాల్గొని స్వచ్ఛ రథాన్నిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, సచివాలయ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రావూరి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఒంగోలు శ్రీనివాసులు, కొప్పానాదం మనోహర్, సుంకరి క్రిష్టయ్య, బడ్డీపూడి లోకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, కొట్టాల పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొండూ శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు, డీలర్ కేలం చెన్నకేశవ రెడ్డి, బూత్ ఇంఛార్జ్ రాచకొండ మల్లికార్జున, కొందరు నాయకులు బాల్బన్, యేసు పాల్గొన్నారు.

# టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలకు భారీగా సన్నాహాలు

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. లక్ష్మణ గుప్తా పార్క్ వద్ద బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ టీం తో కలిసి, పార్టీ స్థాపన శిలాఫలకాన్ని పునరుద్ధరించి, రంగులు పూసి క్రేన్ సహాయంతో పునఃప్రతిష్టిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిద్ధకళాచారి, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మధనంబేటి మునిశేఖర్, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, టీడీపీ నాయకులు వీరమల్లు చంద్రశేఖర్, నెల్లూరు సిటీ ఎచీఖజ వైస్ ప్రెసిడెంట్ బొందిలి సురేంద్ర సింగ్, కంచి కృష్ణ, కలవకుంట గౌరీ శంకర్ మునికుమార్, సిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.



# శ్రీరాముడి ప్రభ.. జగమంతా శోభ!

## ఒంటిమిట్టలో ఒప్పొంగిన ఆధ్యాత్మిక భావ తరంగిణి



ఒంటిమిట్ట (చైతన్యరథం): వార్షిక బ్రహ్మోత్సవాల ఒంటిమిట్ట కోదండ రామాలయంలో భక్తిభావం ఉప్పొంగింది. రాముడి ప్రభ.. జగమంతా శోభఅన్నట్లు తేజోవంతంగా ప్రకాశించింది. కోదండ రామా శిరసా నమామి అంటూ భక్తుల నోట ప్రతిధ్వనించింది. శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం యాగశాలలో తితిదే ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. గరుడ పటాన్ని ఊరేగింపుగా ప్రదక్షిణ చేశారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృత అభిషేకం చేసి సకల దేవతలు, అష్టదిక్పాలకులను ఉత్సవాలకు ఆహ్వానించారు. తొలుత గర్భగుడిలో సీతారామలక్ష్మణ మూలవరులు, రంగ మండపంలో ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం వేణుగాన అలంకారంలో జగదభిరాముడు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మాడ వీధుల్లో, గ్రామ పుర వీధుల్లో రాములోరిని ఊరిగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళల కోలాటాలు ఆకట్టుకున్నాయి.



# ఆర్డీటీకి మీ సాయం...ఎప్పటికీ మరువలేం!

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు

రాప్తాడు, (చైతన్యరథం): ఆర్డీటీ సంస్థ విషయంలో మీరు చేసిన సాయాన్ని అనంతపురం జిల్లా ప్రజలు ఎప్పటికీ మరువలేరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిపై తీర్మానం కోసం శనివారం జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో జిల్లా మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరిటాల సునీత ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ ఆగిపోవడం వల్ల జిల్లాలో జరిగిన పరిణామాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా ప్రజలతో పాటు తాము కూడా ఈ విషయంలో చాలా ఆందోళన చెందామన్నారు. కానీ మీతో పాటు మంత్రి నారా లోకేష్‌పై మాకు గట్టి నమ్మకం ఉందని.. అందుకే ధైర్యంగా ఉన్నట్లు చెప్పారు. ఈ విషయంలో సీఎం చూపిన చొరవపై జిల్లా ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయంలో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డీటీకి రెన్యువల్ కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఆయన జిల్లా ప్రజలకు మొదటి నుంచి మనం హామీ ఇచ్చామని, ఖచ్చితంగా నెరవేర్చడం మన బాధ్యత అనే విధంగా స్పందించారన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్డీటీకి మరింత సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి ఉంటాయనే విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అమరావతే ఏపీకి శాశ్వత రాజధాని

## అసెంబ్లీలో తీర్మానంపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధాని, శాశ్వత రాజధాని అమరావతి మాత్రమేనని.. ఇక దీన్ని ఎవరూ మర్చలేరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. ఏపీ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన నేపథ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తన సంతోషాన్ని పంచుకున్నారు. శనివారం జరిగిన తీర్మాన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తోటి శాసనసభ్యులతో కలిసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఒక హైదరాబాద్ ను మించిన రాజధాని ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి తపించారన్నారు. అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా నిర్ణయించారన్నారు. గతంలో దీనికి ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి కూడా అమోదం తెలిపారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిలో విధ్వంసం సృష్టించారన్నారు. 29వేల మంది రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 33వేల ఎకరాల భూములు ఇచ్చారని.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన రాజధాని నిర్మాణం చేపట్టారన్నారు. కానీ జగన్ రెడ్డి మూడు రాజధానులంటూ పిచ్చి తుగ్లక్ తరహాలో వ్యవహరిస్తూ.. ప్రజల ఆకాంక్ష మీద దెబ్బకొట్టారన్నారు. అంతే కాకుండా ఏడాది పాటు అమరావతి ప్రాంత రైతుల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఆ చీకటి రోజులు ఇంకా ప్రజల ముందు మెదులుతున్నాయన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా అమరావతిని భవిష్యత్ లో ఎవరూ కదిలించకుండా ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. దీనికి పార్లమెంట్లలో కూడా చట్టబద్ధత వస్తుందని.. ఇక మన రాజధాని ఎప్పటికీ అమరావతేనన్నారు. ఇలాంటి చారిత్రాత్మకమైన కార్యక్రమంలో తాను భాగస్వామ్యమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు..

# ఉత్సాహంగా "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర"

## పాల్గొన్న ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి




ఆలూరు (చైతన్యరథం): ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరు గ్రామంలో "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమం ఎంతో ఘనంగా విజయవంతంగా జరిగింది. ఆలూరు పంచాయతీ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలూరు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన వీధులను శుభ్రపరుస్తూ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకురాలు వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నినదించారు.



పెద్దముడియం మండలం చీ. కొట్టాలపల్లె గ్రామంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సమగ్ర పశువుల ఆరోగ్య సంరక్షణ" క్యాంప్‌ను జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేశ్ రెడ్డి ప్రారంభించారు. పశువుల ఆరోగ్య సంరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని, ఇటువంటి మెడికల్ క్యాంపులు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తామని భూపేశ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల అన్న ప్రసాదంపై యుద్ధం నీడలు

## రద్దీ పెరగడంతో అప్రమత్తమయిన టీటీడీ అధికారులు

తిరుమల (చైతన్యరథం): పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాకు అంతరాయం నెలకొనడంతో తిరుమలలో దాని ప్రభావం కనిపిస్తోంది. పలు ప్రైవేటు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలకు వాణిజ్య సిలిండర్ల కొరత ఏర్పడటంతో తితిదే అన్న ప్రసాదాలకు రద్దీ పెరిగింది. స్థానిక తరిగొండ వెంగమాంబ కేంద్రంలో 2025 మార్చి 16 నుంచి 25వ తేదీ వరకు ఉదయం పూట అల్పాహారాన్ని 1,27,960 మంది.. మధ్యాహ్నం, రాత్రి భోజనాన్ని 5,95,052 మంది భక్తులు స్వీకరించారు. ఈ ఏడాది ఇదే సమయంలో ఉదయం అల్పాహారం 1,32,270 మంది.. మధ్యాహ్నం, రాత్రి భోజనాన్ని ఏకంగా 7.41,340 మంది భక్తులు స్వీకరించారు. ఉదయం అల్పాహారానికి 4,310 మంది మాత్రమే పెరగ్గా మధ్యాహ్నం, రాత్రి భోజనం తిన్న వారిసంఖ్య ఏకంగా 1,46,308 పెరిగింది. ఇలా పదిరోజుల్లో దాదాపు 15 లక్షల మంది పెరిగారు. ఈనెల 5వ తేదీ నుంచి వాణిజ్య సిలిండర్ల సరఫరాను ఆయా ఏజెన్సీలు తగ్గిస్తూ వచ్చాయి. గతంలో రోజుకు 400–450 సిలిండర్లు రాగా ప్రస్తుతం 200–300 లోపు మాత్రమే ఎల్పీజీ వాణిజ్య, గృహావసరాల సిలిండర్లు వస్తున్నాయి. వాణిజ్య సిలిండర్ల కొరతతో తిరుమల వ్యాప్తంగా 150 ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో దాదాపు 40కిపైగా మూతపడ్డాయి. మిగిలిన హోటళ్లలోని మెనూలో మార్పులు చేశారు. గ్యాస్ ఎక్కువగా అవసరమయ్యే వేపుళ్లు. వడలు, బజ్జీలు, డీప్ పై పదార్థాలను మెనూ నుంచి తొలగించారు. కొన్ని ప్రైవేట్ ఫాస్ట్ఫుడ్ కేంద్రాలు ఉదయం, సాయంత్రం మాత్రమే తెరుస్తున్నారు. ముఖ్యంగా సాంబారన్నం. వెజిటబుల్ రైస్, పెరుగన్నం, టమాటా రైస్ వంటివి... అల్పాహారంగా దోసెలు, పొంగలి వంటివి మాత్రమే అందిస్తున్నారు. తిరుమలలో ఐవోసీఎల్ ద్వారా తితిదేకు సరఫరా అవుతున్న ఎల్పీజీ గ్యాస్ నిల్వలను ఎప్పటికప్పుడు తితిదే ఆదనపు ఈవో వెంకయ్య చౌదరి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, వకుళమాత, శ్రీలక్షయ కేంద్రాల్లో అన్నప్రసాదాల తయారీకి తగినంత సరఫరా ఉన్నట్లు ఆ విభాగం అధికారులు ఇప్పటికే అదనపు ఈవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతోపాటుగా తితిదేకు నిరంతరాయంగా ఎల్పీజీ సరఫరా కొనసాగించాలని తితిదే చేసిన విజ్ఞప్తికి సదరు కంపెనీలు ఆమోదం తెలపడంతోపాటు సరఫరాను కొనసాగిస్తున్నాయి. దీంతో తితిదే అన్నప్రసాద వితరణకు స్థానికంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తడం లేదని అధికారులు చెబుతున్నారు.



అనంతపురం పట్టణంలోని నివాసంలో రాప్తాడు, హిందూపురం, ధర్మవరం నియోజకవర్గాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన, 14,20,003 రూపాయల చె క్కులను అందజేసిన హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి



## శ్వేత కొత్తపల్లికి ఎన్టీఆర్ అవార్డు

**వాషింగ్టన్ డీసీ:** 14వ వార్షిక అమెరికా కాంగ్రెస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో చికాగో ఆంధ్ర అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, కలాష్ కాస్ట్యూమ్స్ సీఈవో శ్వేత కొత్తపల్లికి ఎన్టీఆర్ అవార్డు లభించింది. తెలుగు భాష, సంస్కృతి విస్తరణకు కృషి చేసినందుకు ఆమెకు ఈ అవార్డు ఇచ్చారు. అమెరికన్ మల్టీ ఎథ్నిక్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శ్వేతకు ఈ అవార్డు ప్రదానం చేశారు. అమెరికా కాంగ్రెస్ సభ్యుడు డ్యానీ కె.డేవిస్ సమక్షంలో వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. శ్వేత కొత్తపల్లి కలాష్ కాస్ట్యూమ్స్ సంస్థ సీఈవోగా సేవలందిస్తూ వ్యాపార రంగంలో రాణిస్తూనే తెలుగు కమ్యూనిటీకీ కూడా విశేష సేవలందిస్తున్నారు. గ్లోబల్-అమెరికన్ వీక్లీ పోడ్కాస్ట్ హోస్ట్ డాక్టర్ విజయ్ జి.ప్రభాకర్ ఈ గౌరవానికి నామినేట్ చేశారు. అవార్డు అందుకున్న శ్వేతకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## తెలుగు కళా సమితి
## కొత్త అధ్యక్షురాలిగా ఉమ



**యూఎస్ఏ:** అమెరికాలోని ప్రముఖ తెలుగు సంస్థ తెలుగు కళా సమితి (TFAS) నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. నామినేషన్లు, ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో అందుబాటులో ఉన్న ఖాళీలకు సమానంగా నామినేషన్లు రావడంతో ఓటింగ్ అవసరం లేకుండానే సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు సంస్థ వెల్లడించింది. అధ్యక్షురాలిగా ఉమా మాకం, ఉపాధ్యక్షుడిగా లోకేందర్ గిరకల ఎంపికయ్యారు. కార్యదర్శిగా శేషగిరి ఖంభంమెట్టు, కోశాధికారిగా అరుంధతి శాఖెల్లి బాధ్యతలు చేపట్టనున్నారు.

**కమిటీ ఛైర్ల నియామకం**

ఐటీ సర్వీసెస్ ఛైర్‌గా శైలజ మేడిది, కమ్యూనిటీ సర్వీసెస్ కోసం హరిప్రసాద్ సంక, యూత్ సర్వీసెస్ బాధ్యతలను మీనా కురెచెటి, యాన్యువల్ ఈవెంట్స్ ఛైర్‌గా రాశి శంషాబాద్ , మెంబర్‌షిప్ సర్వీసెస్ బాధ్యతలను నాగలక్ష్మి పద్మనాభి చేపట్టనున్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన నామినేషన్లు, ఎన్నికల కమిటీ ఛైర్మన్ సుధాకర్ ఉప్పల, సభ్యులు శాంతి ఎప్పనపల్లి, బిందు మాదిరాజులను సంస్థ అభినందించింది. తెలుగు కళా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో ఈ కొత్త బృందం కీలక పాత్ర పోషిస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# ఉత్సాహంగా 'టామా' బ్యాడ్మింటన్ టోర్నీ

## సత్తా చాటిన తెలుగు క్రీడాకారులు

**అట్లాంటా (జార్జియా):** అట్లాంటా తెలుగు సంఘం (TAMA) ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2026 ఉత్సాహభరితంగా ముగిసింది. కమ్మింగ్‌లోని 'ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ' వేదికగా జరిగిన ఈ క్రీడా సంబరంలో సుమారు 100 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు.

**హోరాహోరీగా సాగిన పోటీలు:**

ఉదయం 10 నుంచి రాత్రి 7 గంటల వరకు సాగిన ఈ టోర్నమెంట్‌లో పురుషులు, మహిళలు, మిక్స్‌డ్ డబుల్స్, జూనియర్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల వారు ఎంతో ఉత్సాహంతో పాల్గొని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించారు. క్రీడాకారుల కుటుంబ సభ్యులు సైతం పెద్ద ఎత్తున తరలిరావడంతో అకాడమీ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

**ప్రముఖుల ప్రసంగాలు:**

**సునీత పొట్నూరు (టామా అధ్యక్షురాలు):** క్రీడలు కేవలం ఆరోగ్యానికే కాకుండా, సమాజాన్ని కలిపే ఒక శక్తివంతమైన వేదిక. ఈ టోర్నమెంట్ ద్వారా తెలుగు కమ్యూనిటీ మధ్య అనుబంధం మరింత బలపడింది.

**హరికృష్ణ అద్దంకి (స్పోర్ట్స్, యూత్ సెక్రటరీ):** ఈ ఈవెంట్ విజయవంతం కావడానికి సహకరించిన ఆటగాళ్లకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు కృతజ్ఞతలు భవిష్యత్తులో మరిన్ని భారీ క్రీడా పోటీలు నిర్వహిస్తాము.

**మధుకర్ యార్లగడ్డ (టామా ఛైర్మన్):** గత 45 ఏళ్లుగా తెలుగు సంస్కృతిని, ఐక్యతను కాపాడుతున్న టామా ప్రయాణంలో ఈ క్రీడా వేడుక మరో మైలురాయి.

**సురేష్ యాదగిరి (బోర్డు సభ్యుడు):** అద్భుతమైన వేదికను అందించిన ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు ధన్యవాదాలు.

పోటీల అనంతరం విజేతలకు మెడల్స్, బహుమతులు అందజేశారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లు అందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ విలాస్ (సౌత్ ఇండియన్ వెజ్ రెస్టారెంట్) స్పాన్సర్‌గా వ్యవహరించింది. వాలంటీర్లు, నిర్వాహకుల సమిష్టి కృషితో 'టామా' బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అట్లాంటాలో ఒక స్ఫూర్తిదాయక వేడుకగా నిలిచింది.














# నేతల మూఢ నమ్మకానికి నోయిడా బలి

## తిప్పికొట్టిన ప్రధాని మోదీ, యూపీ సీఎం ఆదిత్యనాథ్

ఉత్తర్ ప్రదేశ్ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెవర్లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. "గతంలో ఉత్తర్ ప్రదేశ్లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా, నన్నుకూడా రావొద్దని చెప్పారు. మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి. నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచింది" అని మోదీ పేర్కొన్నారు. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1980లో ఎన్డీ తివారీ, 1995 లో ములాయంసింగ్ యాదవ్, 1907లో మాయావతి, 1990లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా, ఢిల్లీని అనుసంధానించే డీఎన్టీ హైవేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్ గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక. లఖ్ నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు.

# 15 ఏళ్లుగా బెంగాల్లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు

## తృణమూల్ కాంగ్రెస్ వైఫల్యాలపై అమిత్ షా చార్జ్‌షీట్



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా 'ఛార్జ్ షీట్ విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని, శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగుడి కారిడార్ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆరోపించారు. గతంలో అస్సాంలోనూ చొరబాటుదారులు ప్రవేశించేవారని, భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడ చొరబాట్లు ఆగిపోయాయని అమిత్ షా అన్నారు. ప్రస్తుతం కేవలం బెంగాల్ నుంచే భారత్‌లోకి చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు ఇది ఆందోళనకరంగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించట్లేదని ఆరోపించారు. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోకపోవడం వల్ల వారు నకిలీ పత్రాలతో బెంగాల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకి వస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవడానికి బదులుగా చొరబాటుదారుల ఓట్లు పోతాయనే భయంతో మమత 'సర్' ప్రక్రియపై, ఎన్నికల కమిషన్ మీద నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్‌లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాట్లను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటామని, సరిహద్దు కంచె వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# అధికారంలోకొస్తే అవినీతి డీఎంకే పనిపడతాం

## అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామి



తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీఎంకే అవినీతిని వెలికితీసి చర్యలు చేపడతామని అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఉద్ఘాటించారు. ఆలందూర్ శాసనసభ నియోజకవర్గంలోని నంగనల్లూర్ శుక్రవారం రాత్రి ఎడప్పాడి పళనిసామి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంజీఆర్ రోడ్డులో ప్రచార రథం నుంచి ఆయన ప్రసంగిస్తూ... తాను మైలాపూర్లో ప్రచారం చేసినప్పుడే ముఖ్యమంత్రి స్టాలిన్ భయపడ్డారన్నారు. డీఎంకే కూటమిలో 25 రోజులు పాటు సీట్ల సర్దుబాటు జరిగిందని, ఆ పార్టీల నేతలు నవ్వుతూనే ఏడుస్తున్నట్లు చెబుతున్నారని విమర్శించారు. ఇంకా కూటమి పార్టీలకు నియోజకవర్గాలను కేటాయించలేదని, పదేళ్లు అండగా నిలిచిన పార్టీలకు తక్కువ సంఖ్యలో సీట్లను కేటాయించి కొత్తగా చేరిన పార్టీ(డీఎండీకే)కి ఎక్కువ నియోజకవర్గాలు ఇచ్చారని ఆరోపించారు. పది ఎన్నికల్లో పళనిసామి ఓడారంటూ విమర్శిస్తున్నారని, 2011 నుంచి 2021 వరకు డీఎంకే అధికారంలోకి రాలేకపోయిందని గుర్తు చేశారు. జయలలిత మరణానంతరం పలు సమస్యలను ఎదుర్కొన్నామని, పార్టీలోని ద్రోహి ఎవరనే విషయం ఇప్పుడు గుర్తించామని పేర్కొన్నారు. డీఎంకే హయాంలో కొత్త ప్రాజెక్టులు తీసుకురాలేదని విమర్శించారు. మున్సిపల్ నిర్వహణ శాఖలో రూ. వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని, అన్నాడీఎంకే అధికారంలోకి వస్తే దీనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మదురై దిండుక్కల్ వంటి కార్పొరేషన్లలో రూ.200 కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం కొనసాగకూడదని తెలిపారు. వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని, మంచి పాలన కోసం అన్నాడీఎంకేను స్వాగతించాలని కోరారు.

## హెల్పింగ్ హ్యాండ్ వినూత్న సాయం




తల్లిదండ్రులకు పిల్లల చదువు భారం కాకుండా పంజాబ్ లోని లుధియానాలో 'హెల్పింగ్ హ్యాండ్' అనే ఎన్జీవో వినూత్న సహాయ కార్యక్రమం చేపట్టింది. దశాబ్దకాలం కిందట ప్రారంభించిన ఈ స్వచ్ఛంద సంస్థ పాఠ్య పుస్తకాల ఉచిత మార్పిడికి అవకాశం కల్పిస్తూ విద్యార్థుల జీవితాల్లో నిశ్శబ్ద విప్లవం తెస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థులు ఎవరూ చదువుకు దూరం కాకూడదన్నది ఈ సంస్థ లక్ష్యం. గత పదేళ్లలో వీరు 3.5 లక్షల పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయా తరగతులు ఉత్తీర్ణులైన తర్వాత విద్యార్థులు పాత పుస్తకాలు వెనక్కు ఇచ్చి, కొత్త తరగతుల పుస్తకాలు తీసుకుంటారు. ఏటా ఫలితాల వెల్లడి సమయంలో 'హెల్పింగ్ హ్యాండ్' ద్వారాలు తెరుస్తారు. కూపను విధానం కింద రిజిస్టరులో విద్యార్థుల వివరాలు నమోదు చేసుకొని పుస్తకాలు అందజేస్తారు. దీని వల్ల వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది.

# యుద్ధ సవాళ్లతో ఇంధన సంక్షోభం

## నోయిడా బహిరంగ సభలో ప్రధాని మోదీ ఆందోళన



పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం ఉత్తరప్రదేశ్లోని నొయిడాలో పూర్తయిన అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో, లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌ను నిర్మించారు.

# ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

విశాఖపట్నం నుంచి ఢిల్లీకి వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఢిల్లీ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఘటన సమయంలో విమానంలో 161 మంది ప్రయాణికులు ఉన్నారు. శనివారం ఇండిగోకు చెందిన బోయింగ్ 737 విమానం విశాఖపట్నం నుంచిఢిల్లీకి బయలుదేరింది. మరికొద్ది సేపట్లో ఢిల్లీలో ల్యాండ్ అవుతుందనగా.. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం ఇంజిన్ ఒక్కసారిగా పనిచేయడం ఆగిపోయినట్లు సిబ్బంది గుర్తించారు. పైలట్ సమాచారంతో వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ విమానాశ్రయంలో ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. 10:53 గంటలకు విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని అగ్నిమాపక అధికారులు తెలిపారు. విమానానికి కూడా ఎలాంటి నష్టం జరగలేదని వెల్లడించారు.



## గల్ఫ్‌లోని సైనిక స్థావరాలపై

# ఇరాన్ భీకర దాడులు



పశ్చిమాసియాలో దాడులు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. తాజాగా సౌదీ అరేబియా, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై టెహ్రాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై జరిగిన దాడిలో అనేకమంది అమెరికా సైనికులు గాయపడగా, యుద్ధ విమానాలు దెబ్బతిన్నట్టు అధికారులు వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. దేశ రాజధాని రియాద్‌పై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లను కూల్చివేసినట్టు సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. టెహ్రాన్ దాడుల్లో కువైట్‌లోని పలు వాణిజ్య భవనాలు దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితి అభ్యర్థన మేరకు హర్మూజ్ జలసంధి గుండా మానవతా సాయం, వ్యవసాయ సరకుల రవాణాను అనుమతించడానికి ఇరాన్ అంగీకరించింది.

### నెల రోజులుగా దాడులు ఆపని ఇజ్రాయెల్

**ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి**

సరిగ్గా నెల కిందట ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ దాడులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. తాజాగా ఇరాన్‌లోని బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాలను ఉత్పత్తి చేసే ప్లాంట్లు, క్షిపణి ప్రయోగకేంద్రాలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్టు రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. తమ దాడుల్లో అణ్వాయుధాల ముడి పదార్థాలను శుద్ధి చేసే కర్మాగారాలు ధ్వంసమయ్యాయని.. ఇది టెహ్రాన్ అణు కార్యక్రమానికి పెద్ద దెబ్బ అని ఇజ్రాయెల్ తెలిపింది. దాడులపై ఇరాన్ స్పందిస్తూ.. టెల్ అవీవ్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఇరాన్‌లోని పలు ఆసుపత్రులు, 82 వేలకుపైగా పౌర నివాసాలు దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ వెల్లడించింది. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే.. తీవ్రమైన విపత్తు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు**

హిజ్బుల్లా దాడులనుంచి తమ ఉత్తర సరిహద్దు పట్టణాలను రక్షించుకునేందుకు ఆయా ప్రాంతాల్లో ఇజ్రాయెల్ తమ బలగాలను మోహరించింది. హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

## నెలరోజులుగా యుద్ధం

# ఇరాన్‌కు భారీగా నాయకత్వ నష్టం



ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ప్రారంభమై నెల రోజులైంది. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో ఎక్కువగా నష్టపోయింది ఇరాన్. ఆ దేశ అగ్రనేతలు దాదాపు అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించారు. మరోవైపు కొందరు అమెరికా దళాలు, ఇజ్రాయెల్ దళాలు, పౌరులు, గల్ఫ్ దేశాల్లోని కొందరు పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ, రెండు పక్షాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఈ యుద్ధంలో మరణించిన కీలక నేతల వివరాలు చూస్తే.. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ, ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజాని, ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నజిర్జాదె, చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్ రహీమ్ మౌసావి, ఐఆర్‌జీసీ గ్రౌండ్ ఫోర్సెస్ కమాండర్ మొహమ్మద్ పాక్పోర్, బేసిజ్ కమాండర్ గోలాంరెజా సోలేమని, నావల్ కమాండర్ అలీ రెజా టాంగ్సిరి, మిలిటరీ బ్యూరో హెడ్ మొహమ్మద్ షిరాజి, డిప్యూటీ చీఫ్ ఆఫ్ సుప్రీం లీడర్స్ ఆఫీస్ అక్బర్ ఎబ్రహింజాదె, ఇంటెలిజెన్స్ హెడ్ గోలాంరెజా రెజేయాన్, హెడ్ ఆఫ్ ప్లాన్స్ అండ్ ఆపరేషన్స్ బహ్రం హోసేని మోట్లాగ్, హెడ్ ఆఫ్ లాజిస్టిక్స్ హస్సనాలి తాజిక్, సీనియర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ సలేహ్ అసాదితోపాటు ఇంకొందరు అగ్రనాయకులు, వారి సన్నిహితులు కూడా మరణించారు. అలాగే అయతొల్లా ఖమేని కుటుంబ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఇక నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబా ఖమేని గురించిన ఆచూకీ ఇంకా తెలియడం లేదు. ఆయన ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ యుద్ధంలో కీలక నేతలతోపాటు 3,329 మంది మరణించినట్టు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాల అంచనా. ఇందులో 1,492 మంది సాధారణ పౌరులున్నారు. వీరిలో 221మంది పిల్లలు కూడా ఉన్నారు. ఇరాన్‌లోని ఒక పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 168మంది మరణించారు. వీరిలో 110 మంది పిల్లలు ఉన్నారు.

## నేపాల్ మాజీ ప్రధాని ఓలి అరెస్ట్

**మారణహోమానికి కారకుడిగా అభియోగం**

నేపాల్ దేశ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలిని అక్కడి ప్రభుత్వం అరెస్టు చేసింది. అయితే, తన అరెస్టును శర్మ ఓలి తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రతీకార చర్యలో భాగంగానే తనను అరెస్టు చేశారని శర్మ విమర్శించారు. కేపీ శర్మ ఓలిని భక్తపూర్‌లోని తన నివాసం నుంచి నేపాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేపాల్ నూతన ప్రధానిగా బాలేంద్ర షా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే శర్మ అరెస్టు జరగడం గమనార్హం. గత ఏడాది నేపాల్‌లో ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిన సంగతి తెలిసిందే. దేశంలో అవినీతి పెరిగిపోయిందని, ప్రభుత్వం దిగిపోవాలని కోరుతూ గత సెప్టెంబర్‌లో జెన్-జీ యువత భారీ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హింస చెలరేగింది. ఈ హింసను ఆపేక్రమంలో అప్పటి ప్రధాని శర్మ ఓలి తీవ్ర మారణహోమానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ నేపాల్ ప్రభుత్వం ఇప్పుడు ఆయనను అరెస్టు చేసింది. ఇదే కేసులో మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ను కూడా ప్రభుత్వం అరెస్టు చేసింది. గత ఏడాది జరిగిన హింసపై దర్యాప్తు జరిపిన నేపాల్ హోంశాఖ తాజాగా వీరికి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. స్పెషల్ కోర్ట్ జడ్జ్ గౌరి బహదూర్ కార్కి ఆధ్వర్యంలోని కమిషన్ ఆదేశాల మేరకు ఓలి, రమేష్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరితోపాటు అప్పటి ఐజీ చంద్ర కుబేర్‌పైనా కేసు నమోదు చేశారు.

ఈ ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా, వీటికి గరిష్ఠంగా పదేళ్ల శిక్షపడే అవకాశం ఉంది. అయితే, తన అరెస్టుపై శర్మ ఓలి స్పందించారు. తన అరెస్టు రాజకీయ ప్రతీకార చర్య అని, దీనిపై చట్టబద్ధంగా పోరాడుతానని తెలిపారు. నిరసనల సందర్భంగా జరిగిన హింసలో తన పాత్ర ఏమాత్రం లేదని ఖండించినట్లు శర్మ ఓలి తరఫు లాయర్లు తెలిపారు. అప్పట్లో జరిగిన ఘర్షణల్లో 77మంది మరణించారు. పలు ప్రైవేట్, పబ్లిక్ ఆస్తులు ధ్వంసమయ్యాయి.

## అమెరికాకు భారీ వార్ లాస్!



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోతున్నది. యుద్ధం ప్రారంభమైన తొలి వారంలోనే ఏకంగా 11.3 బిలియన్ డాలర్లను (సుమారు రూ.1.07 లక్షల కోట్లు) అమెరికా వెచ్చించింది. రోజుకు సగటున 2 బిలియన్ డాలర్లను ఖర్చు చేస్తుంది. యుద్ధం కోసం మరో 200 బిలియన్ డాలర్లు ఇవ్వాలని ఇటీవలే పెంటగాన్ వైట్‌హౌస్‌ని కోరింది. మరోవైపు ఆయుధ నిల్వలు కరిగిపోతున్నాయి. ఇరాన్ దాడులతో గల్ఫ్‌లోని అమెరికా బేస్‌లకు భారీ నష్టం వాటిల్లింది. మొత్తంగా ఈ యుద్ధం అమెరికాకు మోయలేని భారంగా మారుతున్నదని నిపుణులు పేర్కొంటున్నారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ఉక్రెయిన్ రక్షణ కోసం కేటాయించిన ఆయుధాలను అమెరికా దారి మళ్లించి ఇరాన్‌పై యుద్ధంలో వినియోగించాలని యోచిస్తున్నది. 28 రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం కారణంగా, ఇప్పటికే అమెరికా అత్యంత విలువైన, అరుదైన ఆయుధ సామగ్రి నిల్వలు ఆయుధగారం నుంచి కరిగిపోయాయన్న పెంటగాన్ ఆందోళనలను వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. ఈ విషయంపై పెంటగాన్‌లో నిజమైన చర్చ జరుగుతున్నదని, దీనితో సంబంధమున్న ముగ్గురు కీలక వ్యక్తులను ఉటంకిస్తూ పేర్కొన్నది. దారి మళ్లించాలనుకుంటున్న వాటిలో ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులు, మరికొన్ని విలువైన ఆయుధాలు ఉన్నాయి. నాటో కూటమి సమిష్టి నిర్ణయం మేరకు ఇవన్నీ ఉక్రెయిన్‌కు సరఫరా చేయడానికి అమెరికా కొన్ని సంస్థలకు ఆర్డర్ ఇచ్చి తయారు చేయించింది. ఇవన్నీ కీవ్‌కు తరలించాల్సి ఉండగా, ఇరాన్ యుద్ధం రావడంతో వాటినన్నింటినీ అమెరికా వాడాలని యోచిస్తున్నది. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఈ నాలుగు వారాల్లో యూఎస్ సెంట్రల్ కమాండ్ 9,000 లక్ష్యాలను ఛేదించిందంటే వారి ఆయుధ వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. కాగా, తాము రష్యాతో నాలుగేండ్లుగా జరుపుతున్న యుద్ధంలో వినియోగించిన దాని కన్నా అమెరికా, దాని మిత్ర దేశాలు కేవలం మూడు రోజుల వ్యవధిలో 800 పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులు ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వాపోయారు.



## 'మధ్యలో మస్క్.. ఫేక్ స్టోరీ'

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇటీవల ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ఈ ఫోన్ కాల్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ కథనాలపై భారత ప్రభుత్వం తాజాగా స్పందిస్తూ తోసిపుచ్చింది. "ఈ స్టోరీ మా దృష్టికి వచ్చింది. మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్లో మాట్లాడుకున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అదొక వేదికైంది" అని విదేశాంగశాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధం గురించి కొన్నిరోజుల క్రితం మోదీ-ట్రంప్ ప్రధానంగా చర్చించారు. ఇంధన సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధి తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతపైనా వారు మాట్లాడుకున్నట్టు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. ఇలాంటి సున్నితమైన జాతీయ భద్రతా సమస్యలపై ఇద్దరు దేశాధినేతలు చర్చించుకుంటుండగా.. మస్క్ కూడా ఫోన్‌కాల్‌లో జాయిన్ అయినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. అయితే ట్రంప్, మోదీ మధ్య జరిగిన సంభాషణ గురించి వైట్ హౌస్, భారత ప్రభుత్వం చేసిన ప్రకటనల్లో మస్క్ ప్రస్తావన ఎక్కడా లేకపోయినా.. ఈ వార్తలు రావడం చర్చనీయాంశమైంది. మరోవైపు, ఫోన్ కాల్లో మస్క్ పాల్గొనడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట దాటేశారు. ఇవన్నీ అనుమానాలకు తావిచ్చాయి. ఈ సందేహాల నేపథ్యంలోనే భారత ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది.

## అతనూ.. చనిపోయే ఉంటాడు

**మొజ్తాబా ఖమేనీపై ట్రంప్ వ్యాఖ్య**



ఇరాన్ సుప్రీం నేత మొజాబా ఖమేనీని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ నాయకత్వం మొత్తాన్ని తుడిచిపెట్టామని, మొజ్తాబా చనిపోయే ఉంటారంటూ మియామిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. "ఇరాన్ అత్యున్నత నాయకత్వం, మిలిటరీ శక్తి ధ్వంసమైంది. వారి నాయకులు చనిపోయారు. వారికి ఇప్పుడు సుప్రీం లీడరే లేరు. ఆయన చనిపోయారు. ఆయననుంచి ఎలాంటి ప్రకటనలు రావట్లేదు కాబట్టి.. ఆయన చనిపోయి ఉండాలి. లేకపోతే ఆయన పరిస్థితి విషమంగానైనా ఉండాలి" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో సుప్రీం నేతగా ఎన్నికైన మొజ్తాబా పేరిట ఎలాంటి ప్రకటనలు రావడం లేదు. అలాగే ఆయన ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. దీంతో ఆయన ఆరోగ్యంపైనా పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**యుద్ధాలు ఆపానంటూ మరోసారి వ్యాఖ్యలు..**

ఇరాన్‌పై యుద్ధానికి దిగిన ట్రంప్.. ఎనిమిది యుద్ధాలు ఆపానంటూ మరోసారి వ్యాఖ్యలు చేశారు. అంతేగాకుండా తనను తాను శాంతిదూతగా అభివర్ణించుకున్నారు. "ఒక శాంతిదూతగా నా మార్క్ ఉండాలనుకుంటున్నాను. ఇప్పుడు అలా అనిపించకపోవచ్చు కానీ.. నేను శాంతిదూతనే" అని పేర్కొన్నారు.



# బెంగళూరు బాదేసింది!

## - ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి



- సీజన్ ఆరంభంలోనే చాంపియన్ జోరు
- కిషన్ ధాటికి సన్‌రైజర్స్ భారీ స్కోర్
- కోహ్లీ-పడిక్కల్ దూకుడుతో ఆర్‌సీబీ విజయం
- ఫిల్ సాల్ట్ ఫీల్డింగ్ టర్నింగ్ పాయింట్

ఐపీఎల్ 2026 సీజన్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయంతో ఆరంభించింది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ, 6 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. టాప్ ఆర్డర్ వైఫల్యం, పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయానికి కారణమయ్యాయి.

ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 201 పరుగులు చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 80 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, అనికేత్ వర్మ 18 బంతుల్లో 43 పరుగులు, హెన్రీచ్ క్లాసెన్ 22 బంతుల్లో 31 పరుగులతో దూకుడుగా ఆడారు. ఆర్‌సీబీ బౌలర్లలో జాకోబ్ డఫీ (3/22), రొమారియో షెఫర్డ్ (3/54) మూడేసి వికెట్లు తీసి రాణించగా, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాష్ శర్మ తలో వికెట్ సాధించారు.

అనంతరం 202 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీ, కేవలం 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసి సునాయాస విజయాన్ని అందుకుంది. దేవదత్ పడిక్కల్ 26 బంతుల్లో 61 పరుగులు, విరాట్ కోహ్లీ 38 బంతుల్లో అజేయంగా 69 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. రజత్ పటీదార్ 12 బంతుల్లో 31 పరుగులతో వేగంగా రాణించాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో డేవిన్ ఫైన్ రెండు వికెట్లు తీసుకోగా, జయదేవ్ ఉనాద్కత్, హర్ష్ దూబె చెరో వికెట్ సాధించారు.

బ్యాటింగ్‌లో విఫలమైన ఫిల్ సాల్ట్ ఫీల్డింగ్‌లో మాత్రం అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతను అందుకున్న మూడు అద్భుత క్యాచ్‌లు మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచాయి. ముఖ్యంగా హెన్రీచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ క్యాచ్‌లు సన్‌రైజర్స్ పతనాన్ని వేగవంతం చేశాయి.

తదుపరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఏప్రిల్ 2న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుండగా, ఆర్‌సీబీ ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్‌తో పోటీ పడనుంది.

## భూటాన్‌పై భారత్ విజయం

న్యూఢిల్లీ: అండర్-23 ముక్కోణపు ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు విజయం సాధించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని యుపియాలో శనివారం జరిగిన పోరులో భారత్ 5-0తో భూటాన్‌ను చిత్తుచేసింది. సుహైల్ అహ్మద్ రెండు గోల్స్‌తో సత్తా చాటగా, రికీ, తోంబా సింగ్, మహ్మద్ అజ్సల్ తలో గోల్ చేశారు. ఈ గెలుపుతో భారత్ మూడు పాయింట్లు అందుకుని తజకిస్థాన్‌తో సంయుక్తంగా టాప్‌లో నిలిచింది.



## బధిరుల జాతీయ టీ10 ఛాంపియన్ షిప్ విజేతగా ఏపీ మహిళా జట్టు



ఆంధ్రప్రదేశ్ బధిర మహిళా క్రికెట్ జట్టు అద్భుతం చేసింది. ఏడో ఐడీసీఏ మహిళల టీ10 జాతీయ క్రికెట్ ఛాంపియన్ షిప్పు సొంతం చేసుకుంది. ఫైనల్లో ఢిల్లీని ఐదు పరుగుల తేడాతో ఆంధ్రప్రదేశ్ టీమ్ ఓడించింది.. తొలుత బ్యాటింగ్ చేసిన ఏపీ 10 ఓవర్లకు 73/4 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఢిల్లీ 68 పరుగులకే పరిమితమైంది. ఏపీ విజయంలో కీలక పాత్ర పోషించిన కాంతమ్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు వరించాయి.


**బీసీసీఐ మద్దతుతో..**

అఖిల భారత బధిర క్రికెట్ అసోసియేషన్‌కు బీసీసీఐ నుంచి సహకారం లభిస్తోంది. అంతర్జాతీయ డెఫ్ క్రికెట్ కౌన్సిల్, ఆసియా డెఫ్ క్రికెట్ అసోసియేషన్ నుంచి కూడా ఐడీసీఏకి గుర్తింపు ఉంది. ఐడీసీఏ అధ్యక్షుడు సుమిత్ జైన్ మాట్లాడుతూ.. "గత కొన్నేళ్లుగా అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు వెలుగులోకి వస్తున్నారు" అని ప్రశంసించారు.

## గంభీర్ పేరుతో ఉన్న ఏఐ వీడియోలు

### 36 గంటల్లో తొలగించాలి

### ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఢిల్లీ హైకోర్టు ఊరట లభించింది. తన పేరును వాడుకుంటూ ఏఐ జనరేటెడ్ వీడియోలు తీశారని గంభీర్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. శనివారం ఢిల్లీ హైకోర్టు ఈ అంశంపై విచారణ జరిపి కీలక తీర్పు వెలువరించింది. గంభీర్ పేరు, ఫొటో, వాయిస్ లేదా ఏఐ జనరేటెడ్‌తో కూడిన వీడియోలను 36 గంటల్లో తొలగించాలని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం తీర్పునిచ్చింది. గంభీర్ తరఫున న్యాయవాదులు పలు సోషల్ మీడియా ఖాతాలను కోర్టు ముందుంచారు. ఆన్‌లైన్ అతడి గుర్తింపును దుర్వినియోగం చేసినట్లు వాదనలు వినిపించారు. దీంతో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌తో పాటు ఇతర సోషల్ మీడియా ఖాతాల్లోని కంటెంట్‌ను 36 గంటల్లో తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. మున్ముందు ఇలాంటి అవాంఛిత కంటెంట్ ఆయా ఖాతాల్లో రాకుండా చూడాలని హెచ్చరించింది. ఉల్లంఘనకు పాల్పడిన బాధ్యుల వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. భారత క్రికెట్‌కు ప్రధాన కోచ్‌గా ఉన్న గంభీర్ తన వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించే హక్కును కాలరాయడం తగదని హైకోర్టు పేర్కొంది.

# మూడోసారి సత్తా చాటిన హార్దిక్ సింగ్

### దిగ్గజం జాఫర్ ఇక్బాల్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు

భారత జాతీయ క్రీడ హాకీకి విశేష సేవలందించిన స్టార్ ఆటగాళ్లను సత్కరించేందుకు ఉద్దేశించిన 'హాకీ ఇండియా వార్షిక అవార్డుల ప్రదానోత్సవం-2025 దేశ రాజధాని ఢిల్లీ వేదికగా అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకలో భారత పురుషుల జట్టు స్టార్ ఆటగాడు హార్దిక్ సింగ్, మహిళా జట్టు అగ్రశ్రేణి క్రీడాకారిణి నవ్‌నీత్ కౌర్ అత్యుత్తమ అవార్డులను కైవసం చేసుకుని సత్తా చాటారు.

**ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా హార్దిక్, నవ్‌నీత్**

హాకీ ఇండియా ఏటా అత్యంత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు అందించే అత్యున్నత పురస్కారం 'బల్బీర్ సింగ్ సీనియర్ అవార్డు' (ప్లేయర్ ఆఫ్ ది ఇయర్). పురుషుల విభాగంలో ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక అవార్డు హార్దిక్ సింగ్‌ను వరించింది. విశేషమేమిటంటే, ఈ అవార్డును హార్దిక్ గెలుచుకోవడం ఇది ముచ్చటగా మూడోసారి. గతంలో 2022, 2023 సంవత్సరాల్లోనూ అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన అతడు.. మైదానంలో తన స్థిరమైన ప్రదర్శనతో ఈ ఏడాదీ అదే ఆధిపత్యాన్ని కొనసాగించాడు. ఇక మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును స్టార్ ప్లేయర్ నవ్‌నీత్ కౌర్ సొంతం చేసుకుంది.



**జాఫర్ ఇక్బాల్‌కు అరుదైన గౌరవం**

భారత హాకీకి తన జీవిత కాలంలో చేసిన సుదీర్ఘ, అద్వితీయ సేవలకు గుర్తింపుగా.. మాజీ దిగ్గజ క్రీడాకారుడు జాఫర్ ఇక్బాల్‌ను హాకీ ఇండియా 'మేజర్ ధ్యాన్‌చంద్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు'తో ఘనంగా సత్కరించింది. 1980లో జరిగిన మాస్కో ఒలింపిక్స్‌లో పసిడి పతకం సాధించి చరిత్ర సృష్టించిన భారత హాకీ జట్టులో ఆయన అత్యంత కీలక సభ్యుడు కావడం గమనార్హం.

**ఇతర అవార్డుల విజేతలు వీరే**

**గోల్ కీపర్ ఆఫ్ ది ఇయర్: బిచు దేవి ఖరిబమ్**

**డిఫెండర్ ఆఫ్ ది ఇయర్: సంజయ్**

**మిడ్ ఫీల్డర్ ఆఫ్ ది ఇయర్: సుమిత్**

**ఫార్వార్డ్ ఆఫ్ ది ఇయర్: సుఖ్‌జీత్ సింగ్**

**యువ సంచలనాలు (అండర్-21 విభాగం):**

భవిష్యత్తు ఆశాకిరణాలుగా భావిస్తున్న యువ ఆటగాళ్లకు ప్రోత్సాహకంగా 'అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో పురుషుల విభాగం నుంచి జుగ్‌రాజ్ సింగ్, మహిళల విభాగం నుంచి సాక్షి రాణా పురస్కారాలను గెలుచుకున్నారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 29 మార్చి 2026 X

# నవీన్‌చంద్ర 'నీలిర'



తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు సమర్పణలో, నవీన్ చంద్ర, సనంత్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'నీలిర'. ఈ చిత్రం ఏప్రిల్ 3న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. 1988నాటి శ్రీలంక అంతర్యుద్ధం నేపథ్యంలో సాగే చిత్రమని తెలుస్తుంది. కథ ఒక సందడిగా సాగే వివాహ వేడుకతో మొదలై, ఒక్కసారిగా యుద్ధం సృష్టించిన బీభత్సంవైపు మళ్లుతుంది. మారణహోమం మధ్య ఒక కుటుంబం ఎదుర్కొన్న ప్రాణభయం, మనుగడ కోసం వారుపడ్డ ఆవేదన మరియు అణచివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని దర్శకుడు సోమీధరన్ వెండితెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించారు. సినిమాలో నవీన్ చంద్ర తన నటనతో ఆకట్టుకోగా, సనంత్, రూప కొడువాయూర్ మరియు కపిల వేణు తమ పాత్రల్లో ఒదిగిపోయారు. 'ఖ' అందించిన నేపథ్య సంగీతం ఈ యుద్ధ వాతావరణానికి మరింత బలాన్ని చేకూర్చింది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ పతాకంపై కార్తికేయన్ సంతానం, కార్తీక్ సుబ్బరాజు నిర్మించిన చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది.

# రిషబ్ అన్‌ఫాలో.. వివాదాలే కారణమా!



రిషబ్ శెట్టి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. 'కాంతార: చాప్టర్–1'తో హిట్ సొంతం చేసుకున్న ఆయన.. తాజాగా తన సహనటీనటులను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం కన్నడ పరిశ్రమలో చర్చకు దారితీసింది. రాజ్ బి శెట్టిలతోపాటు నటి రుక్మిణి వసంత్‌ను రిషబ్ అన్‌ఫాలో చేశారు. వీరితోపాటు 'కాంతార'వంటి భారీ చిత్రాన్ని నిర్మించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'హోంబలే ఫిల్మ్స్' అధికారిక ఖాతాను కూడా ఆయన అన్ ఫాలో చేశారు. దీంతో కొన్ని రోజులుగా 'కాంతార' టీంలో విభేదాలున్నాయంటూ వస్తోన్న వార్తలకు మరింత బలం చేకూరింది. నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్‌ను ఆయన అన్ఫాలో చేసినప్పటికీ, ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్‌ను మాత్రం రిషబ్ ఇంకా ఫాలో అవుతూనే ఉన్నారు. ఈ అంశంపై రిషబ్ శెట్టికానీ, నిర్మాణసంస్థకానీ ఎటువంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. మరోవైపు రిషబ్ తన తదుపరి భారీ ప్రాజెక్ట్ జై హనుమాన్' కోసం సిద్ధమవుతున్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ఆయన హనుమంతుడి పాత్రలో కనిపిస్తారని ఇప్పటికే ప్రకటించారు.

# జన నాయగన్.. ఇక జూలైలోనేనా?



విజయ్ నటించిన 'జన నాయగన్' విడుదలపై ఇంకా సందిగ్ధత నెలకొనే ఉంది. తాజా నివేదికల ప్రకారం ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. 2026 ప్రారంభంలోనే దీన్ని విడుదల చేయాలని భావించినప్పటికీ సెన్సార్ బోర్డ్ పరంగా ఎదురైన అడ్డంకులవల్ల ఇది వాయిదా పడింది. విజయ్ పుట్టినరోజున దీన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. జూన్ 22న ఈ హీరో పుట్టినరోజు కావడంతో జూన్ 18న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. తాజాగా ఈ తేదీకి కూడా జననాయగన్ రావడం కష్టమేనని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని నిర్మించిన కేవీఎన్ ప్రొడక్షన్స్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' ఒకటి. ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. దీంతో జులైలో 'జననాయగన్'ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట. సినిమా విడుదల ఆలస్యం అవుతుండటంతో చిత్ర బృందానికి మరో తలనొప్పి వచ్చి పడింది. ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ ఒప్పందం రద్దయ్యే ప్రమాదం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. స్ట్రీమింగ్ పార్ట్నర్ ఇప్పటికే ఈ ఒప్పందం నుంచి వెనక్కితగ్గే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే, సినిమా లెక్కలపై ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విజయ్‌కి జోడీగా పూజా హెగ్డే నటించారు.

# 'బరి'లోకి దిగిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన నెక్స్ట్ చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించాడు. 'బరి' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుక తాజాగా ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి, చిత్రానికి క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించాడు. బాబాయ్ చేతుల మీదుగా సినిమా ప్రారంభం కావడంతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రస్తుతం ఈ పూజా కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఇతర నటీనటులు, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ వివరాలను చిత్ర యూనిట్ త్వరలోనే వెల్లడించనుంది.





# మంచి స్నేహితులమంతే..!

హీరో ధనుష్, నటి మృణాల్ ఠాకూర్ మధ్య రిలేషన్ ఉందంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ గాసిప్స్‌పై తాజాగా మృణాల్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. ధనుష్ నాకు మంచి స్నేహితుడు మాత్రమే. దయచేసి తప్పుగా అర్థం చేసుకోవద్దు అంటూ స్పష్టం చేశారు. అయితే ఈ గాసిప్స్ కొత్తవేం కావు. గతంలోనూ వీరిద్దరూ కలిసి పలు ఈవెంట్స్, పార్టీల్లో కనిపించడం, ముఖ్యంగా ఒక సినిమా ప్రీమియర్ సందర్భంగా ధనుష్ ప్రత్యేకంగా హాజరై మృణాల్‌తో సన్నిహితంగా మెలగడంవంటి పరిణామాలు వార్తలకు బలం చేకూర్చాయి. అదేవిధంగా మృణాల్ నటించిన హిందీ ప్రాజెక్ట్‌లకు ధనుష్ సోషల్ మీడియాలో స్పందించి ప్రశంసలు కురిపించడం కూడా నెటిజన్లలో అనుమానాలను పెంచింది. ఇక ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ అనర్గళంగా తమిళంలో మాట్లాడటం మరోసారి చర్చకు దారితీసింది. ఇప్పటివరకు ఆమె ఏ తమిళ చిత్రంలోనూ నటించకపోయినా, అంత స్పష్టంగా తమిళం మాట్లాడటంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ధనుష్ అని, అతని ద్వారా ఆమె తమిళం నేర్చుకుందని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అలాగే మృణాల్ తరచూ చెన్నై పర్యటనలు చేయడం కూడా గాసిప్స్‌కు ఊతమిచ్చింది. వీరిద్దరి మధ్య స్నేహంకంటే ఎక్కువ ఏదో ఉందనే అనుమానాలు అభిమానుల్లో మళ్లీ పెరిగాయి. అయితే, ఈ రూమర్లు సినిమాలకు ముందస్తు ప్రచారం తీసుకురావడంలో సహాయపడుతున్నప్పటికీ, అవి నిజమా కాదా అనే విషయంపై స్పష్టత మాత్రం రావడం లేదు. ఒకవైపు మృణాల్ క్లారిటీ ఇస్తున్నప్పటికీ, మరోవైపు కొత్త పరిణామాలు ఈ చర్చను కొనసాగిస్తూనే ఉన్నాయి. మరి ధనుష్–మృణాల్ ఠాకూర్ మధ్య ఉన్న బంధం నిజంగా స్నేహమేనా? లేక మరేదైనా ఉందా? అన్నది ఇంకా ఆసక్తికరంగానే మారింది. ఈ గాసిప్స్‌పై భవిష్యత్తులో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పాత లైన్‌లోకి మారుతి?



టాలీవుడ్ యంగ్ డైరెక్టర్స్‌లో ఒకరైన మారుతి ఇటీవల ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమా చేసి.. ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాడు. ఆ హారర్ ఫ్యాంటసీ చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, ప్రేక్షకులను నిరాశపరిచింది. సినిమా విడుదలకు ముందు వింటేజ్ లుక్‌లో ప్రభాస్, కామెడీ ట్రాక్, ముగ్గురు హీరోయిన్స్ వంటి అంశాలతో మంచి హైప్ క్రియేట్ అయ్యింది. అయితే థియేటర్లలోకి వచ్చిన తర్వాత కథ, విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్)పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఓటీటీ రిలీజ్ తర్వాత కూడా ఈ సినిమాపై నెగటివ్ టాక్ కొనసాగింది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్టు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని దర్శకుడు భావిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.